దయచేయండి రుచిచూడండి
శ్రీ మథురా భవన్ హోటల్
పరిశుభ్రమైన శాకాహార భోజనం
తీపి పదార్థముల తయారీలో మా ప్రత్యేకత
స్టేషన్‌రోడ్, నిజామాబాదు ఫోన్ నెం. 289
మోజంజాహి మార్కెట్ హైదరాబాదు ఫోన్ నెం. 45895

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

Use Always Tiger Brand
"SACCHARIN"
టైగర్ బ్రాండ్
"సాకరిన్" వాడండి
కైలాస్ ఇండస్ట్రీస్ (ఇండియా)
పోస్టుబాక్సు నం. 80 సికింద్రాబాద్

100513

సంపుటి 18 సంచిక 93 • హైదరాబాద్ 1965 ఏప్రిల్, 10 శనివారం 8 పేజీలు 10 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

కచ్‌సింధు సరిహద్దులో పాక్ సైనికుల కాల్పులు

ఉభయపక్షాలకు కొంత నష్టం సంభవించినటులవార్త

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కచ్ సింధు సరిహద్దులోని కంజర్‌కోట్ ప్రాంతమందు ఒక భారత సరిహద్దుపోలీసుచౌక్‌పై నేటిఉదయం వేకువ జామున పాకిస్తాన్ సైనికులు దాడి చేశారని లోకసభలో కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా ప్రకటించారు.

కంజర్‌కోట్ ప్రాంతములో పాకిస్తాన్ దళాలు అక్రమంగా కొంత భారతభూభాగాన్ని ఆక్రమించి రెండు చౌకీల పర్యవరచుకున్న విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు. భారత సరిహద్దు పోలీస్ ఆత్మరక్షణార్థం పాక్ సైనికులపై ప్రతిగా కాల్పుల జరిపినవి ఉభయపక్షాల వైపు కొంతనష్టం జరిగినదే కాని ఇంకా పూర్తి వివరాలు అందలేదు.

హోంమంత్రి శ్రీ నందా పాక్ సైనికుల దాడివార్తను లోకసభకు ఈ సాయంత్రము అయిదు గంటలకు తెలిపారు.

పాక్ అధికారులు సింధు రేంజి మరియు రాణ్‌కోట్ రేంజి కమాండర్ల సమావేశాన్ని యేర్పరచ వలసినదిగా కోరారట. పాకిస్తానీలు కాల్పుల విరమిస్తే ఈ అధికార్ల సమావేశాన్ని జరుపుటకు వీలుంటుందని హోంమంత్రి నందా ప్రకటించారు.

హోంమంత్రి ప్రకటన చేయగానే ప్రతిపక్షసభ్యులు పల్వురు ప్రభుత్వం ఈ సరిహద్దురక్షణకయి తీసుకుంటున్న చర్యల తెలుసుకోగోరుతూ ప్రశ్నల వేశారు. పాకిస్తాన్ యొక్క దురుద్దేశాలు రోజురోజుకూ తూర్పు మరియు పశ్చిమ సరిహద్దులలో స్పష్టమవుతూనే ఉన్నాయని అదువల్ల మన సరిహద్దుల రక్షణకు గట్టి యేర్పాట్ల చేయాలని కోరారు.

ప్రతిపక్షం సభ్యుల ఆదుర్దాను గమనిస్తూనే ఉన్నదని అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని తగు చర్యల తీసుకొనడము జరుగుతుందని హోంమంత్రి తెలిపారు.

సంఘర్షణ వివరాలు

పాకిస్తాన్ సైనికులు నేటివేకువ జామున జరిపినదాడిని భారతసాయుధ పోలీసులు తిప్పికొట్టారు. పాకిస్తాన్ సైనికులకు ఈ దాడిలో ఫిరంగులు సాయుధ శకటాలు టాంకుల మద్దతు కలదట.

మన వైపు ఒక ఆఫీసర్ కాస్పించడము లేదని తెలుస్తున్నది. ఉదయమంతా రెండుపక్షాలు కాల్పుల సాగిస్తూనే ఉన్నాయి. మన చౌకీలకు అవసర సహాయం అందింప బడుతూనే ఉన్నది.

జాన్సన్ ప్రకటనకు బహుళంగా హర్షం

ఉత్తరవియత్నాంపై దాడులు నిలుపుదల చేసే సూచన లేదని భారతప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్య

వాషింగ్టన్, ఏప్రిల్ 9

వియత్నాం సమస్యపై నిర్నిబంధంగా సంప్రదింపులకు సంసిద్ధమే నంటూ అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ 17 అలీన రాజ్యాలు పంపిన లేఖకు లాంఛనముగా జవాబిచ్చారు.

వియత్నాంలో "అనేకరూపాల్లో" జరుగుతున్న విదేశీ జోక్యాన్ని ఖండిస్తూ దానిని నిలుపుదల చేయాలనే 17 అలీన రాజ్యాలకు జవాబుగా బుధవారం రాత్రి చేసిన ఉపన్యాసంలో ని విషయాల ఆధారంగా సైజవాబు ఇచ్చారు.

"దురాక్రమణ ఆగేవరకూ" అమెరికా తన బలిమిని విస్మరించజాలనని జాన్సన్ పునరుద్ఘాటించారు.

17 అలీన రాజ్యాలు చేసిన సూచనను జాన్సన్ సుమారుగా ఆమోదించినట్లే నని ఇక్కడ అంటున్నారు. విదేశీ జోక్యం లేకుండా దక్షిణ వియత్నాం తన భవిష్యత్తును నిర్ణయించుకోగలిగినప్పుడు అమెరికా దక్షిణ వియత్నాంనుంచి తన సైన్యాలను వెనక్కు రప్పించుకోవటానికి సిద్ధంగా వుంటుందని తెలియచేశారు.

17 అలీన రాజ్యాలు చేసిన సూచనను అందచేసిన 4 రాజ్యాల రాయబారులకు జాన్సన్ జవాబు అధికార పూర్వకంగా అందచేయబడింది.

జాన్సన్ ప్రకటన "శాంతి ప్రయత్నాలకు ఒక నిర్మాణాత్మకమైన తోడ్పాటు" అని వైట్ హౌస్ వ్యాఖ్యానించింది.

వియత్నాం సంక్షోభానికి ప్రధాన కారణం ఉత్తర వియత్నాం దక్షిణ వియత్నాంను కబళించే ఉద్దేశంతో చేసిన దాడియే ప్రధాన కారణం అని ఆ ప్రకటనలో వుంది.

ఉథాంట్ హర్షం

వియత్నాం సమస్యపై జాన్సన్ ప్రకటనకు సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ హర్షాన్ని ప్రకటిస్తూ" అది నిర్మాణ యుతంగాను, రాజనీతిజ్ఞతతోను కూడుకొని వుందని అన్నారు. ఈ ప్రకటన "చాల సహాయకరంగా వుందని" జాన్సన్‌కు ఒక లేఖ పంపారు.

ఇదివరకూ సెక్రటరీ జనరల్ చేసిన ప్రతిపాదనలకు ఈ ప్రకటన చాలా సమీపంలోనే వుందని ఆయన ప్రతినిధి అన్నారు. "శాంతియుత పరిష్కారం కోసం" తన కృషిని కొనసాగిస్తానని ఉథాంట్ తన లేఖలో తెలియచేశారు.

వివిధ దేశాల్లో హర్షామోదాలు

జాన్సన్ ప్రకటన ప్రపంచములో చాలా దేశాల్లో పత్రికా శీర్షికల్లో, ఆమోద పూర్వకంగా ప్రకటింపబడింది.

బ్రిటన్, ఫ్రాన్సు, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండు దేశాలు హర్షాన్ని వ్యక్తం చేసినట్లు వార్తలు.

ఆర్థిక సహాయంచేసే సూచనకు కెనడా ఆమోదాన్ని సూచించింది

కావల్సింది కబుర్లు కాదు, కార్యాచరణ

"పైకి నిజాయితీ అగాగనుపించే ప్రకటనలను అమెరికా ఎన్నిచేసినా వియత్నాములో అమెరికాయొక్క దారుణమైన దురాక్రమణ విధానాన్ని గురించి ప్రజలను మోసపుచ్చలేవు" అంటూ ఒకసమితి కమిటీలో మాట్లాడుతూ రష్యా ప్రతినిధి యెరోఖోవ్ అన్నారు.

కావల్సింది కబుర్లు కాదు కార్యాచరణ అని, ఆగ్నేయాసియా అమెరికా చర్యలు నిలుపుదల చేయటము అవసరమని అన్నారు.

జాన్సన్ ప్రకటనకు ఇదే మొదటి అధికార వ్యాఖ్య అని భావించబడుతున్నది.

భారతదేశం అధికార ప్రతినిధి వ్యాఖ్యలు

అధికారయుతమైనఅభిప్రాయాన్ని నిచ్చేటంత వరకు పోయినా "చేసినంత వరకు చిదే"నని ఢిల్లీలో అధికారవర్గాలు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రకటన పూర్తిపాఠం వచ్చేవరకు వ్యాఖ్యానించ దలచలేదని అధికార ప్రతినిధి తెలియ చేశారు.

వేరవరుగా సంప్రదింపులకు సంసిద్ధతను జాన్సన్ ప్రకటించినా, ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులు నిలుపుదలచేసే సూచన ఏమీ ఆ ప్రకటనలో లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అలీన రాజ్యాలు చేసిన విజ్ఞప్తికి ఇది సుముఖమైన జవాబుగా ఉన్నప్పటికీ పోరాటము తాత్కాలికము నిలుపుదల చేయటము ఎంత వరకూ సాధ్యమనే అనుమానాన్ని వెలిబుచ్చుతున్నారు.

సైనిక చర్యలు నిలుపుదల చేయాలని అలీన రాజ్యాలిచ్చిన పిలుపులో లేకపోయినా, వియత్నాంపై అంతర్జాతీయ కంట్రోలు కమీషన్ అధ్యక్షునిగా భారత దేశము "అన్ని రెచ్చగొట్టే చర్యలు" ఆగిపోయినపుడే చర్చలకు అనువైన వాతావరణము ఏర్పడుతుందని చెపుతూ వచ్చింది. కమీషన్‌లో సభ్యదేశమైన కెనడా అధ్యక్షుడు పియర్సన్ కూడా ఇటీవల మాట్లాడుతూ అమెరికా విమానదాడులు నిలుపుదలచేసి, వియత్‌కాంగ్ ప్రేరిత ఘటనల సంఖ్యను తగ్గిస్తేనే, చర్చలకు దోహదకారి అయిందని అన్నారు.

అలీన రాజ్యాల ప్రకటనకు జవాబుగా ఈ ప్రకటన మేరకైనా అమెరికాలో మార్పు వచ్చినందుకు అధికార వర్గాలహర్షాన్ని వ్యక్తంచేస్తున్నాయి.

ఈలోగా బ్రిటన్ నుంచి వియత్నాం సమస్యపై అభిప్రాయాలు తెలియ చేయాలని భారతదేశాన్ని కోరుతూ వచ్చిన లేఖకు జవాబుగా కెనీవా తరహా సమావేశము పిలవాలనే ప్రతిపాదనచేస్తూ జవాబు త్వరలో పంపబడగలదని తెలియవచ్చింది.

కేంద్రోద్యోగులకు గృహ నిర్మాణ ఋణాలు

వేతనాల చెల్లింపు చట్టం వర్తించేవారందరికీ అర్హత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

వేతనాల చెల్లింపు చట్టం క్రిందికి వచ్చే కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ ఇకపై గృహ నిర్మాణ ఋణాలు పొందడానికి అర్హులని కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ ఒక నిర్ణయం గైకొన్నది:

ఈ ఋణాలు పొందిన ఉద్యోగుల జీతాలనుండే ఆ ఋణాలు, వాటిమీద వడ్డీలు కోతకోయబడుతాయి.

.....

చైత్ర శు॥ 9 శనివారము దివి 10 ఏప్రిల్ 1965 నుండి 12ఏప్రిల్ 1965 సోమవారము వరకు దిల్లీపురము వైశ్యవీధియందలి శ్రీ రామచంద్రస్వామి దేవాలయము నందు శ్రీ సీతారామ కల్యాణమహోత్సవము అతివైభవముగా జరువ నిశ్చయింపబడినది. 10 ఏప్రిల్ 1965 నాడు మధ్యాహ్నము శ్రీ రామాయణ పఠన ప్రవచనము, కల్యాణ మహోత్సవము జరుపబడును.

రాష్ట్రప్రజలు నాలుగు భాషలు నేర్వాలని ముఖ్యమంత్రి అభ్యర్థన

అన్వరుల్-ఉలుమ్-పాఠశాల వార్షికోత్సవంలో అభిభాషణ

హైదరాబాదు, ఏప్రిల్ 9

భాషను నేర్చుకోడంతోపాటు రెండవ ప్రాంతీయ భాష ఉర్దూను, ఇంగ్లీషును ఆంధ్రప్రదేశ్ ప్రజలు నేర్చుకోవాలనీ, హిందీని కూడా నేర్చుకొని అఖిల భారత సర్వీసులలో తమ వంతు భాగాన్ని పొందే అర్హత సంపాదించుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు

నగరంలోని అన్వరుల్--ఉలుమ్-బహుళార్థసాధకఉన్నతపాఠశాల వార్షికోత్సవ సందర్భంలో నిన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపన్యసించారు. పాఠశాల నూతనభవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

భాషా సమస్యపై రాష్ట్ర విధానం దేశం మొత్తానికి అనుసరణీయమని ప్రశంసించబడిందనీ, ఈ సమస్య సంకుచిత దృష్టితో ఆలోచించకూడదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మత సామరస్యం పున్నందుకు సంతోషం వెలిబుచ్చుతూ ఎన్ని ప్రేరేపణలున్నా ప్రజలు నిగ్రహంతో వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం మైనార్టీ వర్గాల సంక్షేమాన్ని కాపాడుతూఉండగలదని ముఖ్యమంత్రి అన్నారు.

దేశం ముందు బ్రహ్మాండమైన సమస్యలున్నందున దేశాభివృద్ధికి మనం చేస్తున్న ప్రణాళికలు అశ్యాళతో కూడుకొని వున్నాయనడం సబబు కాదన్నారు. నిరక్షరాస్యతను, అజ్ఞానాన్ని, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి కోట్ల కొద్ది రూపాయల అవసరముందని ఆయన చెప్పారు. విద్యార్థులకు ముఖ్యమంత్రి బహుమానాలు పంచిపెట్టారు. నెహ్రూ స్మారకార్థం విద్యార్థులు ఒక ప్రత్యేక ప్రతికను ప్రచురించినందుకు వారు అభినందించారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ గయాసుద్దీన్ ఆహ్వానం పలికారు. ప్రిన్సిపాల్ శ్రీ జుల్‌ఫికర్ హుస్సేన్ వందన సమర్పణచేశారు.

గమనిక

నేడు శ్రీరామనవమి సందర్భంగా మా కార్యాలయమునకు సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనింప ప్రార్థన

ఇట్లు
మేనేజర్
గోలకొండ పత్రిక

పౌరుల ఫిర్యాదుల పరిశీలనకు కమీషనర్

ప్రతిపాదన వదులుకొనే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

పౌరుల ఫిర్యాదులను పరిశీలించి చర్య తీసుకోడానికి కమీషనర్‌ను నియమించాలనే సూచనలు ఉన్నాయని తెలుస్తున్నది.

ఈ ఫిర్యాదులపై చర్య తీసుకోడానికి ప్రతి మంత్రిత్వశాఖలో ఒక సీనియర్ అధికారిని నియమించాలని ఉన్నతస్థాయివర్గాలు అభిప్రాయ పడుతున్నాయట.

ప్రజల బాధలను దృష్టికితీసుకవచ్చి పరిశీలన యంత్రాంగములో త్వరితముగా పనిజరిగేందుకు ఒకకమీషనరును నియమించాలని హోంమంత్రిత్వశాఖ ఆశయము. ఆఫిర్యాదుల ఆధారంగా ఈ కమీషనర్ ప్రజల కష్టనిష్టూరాలను ఆయాశాఖల ఉన్నతాధికారులకు తెలియ జేయగలడని ఆశించబడింది.

.....

కృష్ణాడెల్టాప్రాంతంలో 50లక్షలు ఖర్చుఅయ్యే పనులు

ఈవేసవిలోనే పి. డబ్ల్యు. డి. ద్వారా జరుగుతాయని

అధికారి వివరణ

విజయవాడ, ఏప్రిల్ 9

ఈవేసవి కాలములో 50 లక్షల ఖర్చు అయ్యేపనులను కృష్ణా డెల్టా ప్రాంతములో పబ్లిక్ వర్క్సు శాఖ చేపడుతుందని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వెంకటపతిరాజు నేడిక్కడ తెలియ చేశారు.

విజయవాడ పట్టణంలో కాలువలో మట్టి తవ్వకము ఈపనులలో ఒకటి. ముఖ్యముగా బందరు కాలువపై కేంద్రీకరించి పనిచేయటము జరుగుతుంది. అందు కవసరమైన మట్టి తవ్వే యంత్రాలను సేకరిస్తున్నారు.

ఈపనుల నిర్వాహణకు కంట్రాక్టరు లెవ్వరూ ముందుకు రానందున పబ్లికు వర్క్సు శాఖయే ఈపనులను నిర్వహిస్తుంది.

5-6 లక్షల ఖర్చుతో తూర్పుకు: గుండ్ల డ్రెయిన్‌ను రిపేరు చేస్తున్నారు.

ఏప్రిల్ 30వ తేదీన కాలువలన్నీ మూసివేయబడుతాయి.

.....

అయూబ్ తిరుగు ముఖం

మాస్కోనుంచి తాష్కెంటుకు ప్రయాణం

మాస్కో, ఏప్రిల్ 9

పాకిస్తాన్ అధ్యక్షుడు యూబ్ తాష్కెంట్‌కు బయలుదేరి వెళ్ళాడు. రష్యా అధ్యక్షుడు మికోయాన్ ప్రభృతులు వీడ్కోలిచ్చారు.

తాష్కెంట్ నుండి ఆదివారము నాడు అయుబ్‌ఖాన్ నేరుగా పాకిస్తాన్ వెళ్ళిపోతాడు.

.....

నాగ విద్రోహులకు త్వరలో శాంతి

బృందం లేఖ

తమ ప్రతిపాదనల్ని ఆమోదించాల్సిందిగా

కలకత్తా, ఏప్రిల్ 9

నాగరాష్ట్ర శాంతి బృందం ప్రతిపాదనల్ని ఆమోదించవలసిందిగా కోరుతూ త్వరలో శాంతి బృందంవారు నాగరాష్ట్ర విప్లవ నాయకులకు ఒక లేఖ పంపనున్నట్లుశాంతిబృందసభ్యుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ చెప్పారు. నాగరాష్ట్రంలో సత్వర రాజకీయ పరిష్కారాన్ని బృందం గట్టిగా ఆశిస్తున్నదన్నారు.

జోర్హాట్ నుండి ఇక్కడికి వచ్చిన శ్రీ జయప్రకాశ్ నిన్ననే ఢిల్లీ వెళ్లారు. తిరిగి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వర్గం, నాగవిప్లవకారులమధ్య ఏప్రిల్ 23న తిరిగి ప్రారంభమౌతాగల సంప్రదింపుల విషయంలో హామీకావడానికి శ్రీ జయప్రకాశ్ ఏప్రిల్ 27న కోహిమా చేర్తారు.

కృష్ణాడెల్టాప్రాంతంలో 50లక్షలు ఖర్చుఅయ్యే పనులు

ఈవేసవిలోనే పి. డబ్ల్యు. డి. ద్వారా జరుగుతాయని

అధికారి వివరణ

విజయవాడ, ఏప్రిల్ 9

ఈవేసవి కాలములో 50 లక్షల ఖర్చు అయ్యేపనులను కృష్ణా డెల్టా ప్రాంతములో పబ్లిక్ వర్క్సు శాఖ చేపడుతుందని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వెంకటపతిరాజు నేడిక్కడ తెలియ చేశారు.

విజయవాడ పట్టణంలో కాలువలో మట్టి తవ్వకము ఈపనులలో ఒకటి. ముఖ్యముగా బందరు కాలువపై కేంద్రీకరించి పనిచేయటము జరుగుతుంది. అందు కవసరమైన మట్టి తవ్వే యంత్రాలను సేకరిస్తున్నారు.

ఈపనుల నిర్వాహణకు కంట్రాక్టరు లెవ్వరూ ముందుకు రానందున పబ్లికు వర్క్సు శాఖయే ఈపనులను నిర్వహిస్తుంది.

5-6 లక్షల ఖర్చుతో తూర్పుకు: గుండ్ల డ్రెయిన్‌ను రిపేరు చేస్తున్నారు.

ఏప్రిల్ 30వ తేదీన కాలువలన్నీ మూసివేయబడుతాయి.

.....

ముఖ్యమంత్రి క్రాస్ పరీక్ష పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఫిరంగిపురం నియోజక వర్గం నుండి గత జనరల్ ఎన్నికలలో ముఖ్యమంత్రి శాసనసభకు ఎన్నికకడాన్ని ప్రశ్నిస్తూ ఆ నియోజక వర్గపు ఒక ఓటరు పెట్టుకున్న పిటిషన్‌ను విచారిస్తున్న ఎలక్షన్ ట్రిబ్యునల్ ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని క్రాస్ పరీక్షచేయడం నేడు ముగిసింది.

ఈ సందర్భంగా కొన్ని ప్రభుత్వ డాక్యుమెంట్లు కోర్టువారు తెప్పించాలని పిటిషనర్ పెట్టుకున్న దరఖాస్తుపై ట్రిబ్యూనల్ ఈనెల 12 వ తేదీన తన నిర్ణయాన్ని ఇవ్వగలదు.

.....

ఉత్తరవియత్‌నామ్‌పై యు. ఎస్ విమాన దాడులు

2 బ్రిడ్జిలధ్వంసం

సైగాన్, ఏప్రిల్ 9

ఉత్తరవియత్‌నామ్‌పైకి యు. ఎస్. విమానాలుగూడా దాడికివెళ్ళి రెండు బ్రిడ్జిలనీనేడుధ్వంసంచేశాయి. ఈ విమానాలు మొత్తం 146 టన్నుల బాంబులు వేశాయి. 80 యు. ఎస్. పైటర్ విమానాలు ఈ దాడిలో పాల్గొన్నవి. ఏ విధముగానూ నష్టపడకుండా తిరిగి వచ్చాయి.

మూడురోజులపాటు ప్రధాని శాస్త్రి నేపాల్ పర్యటన

కాట్మాండు, ఏప్రిల్ 9

మూడురోజుల అధికార పర్యటనపై ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి ఈనెల 28 న ఇక్కడికి వస్తున్నారు. ఏప్రిల్ 24 న రాజు మహేంద్రతో గిరిపూర్ వద్ద కొసీప్రాజెక్టును దర్శిస్తారు. శ్రీ శాస్త్రి ప్రధానిఅయిన తర్వాత నేపాల్‌కు వెళ్ళనుండటము ఇదే ప్రథమ పర్యాయం.

కరింగంజ్ విభాగంలో కాల్పుల విరమణ

షిల్లాంగ్, ఏప్రిల్ 9

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని కరింగంజు విభాగంలో నేటిమధ్యాహ్నం నాల్గు గంటల నుండి కాల్పుల విరమణ అమలులోనికి వచ్చింది. గత నాలుగు రోజులుగా పాకిస్తాన్ సైనికులు భారీఎత్తున కాల్పుల జరిపి ఉండిరి.

.....

శ్రీకరణ్ సింగ్

జమ్మూ, ఏప్రిల్ 9

జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ గా డా॥ కరణ్ సింగ్ రేపు ప్రమాణ స్వీకారం చేస్తారని అధికారికంగా ప్రకటింపబడింది. 1951 నుండి వీరు సదర్ఇ రియాసత్‌గా వ్యవహరిస్తున్నారు.

ఎ. ఐ. ఆర్. కు శక్తిమంతమైన ప్రసారక యంత్రాలు

నెలకొల్పబడుతాయని కేంద్రసమాచారమంత్రిణి శ్రీమతి గాంధి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

వచ్చేసంవత్సరం ప్రారంభములో ఢిల్లీలో శక్తిమంతమైన షార్టువేవ్ ప్రసారక యంత్రము నెలకొల్పబడుతుందని ఉత్తర మరియు ఆగ్నేయ ఆసియా దేశాలకు అలిండియారేడియో ప్రసారాలు బాగా వినిపించేలా చేయడానికి వెయ్యి కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ అమర్చబడుతుందని నేడు లోకసభలో కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖలమంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడిచేశారు.

శమ ముప్రాంగపు బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి ప్రస్తుతం ఢిల్లీలో కేవలము విద్యా కార్యక్రమాలకే ఉపయోగించబడుతున్న టెలివిజన్ సర్వీసు మరో రెండుగంటలు పొడిగింపబడుతుందని తెలిపారు. వీరి సమాధానానంతరం ప్రతిపక్షాల కోత తీర్మానాలు ఓటుకు పెట్టబడగా వీగిపోయినవి, సభ ఈ రెండుశాఖల బడ్జెట్ పద్దులు ఆమోదించింది.

బొంబాయి, కలకత్తా, మద్రాస్ వీలుంటే కాన్పూర్‌లోగూడా టెలివిజన్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీమతి గాంధి సూచించారు. దేశం ఇటీవలి సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి అల్పమైనదని మనదేశంలో ప్రజలకు త్వరితముగా ఎక్కువ ఫలితాలసాధించాలనే కాంక్షగలదని ఏదైనా పనిని ప్రారంభించకుండే విమర్శలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి దేశాన్ని బలపరచాలని ప్రతిపక్షాలను కోరారు.

న్యూస్‌ప్రింటుదిగుమతులపై నిర్బంధాల సడలింపాలన్న సూచనకు వార్తాపత్రికలు రెండువిధాల న్యూస్‌ప్రింటు కొరతను తగ్గించుకోవచ్చన్నారు. ఒకటి న్యూస్‌ప్రింటును దర్శివియోగము చేయడంమానాలి, రెండవది పత్రికలు స్వచ్ఛందముగా పుటలబట్టి ధరల నిర్ణయించుకోవాలి. వార్తాపత్రికల పరిశ్రమలో గుత్తాధికారం పెరుగరాదనిగూడా వీరన్నారు.

.....

అలహాబాద్‌లోని సివిల్ ఏరియేషన్ కేంద్రం ప్రిన్స్‌పాల్ మృతి

మద్రాస్, ఏప్రిల్ 9

అలహాబాద్‌లోని సివిల్ ఏరియేషన్ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ పి. పౌచ్. శాస్త్రి (50) శనివారం నిన్న యిక్కడికి చేరిన సదరన్ ఎక్స్‌ప్రెస్ ఫస్టుక్లాస్ బోగీలో ప్రాణ రహితంగా పడిఉన్నట్లు కనుగొనబడింది. ఆ బోగీలో అతడొక్కడే ఉన్నాడు. శాస్త్రి శాయాన్ని జనరల్ అనుపతికి చేర్చి పోస్టుమార్టం జరుపగా సహజంగానే ఆయన మరణించినట్లు తేలింది. ఆయన శాయాన్ని ఈ సాయంత్రం విమానములో అలహాబాద్ పంపారు.

పశువుల ఆహారం తయారుచేసే యంత్రం

హైదరాబాదు, ఏప్రిల్ 9

పశువులు అధికముగా పాలుఇచ్చేదానికి మేలిరకం ఆహారం తయారు చేసే చిన్న పరిశ్రమను కృష్ణాజిల్లా బుద్ధవరం గ్రామంలో నెలకొల్పబడుతుంది.

"ప్రపంచఆహారకార్యక్రమం" అనే సంస్థ 1150మెట్రికు టన్నుల కొన్న, 1500 మెట్రికు టన్నుల మొక్కజొన్నసరఫరాచేస్తుంది.

ఈ ఆహారాన్ని స్థానికంగా పశువులకిచ్చే స్థానిక ఆహారపదార్థాలతో కలిపి స్థానిక పాలసహకారసంఘాలకు కిలేపశువులకు సరిపోయే ఆహారం మిక్చరును సరఫరా చేస్తారు. పశువుకు రోజుకు రెండు కిలోల చొప్పున 18 మాసాలు సరఫరాచేస్తారు. ఇది ఒక పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించబడుతుంది.

ఈ చిన్న పరిశ్రమకు కావల్సిన భవనాలు, యంత్రాలు భారత ప్రభుత్వం ఇస్తుంది.

లారీ ప్రమాదంలో నల్గురు కార్మికులమృతి

హైదరాబాదు, ఏప్రిల్ 9

నిన్న ఒకలారీ బెట్టుకు గ్రుద్దుకొనడమువల్ల అందులోగల ఇద్దరు పురుష కార్మికులు ఇద్దరు కార్మికురాండ్రు చనిపోయారు. ఈ లారీలో మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నుండి హైదరాబాదుకు ఇసుకను తెస్తూండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్లనైనా స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

క్లోవ్ మెడికల్ హాల్

(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్

నెలకు రు. 10/-

ఓరియంట్ పంకాలు



16" OSCILLATING

నెలకు రు. 31/-

మర్ఫీ రేడియోస్



6 వాల్స్ - 8 బ్యాండ్స్ - సెన్సిటివ్ 6"×4" ఎలిప్టికల్ లౌడ్‌స్పీకర్ అందమైన వ్రుడెన్ క్యాబినెట్

ఎసి మెయిన్స్ మాత్రమే.

సంప్రదించండి:

హైర్ పర్చేజ్ ప్రొమోటర్స్

బ్యాంక్ విధి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ - ఫోన్: 41234

4 వ సంయుక్త వారం

దారాసింగ్ యొక్క నటన మరియు రాక్ ఎన్ రోల్ ప్రదర్శనాన్ని చూచి ఆనందించండి

పింకీ ఫిల్మ్స్:

షేర్ దిల్

తా: దారాసింగ్, ప్రవీణ్ చౌదరి, జయంత్, షకీలాబాను భూపాలి, భగ్‌వాన్, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ నిపుణుడు, బిల్ రాబిన్‌సన్.

రచన, దర్శకత్వం: చాంద్. సంగీతం: సి. రాంచంద్ర

అశోక్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30 9-30

-జగత్ పిక్చర్స్ రిలీజ్.

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర శుద్ధ నవమి వ 2-57 పుష్యమి సా 5-59 తె వ 5-56నుంచి శ్రీరామనవమి తిథి 9+10 ద్వయం

(శాలివాహన శకము: 20-1-1887)
10-4-1965 శనివారము

చాంద్ర విశ్వావసు సం॥ చైత్రశుద్ధ దశమి వ 12-47 ఆశ్లేష సా 4-29 ఉ॥వ 7-25 వరకు పునః రాత్రి 3-49 మొ॥ 5-20 వరకు

(శాలివాహన శకము: 21-1-1887)
11-4-1965 ఆదివారము

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర శుద్ధ ఏకాదశి ఉ 10-41 మఘ వ 8-8 రా వ 10-44 మొ॥ 12-15 వరకు సుతిథయ ఏకాదశి శ్రీకృష్ణ రుక్మిణీ పూజ

(శాలివాహన శకము: 22-1-1887)
12-4-1965 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

10-4-1965
శనివారము

అమెరికా అధ్యక్షుని శాంతి సందేశం

-:o:-

ఎట్టి షరతులు లేకుండా శాంతి యుతమైన సంప్రదింపులలో పాల్గొని వియత్‌నామ్ యుద్ధ జ్వాలలను చల్లార్చడానికి అమెరికా సంసిద్ధముగా నున్నదని రెండురోజుల క్రిందట జాన్‌హాప్‌కిన్స్ విశ్వ విద్యాలయములో ప్రసంగించుచు అమెరికా అధ్యక్షుడు మిస్టర్ లిండన్ జాన్సన్ చేసిన ప్రకటన ప్రపంచములోని శాంతిప్రియు లందరికి సంతోషమును కలిగించగలదు. వియత్‌నామ్‌లో ప్రస్తుతము జరుగుచున్న సమరములో అమెరికాదే పైచేయిగా నున్నప్పటికిని అమెరికా అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్ యెట్టి షరతులులేకుండా శాంతి యుత సంప్రదింపులకు అంగీకరించడము ప్రశంసనీయము. నిజానికి యీ రోజు వియత్‌నామ్‌లో కొనసాగుచున్న యుద్ధము కేవలము అమెరికాకు ఉత్తర వియత్‌నామ్, దక్షిణ వియత్‌నామ్ గెరిల్లాలకు మధ్య కాదు; ఉత్తర వియత్‌నామ్‌లోని కమ్యూనిస్టు ప్రభుత్వముద్వారా దక్షిణ వియత్‌నామ్‌లోని వియటుకాంగ్ గెరిల్లాలకు కమ్యూనిస్టుచైనా అన్నివిధాలా సహాయము చేయుచున్నది. అందువలన వియత్‌నామ్ యుద్ధము అమెరికా, కమ్యూనిస్టుచైనాల మధ్య జరుగుచున్నదని చెప్పవలెను. తన సైనికశక్తిలోని సహస్రాంశమునైనా అమెరికా వియత్‌నామ్ యుద్ధరంగములో ఉపయోగించలేదు; అయినప్పటికిని అమెరికాదాడులను కమ్యూనిస్టుచైనా తట్టుకొనలేకపోయినది. వియత్‌నామ్ యుద్ధరంగములో కమ్యూనిస్టుచైనా దురహంకారానికి, యుద్ధోన్మాదానికి చావుదెబ్బ తగిలినది.

అయినప్పటికిని, అమెరికా అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్ మొన్నటి ప్రసంగములో వివరించినట్లు కమ్యూనిస్టుచైనా దుష్ప్రభావాన్ని, ప్రేతధాయను గమనించకుండా ఉండలేము. కొరియాలో దురాక్రమణచేసి, టిబెట్ ప్రజల స్వాతంత్ర్యమును హరించి, భారతదేశముమీద దాడిచేసిన సామ్రాజ్యవాదదేశము కమ్యూనిస్టుచైనా, ఒక్క ఆగ్నేయాసియాలోనే గాక అవకాశము దొరికిన ప్రతివొక చోట అడుగుపెట్టి, హింసాత్మక చర్యలను ప్రేరేపించి సంఘర్షణలను రెచ్చగొట్టడానికి కమ్యూనిస్టుచైనాని యంతలు ప్రయత్నించుచున్నారు. అందువలన కమ్యూనిస్టుచైనాతో జాగ్రత్తగా వ్యవహరించవలసి యుండును. ఎట్టి షరతులు లేకుండా శాంతియుత సంప్రదింపులకు సంసిద్ధతను ప్రకటించినప్పటికిని దక్షిణ వియత్‌నామ్ రక్షణకొరకు చేసినవార్తా నాలను అమెరికా మరచిపోదని అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్ స్పష్టీకరించినారు. ఎటువంటి సైనిక కేంద్రాలకు, విదేశీ జోక్యానికి సంబంధములేకుండా వియత్‌నామ్ స్వతంత్రముగా ఉండడమే అమెరికా అభిలాష అని మిస్టర్ జాన్సన్ తెలిపినారు.

దక్షిణ వియత్‌నామ్ స్వాతంత్ర్యము చాల ముఖ్యమైనది. కమ్యూనిస్టుచైనా దురాక్రమణ ఛాయలకు దూరముగా వియత్‌నామ్ స్వేచ్ఛగా అభివృద్ధి చెందడానికి అనువైన పరిష్కార మార్గమును శాంతియుత సంప్రదింపులు సాధించవలసియున్నది. ఎట్టి షరతులు లేకుండా శాంతి సంప్రదింపులుజరుపవలెనని అలీన రాజ్యాలు కొన్ని కొద్దిరోజుల క్రిందట విజ్ఞప్తి చేసినవి: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ ఉథాంట్ గూడ యిదే అభిప్రాయమును ప్రకటించినాడు ఇప్పుడు అమెరికా శాంతియుత సంప్రదింపులకు యెట్టి షరతులులేకుండా అంగీకరించినది. అంతేగాక ఆగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి కొరకు అమెరికా అధ్యక్షుడు ఒక లక్ష కోట్ల డాలర్ల సహాయమును ప్రకటించినాడు, సోవియట్ రష్యా, ఉత్తరవియత్‌నామ్‌లతో కలిసి ఆగ్నేయాసియా అభివృద్ధికి పాటుబడవలెనను ఆకాంక్షను అమెరికా అధ్యక్షుడు వెల్లడించినాడు: అమెరికా వ్యక్తీకరించిన యీ శాంత్యభిలాషయెంతో ప్రశంసించదగినది; అభినందనీయమైనది. కమ్యూనిస్టుచైనా కబంధ హస్తాల నుండి వివిధదేశాల స్వాతంత్ర్యమును పరిరక్షించడమే అమెరికా ధ్యేయము; యీ ధ్యేయము వెనుక స్వేచ్ఛాప్రియులయిన కోటాను కోట్ల ప్రజలబలమున్నది. అమెరికా అధ్యక్షుని శాంత్యభిలాషను బలహీనతగా పరిగణించక కమ్యూనిస్టుచైనా పెత్తనము క్రింద ఉన్న దేశాలు శాంతియుత సంప్రదింపులకు అంగీకరించగలవని ఆశించుచున్నాము.

పాకిస్తాన్‌కు ఆక్షేపణ పత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కచ్ సింధు సరిహద్దులో ఆక్రమంగా కొంతభారతభూభాగాన్ని ఆక్రమించి ఏర్పరచిన రెండు చౌకీలను తక్షణమే ఎత్తివేయవలసినదిగా పాకిస్తాన్‌ను ఖండితూ భారతప్రభుత్వం ఒక ఆక్షేపణపత్రాన్ని పంపింది. సరిహద్దు వెంట కేంద్రీకరించిన పాక్ సైన్యాలు ఉపసంహరింపబడాలని పశ్చిమ పాకిస్తాన్ రేంజర్స్ డి.ఐ.జి. రాజ్‌కోట్ బ్రేంజ్ డి.ఐ.జి. సమావేశానికి పాకిస్తాన్ వెంటనే అంగీకరించాలని గూడా ఈ ఆక్షేపణ పత్రములో కోరబడింది.

.....

జపాన్‌లో బొగ్గుగని ప్రేలి 32 మంది సమాధి

టోకియో, ఏప్రిల్ 9

దక్షిణ జపాన్‌లో ఇవోజిమా అనుచున్న ద్వీపంమీద ఈ ఉదయం ఒక ప్రేలుడు ప్రమాదం సంభవించి 82 మంది బొగ్గుగని కార్మికులు భూగర్భములో కప్పబడిపోయారు.

ఈ ప్రేలుడు ప్రమాదంజరిగిన ప్రదేశం భూమిపైభాగం నుండి రెండు మైళ్ళ దూరాన భూమి అడుగునఉన్నదట. ఈ ప్రదేశం ఎంత లోతులో ఉందో తెలియరాలేదు. ప్రమాదం జరిగినప్పుడు 175 మంది గనికార్మికులు పనిచేస్తున్నారు. 148 మంది ఎలాగో బైటికిరాగలిగారు.

ఫిజో పెకింగు యాత్రకు భారత ప్రభుత్వ విముఖత

బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ విషయం తెలిపినటుల శ్రీ స్వర్ణసింగు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

నాగ నాయకుడనని చెప్పుకునే ఫిజో చైనాను సందర్శించేందుకు వెళ్ళడం భారతప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు బ్రిటిషు ప్రభుత్వానికి స్పష్టపరచవలసినదిగా లండన్‌లోని మన హైకమీషనరుకు ఆదేశాలు ఇవ్వబడినవని విదేశాంగ శాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

భారతదేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ పౌరులు వ్యవహరించడం బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించకూడదని కూడ తెలియజేయబడినదని మంత్రి చెప్పారు.

ఫిజో చైనా సందర్శించనున్న ప్రతిపాదనను గురించి, దానిపై భారత ప్రభుత్వంవిధానాలనుగురించి మొత్తం 18 మంది లోకసభ సభ్యులు తెచ్చిన కాల్ ఎటెన్షన్ తీర్మానంపై ప్రకటనచేస్తూ శ్రీ స్వర్ణసింగ్ ఈవిషయాలు తెలిపారు.

అయితే ఫిజో యిప్పుడు బ్రిటిష్ పౌరుడు కనుక అతను చైనా వెళ్ళవచ్చా అనే విషయంలో నిర్ణయము గయికొనవలసినది బ్రిటిష్ ప్రభుత్వమేనని కూడా విదేశాంగశాఖా మంత్రి అన్నారు.

భారత వ్యతిరేక కార్యక్రమాలలో నిమగ్నమయ్యేందుకు బ్రిటిష్ పౌరుడు కూడా చైనా వెళ్ళేందుకు అనుమతింపబడకూడదనేదే మన విధానం అని మంత్రి తెలిపారు శ్రీ స్వర్ణసింగ్ ఇంకా ఇలా అన్నారు; "ఫిజో 1960 నుండి ఇంగ్లాండులోఉన్నాడు బ్రిటిష్ పౌరసత్వాన్ని అతను కోరుకున్నాడు మనకు అందిన సమాచారాన్నిబట్టి ఇటీవల మాసాలలో ఫిజోకు అతని స్వతంత్ర నాగాల్యాండ్ నినాదం విషయంలో అధికారుల మద్దతు ఏమీ లభించడంలేదనే ధ్రువపడింది.

బ్రిటిష్ ప్రభుత్వం కూడా భారతదేశంతో పాటు కామన్వెల్తు సభ్యదేశం కనుక చైనాకు వెళ్ళేందుకు ఫిజోను అనుమతించవలదని ఆ ప్రభుత్వాన్ని కోరటం జరిగినది. ఫిజో వ్యవహారం చూచేందుకు నాగాప్రభుత్వం న్యాయసలహాదారు బ్రిగేడియర్ సేన్ ఇంగ్లండుకు వచ్చిన మాట వాస్తవమేనా అని శ్రీ చెనర్జీ ప్రశ్నించగా భారత ప్రభుత్వ దృక్పథాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి తెలుపవలసిందిగా ఇంతకు ముందే బ్రిటన్‌లోఉన్న మన హైకమీషనర్‌ను కోరటం జరిగినదని శ్రీ స్వర్ణసింగు అన్నారు.

ఫిజోను కలిసేందుకు సేన్ లండన్ వెళ్ళాడనే ప్రశ్న ఉత్పన్నంకాదని కూడా ఆయన స్పష్టీకరించారు.

నాగా ప్రాంతంలో భారత ప్రభుత్వం బాంబులను ఉపయోగించినదని ఫిజో చెప్పినట్లు పాకిస్తాన్ యింగ్లీషు దినపత్రిక డాన్‌లో ప్రచురితమైనవార్త ప్రభుత్వ దృష్టికి వచ్చినదా అని శ్రీ మోహితదాస్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్ పత్రికలు మనకు వ్యతిరేకముగా ఎన్నో దుష్ప్రచారాలు చేస్తూనే ఉన్నవనీ అందులో ఇదీ ఒకటనీ అసలు నాగాప్రాంతంలో ఎక్కడా పరకమైన బాంబులుఉపయోగించడంజరగలేదని శ్రీ స్వర్ణ సింగ్ తెలియజేశారు.

భారత వ్యతిరేక ప్రచారానికై చైనా పేకట్టులను, ఫిజోను వాడుకుంటున్నందున చైనాను గురించి అసలు విషయాలు తెలిపి మన సొమన స్వాన్ని ప్రపంచరాజ్యాలకు వెల్లడి చేయడానికి దలైలామాను విదేశాల పర్యటనకు పంపుతారా అని శ్రీమతి రాంభాగ్రి ప్రశ్నించగా జవాబేమీ రాలేదు.

ఫిజో తన పౌరసత్వాన్ని మార్చుకొని కూడా నాగా జాతీయ మండలి అధ్యక్షుడననే చెప్పుకొంటూ నాగ విప్లవకారుల్ని నడిపిస్తూనే ఉన్నప్పుడు అతనిపై చర్యతీసుకోరాదని శ్రీ పి.వి. బరూచా ప్రశ్నించగా ఫిజో నాగవిప్లవకారుల్ని నడిపిస్తున్నట్లు సాక్ష్యాధారాలులేవని సర్దార్ స్వర్ణసింగ్ చెప్పారు. నాగవిద్రోహులతో శాంతిచర్చల కొనసాగింపు విధానంలో మార్పేమీ ఉండబోదని మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు.

ఫిజోను విదేశాలు శాంతిచర్చల్ని వాయిదావేస్తూ కాలక్షేపం చేస్తుంటే ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకుంటున్నదన్న ప్రశ్నకు శాంతిచర్చల సత్వరనిర్వహణకు అన్నివిధాలా కృషి సాగుతున్నదన్నారు.

— ....

399 క్వింటల్‌ల వడ్లు పట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 9

రు. 12 వేల విలువ చేసే 899 క్వింటల్‌ల వడ్లు నిన్న జనగామలో పట్టుకొనబడినవి.

జనగామలోని మిషన్ ఏజెంటు వీరయ్య గోదాములు పోలీసులు వెదకి ఈధాన్యాన్ని పట్టుకున్నారు. ఈసందర్భంగా ఒకరు అరెస్టుచేయబడినారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే బోనస్ చట్టం

కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

పార్లమెంటుయొక్క ప్రస్తుత సమావేశంలోనే బోనస్‌కు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టవచ్చునని యూనియన్ కార్మికమంత్రి శ్రీ డి సంజీవయ్య పార్లమెంటు సభ్యులసలహా సంప్రదింపుల సమావేశములో చెప్పినట్లు తెలుస్తోంది.

కార్మికులు, యజమానుల వద్దనుంచి వచ్చిన విమర్శలను దృష్టిలో వుంచుకొని, న్యాయశాఖలో సంప్రదించి ఈబిల్లుకు తుది స్వరూపం ఇవ్వబడుతోందని ఆయన అన్నారు.

సుమారుగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ కూలీలకు కనీస జీతాలు నిర్ణయించబడ్డాయని కూ చెప్పారు. ఈనిర్ణయాలను అమలు పరచేలా చూడటానికి గట్టి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలను కోరినట్లు తెలియచేశారు.

.....

నేరస్తుడుకాని వ్యక్తి నిర్బంధం

యు. పి. శాసనసభలో గలభా

లక్నో, ఏప్రిల్ 9

అమధ్య బందిపోటు కేసులో దొంగకాని మరో వ్యక్తిని అరెస్టుచేసినందుకు తత్ఫలితముగా ప్రభుత్వం సబ్-ఇన్స్పెక్టర్‌ను సస్పెండుచేయనందుకు నిన్న ఉత్తరప్రదేశ్ విధానసభలో చాలాసేపు గలభా జరిగింది.

హోం మంత్రి శ్రీ హర్‌గోవింద పంతు వివరిస్తూ సబ్-ఇన్స్పెక్టర్ తరపునుండి సంజాయిషీ రానందున ఎలాంటి చర్య తీసుకోలేకపోయామనిఅన్నారు. అప్పుడు సభలో తీవ్రవాదోపవాదాలు చెలరేగాయి. సభాపతి ఒక ప్రతిపక్ష సభ్యున్ని సభనుండి వెళ్ళిపోవలసిందని ఆదేశించారు.

దోరియాకు చెందిన జిల్లా మేజిస్ట్రేటు తన తీర్పులో దొంగతనం జరుగుతున్న సమయములో నిందితుడు లాఠీలో వున్నాడని చెప్పారని ప్రతిపక్ష నాయకుడు వివరిస్తూ దానిపల్లి పోలీసుశాఖ సామర్థ్యం ఎలాటిదో స్పష్టపడుతోందని ఆయనఅన్నారు.

ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపాలానీ మాట్లాడుతూ పైళ్ళు తెప్పించి తాను తేసుకు పరిశీలించి సక్రమమైన చర్య తీసుకొంటామని హామీ ఇచ్చారు.

— ...

వియత్‌కాంగ్ గెరిల్లా స్థావరాలపైయు. ఎస్. విమానదాడులు

సైగాన్, ఏప్రిల్ 8

అరవైకిపైగా యుద్ధ విమానాలు జెట్ విమానాలు సైగాన్‌కు ఈశాన్యముగా 275 మైళ్ళ దూరములో గల కొంటుమ్ రాష్ట్రములోని వియత్‌కాంగ్ గెరిల్లా స్థావరాలపై దాడులు జరిపాయి. దక్షిణ వియత్‌నామ్ పోరాటములో ఇప్పటివరకు ఇంత భారీగా విమానదాడి జరుపబడలేదని అమెరికన్ వర్గాలు చెప్పుతున్నాయి.

ఈ విమానాలు దినం సాంతం ఈ ప్రాంతములోని గెరిల్లా స్థావరాలపై బాంబుల వేశాయట.

శ్రీరామనవమి ఉత్సవాలు

చిక్కడపల్లిలో శ్రీ సాయి రామ భక్త సమాజం ఆధ్వర్యాన శ్రీ రామనవమి ఉత్సవాలు విశ్వావసునామ సం॥ర చైత్రశుద్ధ నవమి శనివారము 10 వ తేదీ నుండి 18 వ తేదీ ఆదివారం వరకు జరుగును. శ్రీ దాలిపర్తి శివరామయ్య తరంగ బృందము వారు నిత్యం ఉదయం - సాయంత్రం తరంగ భజన కాలాక్షేపము కావిస్తారు.

10 వ తేదీ శనివారం- ఉదయము ప్రభాతఫేరి నగర సంకీర్తన, 7-30 గం॥ లకు కలశ స్థాపన. 12 గం॥ లకు శ్రీ సీతారామ కల్యాణమహోత్సవం, రాత్రి 8 గంటలకు శ్రీ ఆర్. రాజేశ్వరరావు, 11 వ శ్రీ పాతూరి మధుసూదనరావు, 12వ షేక్ జాన్ సాహెబ్, 18 వ శ్రీ నాగరాజు సుబ్బారావు, 14 వ శ్రీ నౌడూరి విశ్వనాథశాస్త్రి. హరికథా కాలక్షేపాలు కావిస్తారు. 15 వ తేదీ రాత్రి 9 గంటలకు "శ్రీ సీతారామాంజనేయ యుద్ధం" శ్రీ (శ్రీ దుర్గానాట్య కళా మండలి) ప్రదర్శించబడుతుంది.

16 వ తేదీ రాత్రి 8-30 లకు శ్రీమతి పుల్లేటికుర్తి రాజేశ్వరీదేవి 17 వ సాయంత్రం 7 గంటలకుపండిత సత్కారం అనంతరం శ్రీ కుప్పా వీరాభువశాస్త్రి, హరికథలుచెప్పారు. 18 వ అఖండ ఏకనామ సంకీర్తన, 19 వ పూజలు, అవభృథస్నానం, బీదలకు అన్నదానం ఉంటాయి.

పైద్రాబాద్ రాయిన్‌బజార్‌లోని రామమందిరములో 10వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవము జరుగును, తదుపరి రాత్రి 9 గంటలకు శ్రీ ఎన్. వి. జగన్నాథంచే శ్రీరామ పట్టాభిషేకము హరికథ కాలక్షేపము జరుపబడును.

11వ రాత్రి 9 గంటలకు గరుడసేవ 12వ రాత్రి 9 గంటలకు ఆశ్వ సేవ జరుగుతాయి.

ఫతేమైదాన్ ఆర్మీలైన్‌వద్ద 10వ తేదీ సాయంత్రం 6గంటలకు శ్రీరామనవమి ఉత్సవ పూజాదికాలు హిందూ పంచ్ కమిటీ ఆధ్వర్యాన జరుగుతాయి.

భారతీయ కళాసమితి ఆధ్వర్యాన ఇసామియాబజారులో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము 10వ తేదీ మధ్యాహ్నము 12-30 లకు జరుపబడును. శ్రీసీతారామకల్యాణమహోత్సవములు 10 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు సికింద్రాబాద్ మార్కెట్ జనరల్ బజారులో అంజలి టాకీసువద్ద నిర్మింపబడిన శ్రీసరస్వతీమంటపమున శ్రీరామ భక్తసమాజం ఆధ్వర్యాన జరుగుతాయి.

10-4-65శనివారం "శ్రీసీతారామ కల్యాణ మహోత్సవము" 10 వ తేదీ మధ్యాహ్నం శ్రీ సిద్ధంశెట్టి ఈశ్వరయ్యచే జరుపబడును. సాయంత్రం శ్రీ సి. వి. కిష్టప్ప పాటకచేరీ, రాత్రి 9-30 లకు శ్రీ మొలగు చక్రపాణి హరికథా కాలక్షేపం జరుగుతుంది మరునాడు సాయంత్రం శ్రీమతి కె. శేషు బాయి సంగీత కార్యక్రమం, రాత్రికి శ్రీ ముట్నూరి యజ్ఞనారాయణశర్మ హరికథ ఉంటుంది 12 వ తేదీ సాయంత్రం కుమారి జి విజయబాల, కుమారి యస్. ఛాయ పాటకచేరీ, రాత్రికి శ్రీ కూచిబొట్ల బోడేశ్వరరావుహరికథాకాలక్షేపం, శ్రీమతి శాంతాసిరూర్ నామసంకీర్తనకార్యక్రమం. శ్రీ కుప్పావీరరాఘవ శాస్త్రి కథా కాలక్షేపం ఉంటాయి. 14 వ తేదీ ఉదయం 11-00 లకు శ్రీ తేలుకుంట రాములుచే శ్రీరామ పట్టాభిషేకం జరుపబడుతుంది. సాయంత్రము పాతాళ సావిత్రీదేవి పాటకచేరీ, రాత్రి 8-30 కుమారి రమారాణి భరతనాట్య ప్రదర్శనం, 9-30 కు కోటంరాజు బృందచే బుర్రకథకార్యక్రమం ఏర్పాటయ్యాయి. 15 వ తేదీన ఉదయము పేదలకు అన్నదానం జరుగుతుంది. —

ప్రహరీగోడ కూలి 7 గురి మృతి

బొంబాయి, ఏప్రిల్ 9

బొంబాయి- ఆగ్రా రహదారిపై కుర్లాలోగల ఒక కాలనీలో ఒక ప్రహరీ గోడ కూలిపడిన ప్రమాదంలో 7గురు చనిపోయారు. 18గురు గాయపడ్డారు. చనిపోయినవారిలో ఇరువురు స్త్రీలు ఉన్నారు.

బాబూ మువీస్‌వారి "తేనె మనసులు" ప్రివ్యూ ప్రదర్శనందీపిన్ మహల్‌లో మార్చి 29 రాత్రి జరిగినప్పుడు తీసిన చిత్రం. (ఎడమనుక్కుడికి) అన్నపూర్ణానిర్మాత శ్రీ డి. మధుసూదనరావు, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, రివెన్యూ మంత్రి శ్రీ నూతల రామచంద్రారెడ్డి, నిర్మాత శ్రీ సి.సుందరం, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి.

పాక్ జర్నలిస్టులతో భుట్టో ఘోష

రష్యాలో వినేవారు లేనందున గదిలో కూర్చొని ప్రచార లక్ష్యంతో భారత వ్యతిరేక ప్రేలాపన

మాస్కో, ఏప్రిల్ 9

విదేశాలలో పేకట్టుల్లా కార్యక్రమాల్నిగురించి భారత ప్రభుత్వం అత్యంతరాలు తెలిపి చర్యలు తీసుకుంటున్నందుకు పాక్ విదేశాంగ మంత్రి భుట్టో పెద్ద పెట్టున ఘోషించాడు. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యా పర్యటన సందర్భంగా వెంట వచ్చిన 8 మంది పాకిస్థానీ జర్నలిస్టులతో భుట్టో తన ఘోష వెళ్ళలోసుకున్నాడు. ఇదంతా వారుదిగిన ఒక హోటల్ గదిలో జరిగింది. ఆగదిలోభుట్టో వెల్లడించిన అభిప్రాయాలను తర్వాతవిదేశీ విలేఖరులకు పాకిస్తాన్ పౌర సంబంధాల అధికారి ఒకరు తెలియజేశాడు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ భారత దేశానికి ప్రతికూలముగా వెళ్ళగక్కదలచినవిషాన్నిదుష్ప్రచారాన్ని రష్యాలో స్వీకరించేవారెవరూ కనిపించనందున భుట్టో కనీసం పాకిస్తానీ విలేఖరులనైనా రావించి అక్కసువెళ్ళగక్కడానికి పాల్పడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

భుట్టో పాకిస్తానీ విలేఖరులను పిలిపించి వెళ్ళలోసుకున్న అభిప్రాయాలు ఇలా ఉన్నాయి:

"పేకట్టుల్లా పాస్‌పోర్టు తెల్లబడి వ్యవహారాల దృష్ట్యా కాశ్మీర్ భవిష్యత్తు ఎలాఉంటుందో ఊహించలేము పేకట్టుల్లా అల్జీర్స్‌లోఉండి ప్రకటనలు చేస్తేఏమి, శ్రీనగర్‌లోనోకెయిరోలోనో ఉండిచేస్తే ఏమిటి లేదా? స్వాతంత్ర్య సమరవీరుల మాటలు ఎక్కడనుండి వినిపించినా ప్రపంచం ఆలకిస్తుంది. భారత నాయకులు మరి పేకట్టుల్లాను ఎందుకు తీవ్రంగా దూషిస్తున్నారో నా కర్థము కావడం లేదు. పండితనెహ్రూ పేకట్టుల్లాను ఒక చరిత్రాత్మక వ్యక్తిగా ప్రశంసించి ఉన్నవిషయం మరువరాదు.

పేకట్టుల్లా భారత ప్రభుత్వపు అజీమాయిషీలోనే ఉన్నాడు. భారత ప్రభుత్వం తనఇష్టప్రకారమే సిమ్లాన్ని లోనుండి వదిలింది. ఇప్పుడు మళ్ళీ పేకట్టుల్లా పాస్‌పోర్టును రద్దు చేస్తున్నది. భారత నాయకులు చేస్తున్న ఈ సాహసంవల్ల వారు కాశ్మీర్ ప్రజల్ని, పేకట్టుల్లానే ప్రపంచాభిప్రాయాన్నే ధిక్కరించినవారవుతున్నారు. ఈనాడు రాజకీయ పైదీలనేవారు కేవలం దక్షిణ ఆఫ్రికా, ఇండియా, అంగోలా, మొజాంబిక్‌లలో మాత్రమే కనిపిస్తున్నారు.

నిజానికి పేకట్టుల్లాకు, ఇండియాకు ఉన్న సంబంధం ఒక్క ఆ పాస్‌పోర్టు మాత్రమే. ఇప్పుడా సంబంధాన్ని కూడా ముక్కలు చేయదలిచారు. స్వాతంత్రోద్యమం ఇంతమాత్రాన అణగారిపోదు."

.... —

తెయిరో విమానాశ్రయములో భారత విలేఖరుల సంఘటన

దౌత్యకార్యాలయం ద్వారా వ్యవహరిస్తున్నట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఇటీవలగా చైనా ప్రధాని చౌఎన్ లై తెయిరో వచ్చినప్పుడు విమానాశ్రయములో విమానంఆగే ప్రదేశానికి పోతున్న ఇరువురు భారతీయ విలేఖరులను ఐక్యఅరబ్ రిపబ్లిక్ భద్రతాధికారులు ఆపివేసి వారిదుపుదానీ విమానాశ్రయము నుండి బైటికి పంపివేసిన సంఘటనను గురించి తెయిరోలోని భారత దౌత్యకార్యాలయం పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో విదేశాంగ శాఖలో మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలిపారు.

చౌఎన్‌లై వచ్చినప్పుడు దగ్గరకు వెళ్ళడానికి అనుమతింపబడిన వారు చైనా విలేఖరులు, ఈజిప్టు పత్రికలకు, విదేశాల పత్రికలకు పనిచేస్తున్న ఈజిప్షియన్ విలేఖరులు మాత్రమేనని మరే దేశస్తులు లేరని ఆయన వివరించారు.

— —

సింహళ పార్లమెంటులో వాకౌట్

కొలంబో, ఏప్రిల్ 9

నేడు కొత్త సింహళ పార్లమెంటు ప్రారంభ సమావేశములో గవర్నర్ ప్రసంగాన్ని స్పీకర్ సర్ ఆల్వర్ పీరిస్ చదవడం మొదలుపెట్టగానే శ్రీమతి సిరిమావో బండారు నాయకే నాయకత్వాన ప్రతిపక్షాల సభ్యులంతా వాకౌట్ జరిపారు. ప్రతిపక్షాలవారి స్థానాలముందు వరసల్లో అధికార పక్షంవారికి స్థానాలు నిర్ణయించినందుకు అభ్యంతరము తెలుపబడింది.

తర్వాత కొంతసేపటికి ప్రతిపక్షాల వారంతావచ్చి తమ స్థానాల్లో కూర్చున్నారు.

ఎ.ఐ.ఆర్.ను కార్పొరేషన్‌గా మార్చాలని కొందరి సూచన

లోకసభలో సమాచార ప్రసార శాఖ పద్దులపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఆలిండియా రేడియోకు శక్తిమంతమైన ప్రసారక యంత్రాల సమకూర్చాలని, న్యూస్ ప్రింట్ దిగుమతి నిర్బంధాలు సడలించాలని నిన్న లోకసభలో సమాచార ప్రసార శాఖ పద్దులపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు కోరారు.

సమాచార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ రేపు ఈనాటి చర్చకు సమాధానమిస్తుంది. ఐదుగంటల సేపు జరిగినచర్చలో ఎ. ఐ.ఆర్.ను గూర్చే సభ్యులు ఎక్కువగా మాట్లాడారు. ఆలిండియా రేడియోను పబ్లిక్ కార్పొరేషన్‌గా మార్చాలా లేదా అను విషయమై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. నేడు చర్చను ప్రారంభించిన హేంబారువా (పి. ఎస్. పి.) దీనిని కార్పొరేషన్‌గా మార్చాలని కోరగా డాక్టర్ రాజేన్ సేన్ (కం) ఆర్. కె. ఖాడిల్కర్ ఈసూచనను వ్యతిరేకించారు. స్వతంత్ర పార్టీ సభ్యుడు పి ఎన్. పోలంకి హేంబారువా సూచనను సమర్థించాడు. కొందరు ప్రతిపక్ష సభ్య

రైల్వే వారోత్సవ ప్రత్యేకానుబంధం

ఇటార్సీ-నాగపూర్ సెక్షన్‌లో సాగుతున్న జంట రైలుమార్గ నిర్మాణంలో సొరంగం తవ్వుతున్న దృశ్యం.

భారత రైల్వేలకు గుండెకాయ లాంటిది సెంట్రల్ రైల్వే

ఏప్రిల్ 16 నాటికి మన రైల్వేలకు 112 సంవత్సరాలు నిండుతాయి. 112 సంవత్సరాల క్రితము 1853వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున భారత దేశములో తొలి రైలు బండి బొంబాయి నుంచి 21 మైళ్లు ప్రయాణముచేసి థానా చేరుకొంది. ఆ రోజున భారతీయ రైల్వేల చరిత్ర ప్రారంభమైంది. ఈ రోజున రైల్వేలు స్వాతంత్ర్యానికి పూర్వము దినాలలోవలె ఆనాటి రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు, ఉద్దేశాలకు అనుగుణ్యముగా నడచినట్లు కాక. దేశీయ ఆర్థిక పునర్నిర్మాణములోనే ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. భారతరైల్వేలు-సెంట్రల్ రైల్వే అందులో ఒక అంతర్భాగము. దేశ ఆర్థికావసరాల కనుగుణ్యముగా రవాణా సౌకర్యాలను కలుగజేస్తూ తమ వంతు పాత్రను ప్రతిభావంతముగా నిర్వహిస్తున్నాయి.

భౌగోళికముగా చూచుకొంటే సెంట్రల్ రైల్వే మొత్తము భారత రైల్వే విధానములో కేంద్ర ప్రాంతములో వుండటముతో సెంట్రల్ రైల్వే సమర్థవంతముగా నడవటం మొత్తము రైల్వే విధానము చక్కగా పని చేయడానికి చాలా అవసరమైంది. సింగరేణి బొగ్గును పశ్చిమ, మధ్య, దక్షిణ భారత ప్రాంతాలకు చేరవేయడానికి గాని బెంగాల్ - బీహార్ ప్రాంతాల బొగ్గును రవాణా చేయటానికిగాని దుర్గాపూర్, భిలాయ్, రూర్కేలా, జమ్‌షెడ్‌పూర్ ఇనుము, ఉక్కు కర్మాగారాల నుంచి రవాణాకుగాని విదేశాల నుంచి బొంబాయి చేరుకొన్న యంత్ర సామగ్రి, తదితర వస్తువులను దేశములోని ఇతర ప్రాంతాలకు చేరవేయడానికి గాని సెంట్రల్ రైల్వే ఒక కీలక పాత్ర నిర్వహిస్తూంది. భారత రైల్వేలకు సెంట్రల్ రైల్వే ఒక గుండెకాయ లాంటిదని చెప్పవచ్చు.

ఇతర రైల్వేలకు సెంట్రల్ రైల్వేకు కూడలి స్టేషన్‌లు 15 వున్నాయి. ఈ 15 సెక్షన్‌లద్వారా ఈ రైల్వేలోకి మూడవ ప్రణాళిక ఆరంభములో ప్రతి రోజూ 3415 వేగనులు వస్తుంటే. 1964-65 నాటికి రోజూ సగటున 4355 వాగనులకు పెరిగింది. ఈ పెరుగుదల శాతము 27.52. గత సంవత్సరం ముగిసే రోజుల్లో అయితే 5వేల వేగనులు కూడా వచ్చాయి. సెంట్రల్ రైల్వే రాను రాను ఎంత ఎక్కువ రవాణా భారాన్ని మోస్తుందో తెలుసుకోవాలి ఈ అంకెలే నిదర్శనము. 1951-52తో పోల్చి చూచుకొంటే 1964-65లో 93.04 శాతము ఎక్కువ వేగనులు ఈ రైల్వేలోకి వస్తున్నాయి.

ఈ రైల్వే ప్రాంతములో రవాణా చేయడానికిగానుతీసుకున్న సరుకుల బరువు రెండవ ప్రణాళికాంతము నాటికి 21.55 మిలియన్ టన్నులబరువుఉంటే1963-64నాటికి 24 20 మిలియన్ టన్నులకు పెరిగి 1964-65 నాటికి ఇంకో పదిలక్షల టన్నులు పెరగవచ్చునని అంచనా వేయబడింది.

శ్రీ రతన్‌లాల్

జనరల్ మేనేజర్, సెంట్రల్ రైల్వే

1951-52తో పోల్చి చూచుకొంటే రవాణాచేసే సరుకు బరువు 96.4 శాతము పెరిగింది.

సరుకెత్తుతున్న వేగనుల సంఖ్యను బట్టి కూడా పెరిగిన పనిని అంచనా వేయవచ్చు. 1964-65లో ప్రతి రోజూ సగటున సరుకెత్తిన వేగనుల సంఖ్య 3606. మరో మాటల్లోచెప్పాలంటే 1951-52తో పోల్చితే 84.2 శాతము పెరిగింది.

సెంట్రల్ రైల్వే ఇంత భారాన్ని మోయగలుగుతున్నదంటే, ఇంత ఎక్కువ రవాణా చేయగలిగిందంటే, దానికి కారణము సెంట్రల్ రైల్వేలో ముఖ్యమైన జబల్‌పూర్, భూసావల్, ఝాన్సీ డివిజనులలోని కొన్ని ప్రధాన రైల్వే మార్గాలలో డీసెల్ ఇంజనులను నడపటమే కారణము. ఈడివిజనులలోనే ప్రధానముగా బొగ్గు అంతా రవాణా అయ్యేది. ధోండు నందగామ్, ధోండ్-రాయచూర్ మార్గాలపై కొంత భాగములో డీసెల్ ఇంజనులు నడపటమువల్ల పోలాపూరు డివిజనులో రవాణా కొంత సులభసాధ్యమైంది. బీనా-ఝాన్సీ-ఆగ్రా, ఇటార్సీ-అమ్లా-జున్నాద్‌దేవ్ మార్గాలలో కూడా కొంత భాగములో డీసెల్ ఇంజనులు ప్రవేశపెట్టడానికి పథకాలు అప్పుడే తయారుగా వున్నాయి.

వ్యాపారస్తులకు సౌకర్యము కలుగచేసే ఉద్దేశముతో 1965 జనవరి 15 నుంచి వాడీ, బందర్ నుంచి పాలిమార్ వరకూ నడిచే సూపర్ ఎక్స్‌ప్రెస్‌గూడ్సు సర్వీసు ప్రవేశపెట్టడము గడిచిన సంవత్సరములో సాధించిన మరొక ఘన కార్యము. ఈ రైలు అనుకొన్న టైముకు నడుస్తూ అతి స్వల్పకాలములో సరుకులను చేరవేస్తుంది. పాలిమారుకు వెళ్ళేటపుడు 98 గంటల 55 నిముషాల్లో, వాడి బందర్ చేరుకొనే టపుడు 100 గంటల 20 నిముషాల్లో ఈ ప్రయాణము ముగుస్తుంది.

బొంబాయి పోర్టులో దిగిన ధాన్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయములో అతిత్వరితముగా అన్ని ప్రాంతాలకు చేరవేస్తూ సంవత్సరము పొడవునా వేగనుల రాకపోకలను జాగ్రత్తగా గమనిస్తూ వచ్చింది.

బాక్సు వేగనులను ప్రవేశపెట్టడముతో రైల్వేలపై సామానుల చేరవేతలోనే ఒక విప్లవకరమైన మార్పు వచ్చిందని చెప్పాలి. అదే రైలుపై ఇది వరకటికన్నా ఎక్కువ సామానును తీసుకొనిపోవటానికి, ముఖ్యముగా ఇదివరకే రద్దీగావున్న రైలు మార్గాలపై కొంత వెసులుబాటు ఏర్పడటానికి తోడ్పడింది. కేవలము బొగ్గు మాత్రమేకాక ఇతర రకాల వస్తువులను చేరవేయటానికి 1963-64లో 24963 బాక్సు వేగనులను ఉపయోగిస్తే 1964-65 లో 36490 బాక్సు వేగనులను ఉపయోగించటము జరిగింది. మొత్తం గూడ్సు బడిం అంతా బాక్సు వేగనులలోనే నడిపి మరింత ఎక్కువ ఉపయోగానికి వినియోగించుకోవటము జరిగింది.

పెరుగుతున్న అవసరాలదృష్ట్యా కొత్త రైలు మార్గాలను వేయటం సెంట్రల్ రైల్వే యొక్క మరో ప్రత్యేక కార్యక్రమము. ఈకార్యక్రమానికి మొత్తము రైల్వేలకు 3 వ ప్రణాళికలో 1581.5 కోట్లు కేటాయిస్తే అందులో నుంచి సెంట్రల్ రైల్వేకు 275 కోట్లు కేటాయించారు.

బెంగాల్-బీహార్ బొగ్గు గనుల ప్రాంతాల నుంచి పశ్చిమ ఇండియాకు, సింగరేణి గనుల నుంచి దక్షిణ భారతదేశానికి బొగ్గు రవాణా ఎక్కువ కావల్సి రావటంతో సెంట్రల్ రైల్వే ఈ రవాణా అవసరాలకు అనుగుణ్యముగా తన రైలు మార్గాల శక్తిని పెంపొందించుకోవాల్సి వచ్చింది.

జాతీయ బొగ్గు అభివృద్ధికార్పొరేషను నాగపూరు సమీపములోని ఉమ్రేర్ వద్ద కొత్త గనుల తవ్వకము ప్రారంభించటముతో సెంట్రల్ రైల్వే ఆ బొగ్గుగని నుంచి వార్ధా-నాగపూరు రైల్వే మార్గములో కలిపే 28 మైళ్ళ బ్రాడ్ గేజ్ కొత్త రైల్వే నిర్మాణానికి పూనుకొంది.

సెంట్రల్ రైల్వే అంతటాఅనేక చోట్ల జంట రైలు మార్గాల నిర్మాణము మరో ప్రత్యేక విశేషము. మూడవ ప్రణాళికా కాలములో 60 కోట్ల రూపాయల ఖర్చుతో సెంట్రల్ రైల్వేలో 596 మైళ్ళ పొడవునా జంట రైలు మార్గాలు వేయటానికి మంజూరు ఇవ్వగా ప్రణాళిక ఆఖరు నాటికి 450 మైళ్ళ పొడవునా జంట రైలు మార్గాల నిర్మాణము పూర్తి కావచ్చునని అంచనా వేయబడుతున్నది. మిగతా భాగము నుంచి కూడా ప్రాథమిక చర్యలు తీసుకోవటము జరుగుతూంది. ఇదికాక నాల్గవ ప్రణాళిక కాలములో మరో 160 మైళ్ళు జంట మార్గాలు నిర్మించటానికి కూడా ఇంజనీరింగ్ సర్వేలు జరుగుతున్నాయి. డోర్నకల్లు నుంచి విజయవాడవరకు 76.65 మైళ్ళ పొడవునా, సికింద్రాబాద్ నుంచి కాజీపేటవరకు 44.59 మైళ్ళ పొడవునా జంట రైలు మార్గాల నిర్మాణము కొనసాగుతోంది, సెంట్రల్ రైల్వేలో ఇతర చోట్ల కూడా ఈ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతము రవాణాకు ఇబ్బంది కలుగకుండా, అతివేగంలో జరగటానికిఅనువుగా జంటమార్గాల నిర్మాణ పథకము రూపొందించబడింది.

ఏప్రిల్ 1965 నాటికే బోరి-ఉమ్రేర్ రైలు మార్గము బొగ్గు రవాణాకు తెరవబడుతోందని అంచనాబడుతూంది.

ఎక్కువ వస్తువులను రవాణా చేయటానికి సెంట్రల్ రైల్వే సాగిస్తున్న కృషిలో మార్షలింగు యార్డుల పునర్నిర్మాణము మరో ముఖ్య విషయము. అక్కడ డౌన్ రోడ్, బలార్షా యార్డులను పునర్నిర్మించటానికి, మ్యాకట్నిలో కొత్త సౌకర్యాలు కల్పించటానికి పథకాలు తయారయ్యాయి.

సెంట్రల్ రైల్వే భవిష్యత్తుకు ప్రణాళిక

బొంబాయిలో థానావద్ద ఒక పెద్ద గూడ్సు డిపో నిర్మాణాన్ని కూడా సెంట్రల్ రైల్వే తలపెట్టినది. దానివల్ల ఎక్కువ వస్తువులు దింపటానికి వీలుకలుగుతుంది. పరిశ్రమల అవసరాలకోసం బొంబాయిలో ఒక ప్రత్యేక రైల్వే సైడింగు నిర్మాణము కూడా తలపెట్టబడింది.

సెంట్రల్ రైల్వేలో భూసావలు- ఇగత్‌పూరి మధ్య గల 191 మైళ్ళ పొడవునా రైల్వేలను విద్యుత్ సహాయముతో నడిపే కార్యక్రమము ప్రారంభించబడి 1966 డిసెంబరు నాటికి ఇలాగే పూరి నుంచి నందగాం వరకూ విద్యుదీకరణ చేయటము పూర్తి అవుతుంది. 18.18 కోట్ల రూపాయల ఖర్చు అయ్యే ఈ పథకము 1967 మార్చి నాటికి పూర్తి అవుతుంది. దారిలో వచ్చే అడ్డంకులను తొలగించే కార్యక్రమము పూర్తి కావస్తుంది. పైన పేర్కొనతగిన నిర్మాణము కూడా ప్రారంభమైంది. భూసావల్‌పైన ఇటార్సీ వరకూ విద్యుదీకరణ చేసే విషయమై ప్రాథమిక పరిశీలనలు కూడా జరుగుతున్నాయి.

దివా నుంచి ఫాన్వెల్ వరకూ నూతన రైలు మార్గము నిర్మించబడి ఉపయోగములోకి తీసుకొనిరాబడింది. ఈ రైలు మార్గము నిర్మాణములో అనేక చోట్ల వంతెనలు నిర్మాణం చేయాల్సివచ్చింది. కొండలు, రాళ్లు దొలిచి ఈ మార్గాన్ని నిర్మించాల్సి వచ్చింది. కోస్తా ప్రాంతములో ఇనుము, ఉక్కు గర్డర్లు ఉపయోగిసే తుప్పు పట్టే స్వభావాన్ని అధిగమించడానికి గాను కాంక్రీటు, గర్డర్‌లను వినియోగించడము జరిగింది. ఈ మార్గము ఉరన్‌అప్వ వరకూ 8.88 కోట్ల ఖర్చుతో 1966మార్చి నాటికి పూర్తి అవుతుంది.

ప్రయాణీకుల సౌకర్యం కోసం ఈ సంవత్సరములో అనేక పనులు చేయటము జరిగింది. యాత్రికుల కోసము ఢిల్లీ-ఆగ్రాల మధ్య దేశములోఎల్లా అత్యంత వేగముతో నడిచే తాజ్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబరు 1964 నుంచి ప్రవేశపెట్టబడినది. వారానికి రెండు సార్లు నడిచే సదరన్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి అయిదు రోజులు నడిపిస్తున్నారు. బొంబాయి-మద్రాస్ మధ్య వారానికి 8 సార్లు నడిచే జనతా ఎక్స్‌ప్రెస్‌ను రోజువారీ సర్వీసుగానూ, ఝాన్సీ- కాన్పూరు మధ్య నడిచే పాసింజరును లక్నో వరకూ నడపటము ప్రారంభమైంది. 64-65లో 18 అదనపు బోగీలు కొత్తగా ప్రవేశపెట్టబడ్డాయి. ఇదే సంవత్సరములో బొంబాయి పరిసరాల్లో మరో 24 సబర్బన్ రైళ్ళు నడపడము జరిగింది. ఇపుడు మొత్తము 681 సబర్బన్ రైళ్లు నడపబడుతున్నాయి.

అంతులేకుండా పెరుగుతున్న అవసరాల కోసము సెంట్రల్ రైల్వే ఎంత పెద్ద ఎత్తున నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించిందో పైన తెలియజేశాం. దేశాన్ని ఆర్థికముగా పారిశ్రామికముగా ముందుకు తీసుకొని పోవటములో సెంట్రల్ రైల్వే తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నందుకు గర్విస్తుంది.

మనం అంతా కలలు గంటున్న నవీన భారతం నిర్మాణములో తాను కూడా దేశములో అందరితోపాటు కృషి చేస్తున్నాననే సంతృప్తితో సెంట్రల్ రైల్వే ముందుకు సాగుతుంది.

శ్రీ టి.యన్. ధార్

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు

రైల్వేశాఖ నిర్వహించవలసిన రవాణా కార్యక్రమపరిమితేటికి వృద్ధి చెందుతూఉంది. ప్రథమపంచవర్షప్రణాళికా కాలంలో 1950-51 వరకు భారతీయ రైల్వే 980 లక్షల టన్నుల సామగ్రిని సరఫరాచేసింది. ఇక 1963-64లో ఈసామగ్రి రవాణా 1920.2 లక్షలటన్నులకు పెరిగింది. ప్రయాణీకుల రవాణా 12840 లక్షల నుంచి 18870 లక్షలకు వృద్ధిచెందింది. రైల్వే ఉద్యోగస్తులు దిన దినం పెరుగుతున్న రవాణాసవాలును ధైర్యంగా యెదుర్కొంటూ-నిజాయితీ-శ్రమతో రైల్వేశాఖ సామర్థ్యాన్ని పెంపొందిస్తున్న వారి ప్రతిభను అందరూ గుర్తించారు.

రైల్వేలో ప్రణాళికలను రూపొందించుకోడంలో సెంట్రల్ రైల్వేకుకీలక స్థానముంది. దేశంలోని ఉత్తర-దక్షిణ మొదలయిన రైల్వేశాఖలకు ఇదివెన్నెముకగా పనిచేస్తూ ఉంది. ఇది యెంత దృఢంగాఉంటే రైల్వేశాఖ అంత సమర్థవంతముగా పనిచేస్తుంది.

సెంట్రల్ రైల్వే తన ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొవలసివచ్చింది. దేశంలోనిపెద్ద రైల్వే మార్గాలన్నీ యిక్కడనుండి ప్రారంభమవుతాయి. జంట రైలు మార్గాలు అప్పుడుఅరలుదాలాతక్కువ. అప్పుడు దేశంలో ముఖ్యముగా రైల్వేలో అధునిక యంత్రాలు విదేశ మారకద్రవ్యం కూడాతక్కువ. నిరుద్యోగం ప్రబలిపోయి ఉంది. ఆలాంటి పరిస్థితులలో అధునిక యంత్రాలను అమర్చి పనిచేయిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కరింపబడేది కాదు. అందువలన కొన్ని పాత పద్ధతుల ద్వారానే కొత్త స్టేషన్ లనిర్మిస్తూ జంటరైలుమార్గాలు వేస్తూ ప్రణాళిక అమలులోకి తేబడింది. విదేశీ మారకద్రవ్యంపై కొత్తదిశనుకాకుండానే కార్యక్రమం సాగింది.

ఈప్రణాళిక అంతర్గతగా మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలోనూ మూడో ప్రణాళికలోనూ ప్రాసింగు, బ్లాక్ స్టేషన్‌ల మొత్తం 121 నిర్మింపబడినాయి. 75 స్టేషన్‌లలో రైళ్లుతిలవడానికి అదనపు రైలుమార్గాలు వేయబడినాయి. 558 కిలో మీటర్ల మేర జంటరైలుమార్గం వేయబడింది. రవాణా కొత్తదిని తట్టుకోడానికి మూడు కొత్త యార్డులు నిర్మించి 20 యార్డులను పునర్వ్యవస్థీకరించి అధునిక యంత్రాలతో సమకూర్చారు.

రైల్వేలో రవాణా స్థితిని మెరుగుపరచాలంటే ప్రాథమిక-మాధ్యమిక యూనిట్లను అభివృద్ధిపరచాలి. వస్తు సామగ్రి రవాణా విషయంలో ప్రాథమికకు అర్థం వాగన్ అనీ, మాధ్యమికకు అర్థం ట్రేన్ అనీ వాడుకలోఉంది. వస్తు సామగ్రి రవాణాలో మామూలు గాతీపయోగించేవాగన్లుపైన్లకంటే ఎక్కువ మోతాదులో ఈ సామగ్రిని తీసుకవెళ్ళేవాటిని ప్రవేశపెట్టారు. 55 టన్నుల బరువును తీసుకెళ్ళే "బాక్సు"లనే ఈ వాగన్లు అత్యధికముగా వృద్ధిచెందిన రవాణా అవసరాలను తీర్చాయి. బొగ్గుతో దిగుమతులు ఖనిజాలను చేర్చడానికి ఈ వాగనులు ఉపయోగపడ్డాయి.

తర్వాత వచ్చే ముఖ్యమైన అంశం రైల్వేటాక్సన్. పాతరైల్వే ఇంజనులకు లుబోట్ల బొగ్గు, నీరు నింపుకోవలసిన అవసరం వుంటుంది. దానితో ఎక్కువకాలం వ్యర్థమయ్యేది. కాలం వ్యర్థం కాకుండా రవాణా వేగాన్ని పెంచేందుకు సెంట్రల్ రైల్వేవారు విద్యుచ్ఛక్తి రైళ్ళు- డీజిల్ ఇంజనులు ప్రవేశపెట్టింది. ప్రథమ ప్రణాళికలో బొంబాయి-ఇగత్‌పురి, బొంబాయి-పూనాలమధ్య ఈ విద్యుచ్ఛక్తి రైలు మార్గాలు వేయబడ్డాయి. ఇక ఇగత్‌పురి-భూస్వాల్ మధ్య రైల్వేమార్గపు విద్యుద్దీకరణ శరవేగముగా సాగుతూ వుంది-ఇది 1966-67లోగా ఇదిముగుస్తుంది. భూస్వాల్ నుండి ఇటారసి వరకు విద్యుద్దీకరణ జరిపే ఆలోచన పరిశీలనలో వుంది. డీజిల్ ఇంజన్లను కాట్ని-విజా-భూపాల్ బొగ్గుగనుల దగ్గిరికి, భూస్వాల్, ఇటరాసి, అలహాబాద్, రాయచూర్-ధోన్-మన్మాడు నందగావ్ స్టేషన్లగుండా ప్రవేశపెట్టారు.

రైల్వే-రవాణా వేగం పెంచబడి నిరాటంకముగా పనిసాగాలంటే సాధారణసిగ్నల్స్‌కంటే ఆటోమాటిక్ సిగ్నల్ అవసరం వుంటుంది. ఆటోమాటిక్ రంగుల సిగ్నల్స్ ముఖ్యంగా రద్దీగాఉండే పెద్దస్టేషన్‌లలో, సబర్బన్ రైల్వే స్టేషన్‌లలో, అమర్చబడ్డాయి. కుర్లాలో రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ పద్ధతి అమర్చబడింది. దీనిని కళ్యాణ్ విక్టోరియా టెర్మినస్‌కి పొడిగించబడే ఆలోచన వుంది. ఈ మాతన పద్ధతుల వల్ల సరుకుల రవాణాల్లో ఎంతో అభివృద్ధి జరిగింది.

ప్రయాణీకుల కోసం, సరుకుల రవాణా సౌకర్యంకోసం చిన్న చిన్న స్టేషన్లవద్ద రైలు బళ్ళు ఆగడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి. సరుకుల గిడ్డంగులను పలుచోట్ల నిర్మిస్తున్నారు. వాడీ-బందర్ సరుకుల డిపోని విస్తృతపరచబడి, థానా మొదలైన చోట్ల డిపోలు తెరవబడుతున్నాయి.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సరుకుల రవాణా ప్రతియేటికి వృద్ధిచెందుతూ వుంది. 1951-52లో సెంట్రల్ రైల్వేలో 120.8 లక్షల టన్నుల సరుకుల రవాణా జరిగింది. అదే 1963-64లో 410.8 లక్షల టన్నులకుపెరిగి బహుళంగా వృద్ధి చెందుతూ సెంట్రల్ రైల్వే దేశంలోని అభివృద్ధికి తోడ్పడుతూ రైల్వే ప్రణాళికలకు మరి పునాదివేస్తూవుంది.

సరుకుల రవాణాతోపాటు ప్రయాణీకుల రవాణా కూడా పెద్దయెత్తున వృద్ధిజరిగింది. 1951-52లో సబర్బన్ రైల్వేప్రయాణీకులతోపాటు1000.98 లక్షల ప్రయాణీకులుప్రయాణంచేశారు. 1963-64లో 8120.0 లక్షల ప్రయాణీకుల సంఖ్య పెరిగింది.

ప్రయాణీకుల రద్దిని ఎదుర్కొడానికి 77 అదనపు రైలుబళ్ళు, 200 అదనపు సబర్బన్ రైలుబళ్ళు ప్రవేశపెట్టబడ్డాయి. వీటితోపాటు రైలు డబ్బాలను కూడా వృద్ధిచేశారు.

దేశ పురోభివృద్ధి సమర్థవంతంగా సహాయపడడానికి సెంట్రల్ రైల్వే తన భవిష్యత్ ప్రణాళికను సక్రమంగా రూపొందిస్తూవుంది. ప్రతి యేటా నాలుగు శాతం పెరిగే ప్రయాణీకుల సంఖ్య అవసరాలకోసం, అదనపు రైళ్లు ప్రవేశపెట్టాలి. నాలుగో ప్రణాళికలో సరుకుల రవాణా 3250 లక్షల టన్నులు పెరిగే అవకాశం వుంది. అది 1975-76 వరకు 5000 లక్షల టన్నులకు వృద్ధిచెందుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ రైల్వే అదనపు సౌకర్యాలను సమకూర్చడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తూవుంది.

భారీ ఎత్తున పెరిగే సరుకుల రవాణా వొత్తిడి ఎక్కువగా ముఖ్యమైన ఇటంకు రూట్లగు ఢిల్లీ-అల్హాబాద్ మధ్య, బొంబాయి మద్రాసు మధ్య, బొంబాయి-ఢిల్లీ, బొంబాయి-అల్హాబాదు మధ్య ఇంకా ముఖ్యమైన బొగ్గు గనుల రూట్లనుండి కాట్ని-బీనామధ్య, కాజీపేట-సికింద్రాబాదు మధ్య వుంటుంది. ఈ రూట్లలో జంట రైలు మార్గాలనిర్మాణం అత్యవసరం.

వంతెనల్లో కొత్తగర్డర్లు వేసే విధానాలు

కేంద్ర రైల్వేలో ఝాన్సీ - మానిక్‌పూర్ విభాగములో పెద్ద వంతెనల పునర్నిర్మాణము

కేంద్ర రైల్వే మండలములో ఝాన్సీ - మానికపూరు విభాగములో 1900 సంవత్సరానికి పూర్వము నిర్మించబడిన వంతెనలు బి. జి. బి. యల్. ప్రమాణానికి తక్కువగా నుండడమే కాక ఎనుబై పౌండ్ల రైలు పట్టాలు కలిగి యుండడముచే ఆ మార్గాలలో అన్నిటికన్న తక్కువ తరగతి యాక్సిలు బరువు ఇంజనులు "ఎక్స్. ఎల్", "తె. ఎల్." వర్గమునకు చెందినవి మాత్రమే నడపబడుచుండెడివి. ఈ వంతెనలలో వాడబడిన రైలు పట్టాల, గర్డర్ స్పాన్‌ల జీవితకాలము దాటిపోయినందున, ఈ ప్రస్తుతం ఢిల్లీ-మద్రాసుమధ్య అధికమైన ట్రాఫిక్ వొత్తిడి వుండడంవల్ల ఇక్కడి జంటరైలు మార్గ నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది.

ప్రయాణీకులకు-సరుకులకు అదనపు రైలు సౌకర్యాలతోపాటు ఆ సౌకర్యాలలో వేగం సమర్థత పెంచే అవసరం చాలా వుంది. వాటితోపాటు డీజిల్ ఇంజన్లను, విద్యుదీకరణ జరిగిన రైళ్ళను సమకూర్చవలసిన అవసరం వుంది.

న్యూఢిల్లీ జంక్షన్, ఇటార్సి, భూస్వాల్ డవున్, కళ్యాణ్, అజని, కాజీపేట ఇంకా ధోన్ స్టేషన్లలో రైల్వే యార్డులకు మాతన యాంత్రిక సౌకర్యాలు సమకూర్చి అభివృద్ధి కార్యాలకోసం తోడ్పడుతుంది.

సెంట్రల్ రైల్వేలో మాతన యంత్రాలను అమర్చడానికి-ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి విదేశీ మారక ద్రవ్యం కొరతపడుతూ వుంది. అయినా ముఖ్యమైన రూట్లలో విశేషించి భూస్వాల్-జబల్పూర్, మధురా-ఢిల్లీ సెక్షన్‌లలో ఆటోమాటిక్ సిగ్నల్స్ అమర్చబడవలసిన అవసరం వుంది.

రవాణా వ్యవస్థలో కమ్యూనికేషన్ల పాత్ర ముఖ్యమైనది. మైక్రోవేవ్ లింకులు, టెలిప్రింటర్ లింకులు ఏర్పరుచుతున్నాయి. నడుస్తున్న రైళ్ళకు కంట్రోలింగ్ స్టేషన్ల మధ్య వార్తా ప్రసార సౌకర్యంకోసం ఇంకా అభివృద్ధి జరగాలి.

బొంబాయినగర ప్రాంతంలోవున్న స్టేషన్ల ప్రయాణీకుల రద్దీ విపరీతంగా వుంటుంది. నగరానికి వెలుపల పరిశ్రమలను నెలకొల్పి కార్యాలయాల పనివేళలను రైళ్ళ రాకపోకలకు రద్దీ కాకుండా సక్రమంగా మార్చాలి. విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో ప్లాట్ ఫార్మ్‌లను పెంచాలి. అక్కడ స్థలం లేనందున వాడిబందర్‌కువెళ్ళే సరుకులను బదిలీచేసి ప్లాట్‌ఫార్మ్‌లలో రద్దీ తగ్గించాలి.

ప్రముఖ పారిశ్రామిక నగరంగా విస్తృతపడుతున్న బొంబాయినగర అవసరాలకోసం సెంట్రల్ రైల్వే ఎన్నో ప్రణాళికలు వేస్తూ వుంది. బొంబాయి రేవునుండి వచ్చే సరుకుల రవాణా వొత్తిడిని తగ్గించడానికి సరకులను కుర్లా-థానాలైన్‌నుండి ఉరన్ ప్రాంతానికి తరలించే స్కీములు పరిశీలనలో వున్నాయి. థానా-టాంబే మధ్య ముఖ్య రైలు మార్గాలకు కలిపే రైలు మార్గాన్ని వేసే ప్రతిపాదన తీవ్రమైన పరిశీలనలో వుంది.

ఈ సంక్షిప్తమైన వివరాలు సెంట్రల్ రైల్వేయొక్క సాధక బాధకాలను కొంతవరకే తెలుపుతున్నాయి. అయినా ఈ వివరాలవల్ల ఒకటి స్పష్టమవుతుంది. సరకుల రవాణా-ప్రయాణీకుల రవాణా విషయంలో సంఖ్యను హెచ్చించడంతోపాటు వేగాన్ని-సామర్థ్యాన్ని నిరంతరం వృద్ధిచేసే అవసరాలను సెంట్రల్ రైల్వే ఎప్పటికప్పుడు చదరంగంలో తెస్తూవుంది.



బేట్వా వంతెనకు కొత్త మెయిన్ గర్డర్లుతో దిగువ మట్టంగా ఏర్పాటు చేస్తున్న విధానం.

శ్రీ జి. ఎ. షెరీఫ్

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (వంతెనలు) కేంద్ర రైల్వే

విభాగములో ఎక్కువ యాక్సిలు బరువు, వేగముగల ఇంజనులు నడపబడుటకు వీలు కల్పించుటకై క్రొత్త రైలు పట్టాలను వేయుటకు, కొత్త ప్రామాణికమైన బి. జి. బి. యల్. గర్డరు స్పాన్‌లను నిర్మించుటకు నిర్ణయించబడినది.

ఝాన్సీ-మానికపూరు విభాగములో నున్న పెద్ద వంతెనలు ఈ క్రింద పేర్కొనబడినవి. 1. కెన్ వంతెన- 1/250 అ. స్పాన్- 13/100 అ. స్పాన్‌లు 2. బాగెయిన్ వంతెన- 8/100 అ. స్పాన్‌లు 3. బుర్వా వంతెన- 1/100 అ స్పాన్, 4/10 అ స్పాన్‌లు 4. పైసూని వంతెన 4/100 అ స్పాన్‌లు, 1/20 అ. స్పాన్ 5. ఓహన్ వంతెన- 1/100 అ. స్పాను, 8/10 అ. స్పాన్‌లు. 6. దాసన్ వంతెన- 13/100 అ. స్పానులు 7. బేత్వా వంతెన- 13/150 అ స్పానులు, 1/30 అ స్పాన్. కడపటి వంతెనలో తప్ప మిగిలిన వాటన్నిటిలో క్రొత్త గర్డరులు వేయుపని పూర్తయినది.

దాసన్ వంతెనలో కొత్త గర్డర్‌లు

దాసను వంతెనలో కొత్త గర్డరులు వేయు కార్యక్రమము ఇటీవలనే పూర్తి చేయబడినది. హార్పాలు పూర్ వద్దనున్న ఈ వంతెనలో కొత్త గర్డర్‌లు వేయు పని 1964లో ప్రారంభించబడినది. బ్రాడ్‌గేజి బ్రాంచిలైను భరించగల శక్తితో 80 శాతం మాత్రం శక్తి కలిగి యుండిన పాత స్పాన్‌లను, గర్డర్‌లను తీసివేసి, కొత్తగా మెయిన్ లైను భరించగల శక్తిగల ఫిష్ బెల్లెడు ప్లేటు గర్డర్ స్పానులు వేయబడినవి. ఈ వంతెన ఆధార స్తంభాలు డబుల్ ట్రాక్

(తరువాయి పుట)

మల్లంపల్లి సోమశేఖర శర్మ

నిరాడంబర పరిశోధన పరమేశ్వరుడు మల్లంపల్లి సోమశేఖరశర్మగారి జీవితం అప్పుడే చరిత్రగా మారిపోయింది. ఆ డెబ్బదిరెండేళ్ళ 1891— 7—1—1963 చరితలోను ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం— ఈ త్రివేణీ తీర్థంలో సంగమించిన ఆయన ఉదాత్త వ్యక్తిత్వం— వీరికి సంబంధించిన విశేషాలెన్నో వున్నాయి. అదంతా ఆయన మనస్సంతా చరిత్ర.

అభిజనము పశ్చిమ గోదావరి పండలము నందలి మినుమించిలి పాడు అగ్రహారము అయినను ఆయన జీవిత శాలమున మద్రాస్, వాల్తేరులు ప్రధాన కార్యరంగములైనవి. చదివినది స్కూలు వైనలే అయినను, ఆ రోజులలో దానికే ఘనమైనఉద్యోగాలుఅభిస్తూ వుండినా, ఒక జాతీయావేశముతో ప్రభుత్వోద్యోగాలను కాదని, దారిద్ర్యస్వయంవరంగా స్వయంకృషితో స్వచ్ఛందవృత్తితో చరిత్ర సాహిత్యము, లిపిశాస్త్రము, శాసన పరిశోధనము, ప్రతికారచన, గ్రంథ రచన, సంపాదకత్వము మున్నగు విషయములలో అభినివేశముతో విశేష వ్యాసంగము చేసి విజ్ఞాన సముపార్జనము చేశారు. కీ॥ శే॥ చిలుకూరి వీరభద్రరావు, కొమర్రాజు లక్ష్మణరావుల వంటి పరిశోధనాగ్రేసరులతో చేతులు కలిపేరు. కీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావు, కీ॥ శే॥ గిడుగు రామమూర్తి పంతులుగారు, కీ॥ శే॥ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు, డాక్టర్ శ్రీ వేటూరి వేంకటరమణయ్యగారు, డా॥ శ్రీ రాఘవన్‌గారు, డా॥ శ్రీ నీలకంఠశాస్త్రిగారు మొదలగు పెద్దలతో అనుబంధాలు పాటించారు. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము, దేశమాత, భారతి, ఆంధ్రాభ్యుదయ గ్రంథమాల మొదలగువాని సంపాదకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో చరిత్ర శాఖలో పరిశోధనాధ్యాపనములు కొనసాగించారు. ఈ పదవిలోఉంటూనే మొన్న 7—1—1963న వాల్తేరులో శివైక్యము చెందేరు. డిగ్రీ లేకపోయినా డాక్టరేటును మించిన వాయనశక్తి, చేసిన కృషి. అందుకు మా విశ్వకళా పరిషత్పదవియే తగిన తార్కాణం.

ఎన్నెన్నో ఏవేవో నవల, కథానికలు, నాటికలు, పీఠికలు, వ్యాసాలు— వీటి మాట అటుంచి సంగ్రహములై ప్రకటితములయి ప్రకటనందుకొన్న వారి ఆంధ్ర వీరులు, అమరావతీ స్థూపము, చారిత్రక వ్యాసములు' ఆంధ్ర దేశ చరిత్ర సంగ్రహము అనే గ్రంథాలుచూస్తే శర్మగారికిగల ఆంధ్ర చారిత్రిక సాంస్కృతిక సాహిత్య విజ్ఞాన మెంత విశాలమైనదో అందులో రచన సరేసరి, అది చరిత్ర అయినా సాహిత్యమైనా, ఆంధ్రమైనా,ఆంగ్లమైనా ఆయన మనస్సునకు ముకుర ప్రాయమైన ముఖం వలెనే ప్రసన్నగంభీరంగా ఉంటుంది. ఈ యన్నిటి కంటే ఆయనకెక్కువ అభిమాన పాత్రమైనది, ఆయన సంస్కారానికి ఫలభూమియైనది ఆంధ్ర విజ్ఞానసర్వస్వ రచన. ప్రధానముగా ఆయన కర్మక్షేత్రము చరిత్ర అయినా వారు చేసిన వ్యాసంగము ఆంధ్ర విజ్ఞానానికి సర్వాంగీణ పరిష్వంగము.

విజ్ఞానాభివృద్ధి నిరంతర ప్రవంతిగా కొనసాగిపోతున్నకొద్దీ మనిషియైన మానవుడు తానార్జించిన విజ్ఞానము నెప్పటికప్పుడు నియమబద్ధముగా వైనము వారిగా సంఘటితము చేసుకొని, సంగ్రహించి భద్రపరచుకొని తర్కించిన వారికి తరువాతి తరాలవారికి దిశాచూపి, తరతరాల మానవ విజ్ఞాన వాహిని శాశ్వతరమున పయనింపజేయు ఆదర్శ పురుషులైన కొమర్రాజు వారి తలనే పుట్టినది. వాగేశ్వరరావుగారి అభిలాషయు శర్మగారి కృషియునదే. పని ప్రారంభమైనది. కాని నాటికదికొనసాగలేదు. అందుచే దాని యోగము కాగుండి చివరికి శర్మగారి చేతిమీదుగానే సాగివచ్చింది. వారి సర్వతోముఖ సమర్థమైనఅధ్యర్యముతో ఆ మహాకార్యం నెరవేరింది.

శర్మగారు లే ఆంధ్రుల చరిత్ర, సాహిత్యము, సంస్కృతి మవేత్తయు ముప్పిరిగొన్న విజ్ఞాన మూర్తి డా. అసిలీ ఉన్యను పరిశ్రమ అనుపూర్వగా పరిశీలిస్తే ఆంధ్రీయ విజ్ఞాన సర్వస్వ మహాకార్యము నిర్వహించడముకోసమే అవతరించారా అనిపిస్తుంది. దాని కాయన కున్న అభినివేశము, సర్వతోభద్రమైన సామగ్రి మాట అలా వుండగా ఉన్నదు ప్రారంభకులైన కొమర్రాజు వారితో సమప్రజ్ఞ, పాండిత్యము, సహనము, స్కంధముగా పనిచేశారు. కొనసాగించదలచిన వాగేశ్వరరావుగారి పూనికకు పురోహితుడు, ఋత్విక్కు, హోత, ఉద్గాత అన్న పీఠే. పీఠే ఈ తెలుగు భాషా సమితి తెలుగు సంస్కృతి విజ్ఞాన సర్వస్వ సంపుటికి ప్రధాన సంగ్రాహకులు కావడము నిజముగా ఆంధ్రుల అదృష్టమే.

ఈ తెలుగు భాషాసమితి సంపుటాల్లో ఇంతదాకా వెలువడిన విజ్ఞాన సర్వస్వాల్లో ప్రత్యేకముగా పాటింపబడుతూ వుండిన— (బుక్ ఆఫ్ నాలెడ్జు) లోని విషయ విభాగ ప్రధానమైన ప్రణాళిక, [అన్‌సైక్లోపీడియా] లలోని అకారాదికమ ప్రణాళిక రెండూ మేళవింపబడ్డాయి— ఒకదాని తరువాత ఒకటి—, సగమిదీ, సగమదిగా, మొదటిది ఒక ప్రధానవిజ్ఞాన విశేషానికి సంబంధించిన విషయము యావత్తు పరితకు ఒక్కచోటనే ఏకరాశిగా ప్రసాదించి అవ్యాహతమైన పరవానని కనువుగా వుంటుంది. రెండవది వివిధ విషయాలకు సంబంధించి నిఘంటు క్రమం సత్వర పరామర్శకుపకరిస్తుంది.

[అప్పుడే తెలుగు సంస్కృతి సంపుటానికిలాంటి వ్యవహార మేర్పడిపోయింది] పూర్వార్థంలో తెలుగు దేశపు భూగోళం. జాతులు ప్రజాజీవన విధానము చరిత్ర కందినప్పటి నుంచి యిప్పటిదాక తెలిసినంత మట్టుకు దేశభాషా వాఙ్మయ చరితలు, ఆర్థిక చరిత్ర, తెలుగు దేశంలో ప్రవర్తిల్లిన వివిధ రాజ్యాంగ విధానాలు, వర్తక వ్యాపారములు, మత సంప్రదాయాలు, సంస్కృత వాఙ్మయము, వాస్తు శిల్ప చిత్ర సంగీతనాట్యాది కళలుమొదలగు వివిధసాంస్కృతిక రంగాలలో తెలుగు వారు చేసిన కృషి తేట తెల్లముగా, ప్రామాణికముగా, రమణీయమైన రచనా క్రమంతోఅమరివున్నాయి. రెండవ భాగములో ఈ విషయాలేకాక వాటికి సంబంధించిన ప్రత్యేకాంశాలు, ప్రసిద్ధకవులూ, పండితులూ కళాకారులు, ప్రభువులూ మొదలగు తెలుగు సంస్కృతి కేదోవిధంగా దోహదము చేసిన, తెలుగువారి ప్రతిష్ఠకు పతాకలెత్తిన మహనీయుల జీవితోదంతములు, ఉపలబ్ధములైనంతవరకు వారి ఛాయాచిత్రములు, వారి వారి కృషి గురించి సవిమర్శనమైన సమీక్షలూ, ఇంకాసంస్థలు, ఉద్యమములు మొదలైన అనేక విషయాలగురించి అనేక విశేషాలు అకారాదిగా సద్యఃపరిశీలన కనువుగా వున్నాయి. తెనుగు దేశములోని సంపదలు, క్షేత్రాలు, సంస్థలు, పరిశ్రమలు మున్నగు విషయాలకు సంబంధించిన విజ్ఞానమంతా దీనికొక అనుబంధ సంపుటముగా రూపొందించబడినది. ఆంధ్రేతరులకోసము ఈ సంపుటానికొక సంగ్రహరూపాన్ని ఇంగ్లీషులోకూడా వెలయింపజేసిన శర్మగారెకైనా అభినందనీయులు.

ఈ సంపుటములో శ్రీ శర్మగారు ఆంధ్రదేశ చరితలోని అనేక ముఖ్య ఘట్టాలు, చారిత్రకసామగ్రి, రాజవంశాలు, వివిధ మత సంప్రదాయాలు, వాణిజ్యము, ఆంధ్రుల జీవన విధానము, లిపిపరిణామము, పిరపురుషులు, తెలుగువారి వినోదాలు, వేడుకలు, క్రీడలు, కొన్ని జాతులు, చారిత్రక క్షేత్రములు, కొందరు ప్రముఖవ్యక్తులు— ఇలా అనేక విషయాల గురించి స్వయముగా వ్రాసిన వ్యాసాలనేకము వున్నాయి. వాటిలో ఇదివరకాయన కూలంకషముగా చేసిన కృషి కొంతమట్టుకైనా రూపుగైకొన్నది మిగతా విషయాలెక్కువపాలు ఆయా శాఖలలో ప్రత్యేక కృషి సల్పిన ప్రామాణికులైన నిష్ణాతులచే రచింపబడినవి. ఈ సంపుటి నిర్మాణములో ఆయన ఎన్నో కష్ట నిష్ఠురాలెదుర్కొనవలసి వచ్చింది. అన్నిటినీ తోబుట్టులైన సహనముతో అధిగమించి, తమ కృషి నీరూపముగ ఆంధ్ర విజ్ఞాన సరస్వతికి అఖండ దీపారాధనచేసి వెళ్ళిపోయారు మహానుభావుడు మల్లంపల్లి.

విజ్ఞాన సర్వస్వ రచన అంటే అది పండిత మాత్రులందరికి సాధ్యమయ్యే పని కాదు. దానికెంతో ప్రజ్ఞ, పాండిత్యము, సహనము, సత్యనిష్ఠ, సంస్కారమూవుండాలి ఇవన్నీ శర్మగారిలో పుంజీభవించి వున్నాయి. మహాభారతములోని మహాత్ముడు విదురునికీ, మల్లంపల్లి వారికీ ఒక సామ్యమువుంది. విదుర హృదయమువలెనే శర్మగారి హృదయము కూడా ధర్మాధారమైన ఒక విజ్ఞాన సర్వస్వము.

చుక్కల్లో వేగుచుక్క ఎలాంటిదో మనుషుల్లో మల్లంపల్లి వారు అలాంటివారు. మనుషులు గతించినా ఎవరి మంచీ, కృషి లోకానికొక మధుర స్మృతిగా, పరమాదర్శముగా మిగిలిపోతాయో వారే మహాత్ములు. మహాత్ముల జీవిత మార్గాలు లోకానికి వేకువలు.

మనఃకారకమైన చంద్రకళను శిరసావహించిన శివుడు సోమశేఖరుడు. శివ చిత్కళను మనసా వహించి చాంద్రమసీ ప్రసన్నమగు మనస్వితగల మహేశ్వరుడు మన సోమశేఖరుడు. మనసా వాచా తన శేవిత గమనములోనూ, పరిశోధన వ్యాసంగములోనూ పరమ మహేశ్వరుడు. మన విజ్ఞాన సర్వస్వ మహోద్యమంలో వీర మహేశ్వరుడు.

గోలకొండ గ్రంథాలయమలు

జ్యోతిష విజ్ఞాన పత్రిక

(విశ్వావసు సంవత్సర పంచాంగ సహితము)

త్రైమాసిక పత్రిక— సంపుటము 1 సంచిక 4 ప్రత్యేక సంచిక.

సంపాదకుడు, ప్రచురణ కర్త— మధుర కృష్ణమూర్తిశాస్త్రి— వ్యవస్థాపకుడు, జ్యోతిష విజ్ఞాన కేంద్రం గుడువారి వీధి: రాజమండ్రి 1—

సంవత్సర చందా రు. 3—00 ఈ ప్రత్యేక సంచిక వెల రు. 1—50

ఇందు జ్యోతిష విజ్ఞాన పత్రిక పుటలు 28, శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పీఠిక 12 పేజీలు— పంచాంగం పేజీలు 28, ఉపయుక్తాంశములు 8 పేజీలు— మొత్తం 76.

ఈ పంచాంగము చాంద్రమాన పంచాంగము. సౌర మానమున "అశ్వినీ ప్రథమే మేషేఅర్క:" అన్ననాటినుంచి సౌరసంవత్సరము ఎట్లు ప్రారంభమగునో అట్లు చంద్రుడు అశ్వినిలో ప్రవేశించిన దినము నుండియే చాంద్ర సంవత్సరము ప్రారంభమైనట్లు ఈ పంచాంగమున చూపబడినది. అనగా ఇతర పంచాంగ కర్తలు ఏప్రిల్ 2వ తేదీ శుక్రవారము ఉగాదిగా ప్రకటించిరి. ఈ పంచాంగమున ఏప్రిల్ 3వ తేదీ శనివారము ఉగాదిగా పేర్కొనబడినది. ఇందు శక సంవత్సరము (శాలివాహన) పేర్కొనబడలేదు. గణిత విషయమున శనివారం ఏదయమున పాడ్యమి గం॥ 7—54 వరకు ఉన్నది. ఇతర పంచాంగముల యందు దృగ్గణితమున శుక్రవారం రాత్రి అనగా తెల్లవారుజామున గం॥ 5—7 వరకే ఉన్నది. మరొక గణితమున గం॥ 5—00 వరకే ఉన్నది.

శుక్రమౌఢ్యనివృత్తి మే 5న ఇతర పంచాంగములయందు చెప్పబడినది. ఇందు మే 16న శుక్రమౌఢ్యనివృత్తి చెప్పబడినది. గురుమౌఢ్యము మే 17వ తేదీ రాత్రి తత్కాల 18వ తేదీయందు ప్రారంభమైనట్లు ఇతర పంచాంగముల యందున్నది. ఇందు మే 15న గురుమౌఢ్య ప్రారంభము చెప్పబడినది.

28—11—1965 మంగళవారం ఉదయం గం॥ 6.58 లకు సూర్యగ్రహణము పట్టు—విడుపు 9—30 లకు ఇందు చెప్పబడినది. ఇది రాజమండ్రి— హైదరాబాద్‌కు ఉదయం గం॥7—1 పట్టు—విడుపు 9—22లకు.

మే 6 నుంచి శుక్రగ్రహము దృష్టి గోచరమైన యెడల ఈ పంచాంగ గణితము తప్పుఅని లోకులు తెలిసికొనగలరు.

జ్యోతిష విజ్ఞాన కేంద్రంవారి విన్నపము: అను శీర్షికతో వీరు ప్రకటించిన పంక్తుల నిందుదాహరించు చున్నాను. "వివిధ రీతుల గణితములతో పంచాంగాది గణితములు పండితులచేచేయబడుచున్నవి ఇందేది నిర్దుష్టమైనది? కర్మాచరణ యోగ్యమైనది? ఫలిత భాగమున సీదరింపదగినది?" అని ప్రశ్నించుకొని ఈ పంచాంగమును గుణించినట్లు విశద మగుచున్నది. శుక్రగ్రహము కంటికి కనబడిననాడే ఈ పంచాంగము పసబైట పడగలదు ఫిగర్ అండ్ ఫేక్ట్ సరిపడినదే మనకు తార్కాణము.

శ్రీ నాచగిరి లక్ష్మీ నృసింహ స్వామి భజనమాల

గ్రంథకర్త: "శ్రీహరి కథా కేసరి— హరికథా చతురానన— ఆంధ్ర కీర్తన కళానిధి" శ్రీమత్తిరుమల గొబ్బూరి (వేలూరి) నరసింహాచార్య—భాగవతార్. పేజీలు 24, వెల 40 పైసలు. ప్రతులకు— శ్రీమాన్ వేలూరి నరసింహాచార్య హరిదాసుగారు ఇంటి నెం. 23—6—794 చందూలాల్ బేలా— హైదరాబాద్ అను చిరునామాకు వ్రాయవలయును.

"సంగీతమవి సాహిత్యం— సరస్వత్యాస్తనద్వయమ్" అని పెద్దలు సెలవిచ్చి యున్నారు. ఏతద్గ్రంథకర్త ఉభయస్థన్య సారగ్రాహి. జయదేవుడు, త్యాగరాజుమున్నగు భక్తులుసంగీత సాహిత్యముయందలి విజ్ఞానముచే ఎట్లు ప్రశస్తి వహించిరో అట్లు ఈ గ్రంథకర్తయు కీర్తి ప్రఖ్యాతులుబడయనర్హుడు. మనకు సన్నిహితమైన ఉదాహరణము శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు.

ఉభయ భాష (సంస్కృతాంధ్రము)లయందును చెయి తిరిగిన కవి. గాయకుడు. రచన సరళమై, నిర్దుష్టమై, భక్తి ప్రబోధాత్మకముగా నున్నది. భక్తులెల్లరు అవశ్యము పఠించదగిన చిరుపొత్తమిది.

వికలాంగులకు జీవనోపాధి

హాలెండులో నూతన పథకం

మనం చెయ్యని పేరానికి ఒక్కొక్కరు మనమే శిక్షపడుతాం. ఇది కేవలం అకారణముగా జరుగుతుంది. దీనికి ఎవరినీ నిందించి ప్రయోజనము లేదు.

ఉదాహరణకు మనం ప్రతినిత్యము ఎంతో మంది కుంటివాళ్ళను, గ్రుడ్డివాళ్ళనూ, చూస్తూ వుంటాము. వీళ్ళలో చాలమందికి అకుంటితనం అయినా కానీయండి, అగ్రుడ్డితనంఅయినా కానీయండి అకారణముగా, నిర్హేతుకంగా వస్తుంది. ప్రమాదాలవలన కొందరు అవిటివారవుతారు కొందరు పుట్టుకతోనే గ్రుడ్డివారయి జన్మిస్తారు.

అయినప్పటికీ వీరుకూడా స్వతంత్ర దేశంలో పౌరులే అందరితోపాటు వీరికూడా హక్కులు కార్యక్రమాలు వున్నాయి. ఇదే ఆశయాన్ని ప్రతిపదికగా పెట్టుకొని హాలెండ్ లాంటి దేశాల్లోవికలాంగులైనవారికి విరివిగా అవకాశాలు కల్పింపబడటము, వారి బహుముఖ ప్రగతికి చక్కని కృషి చేయటం జరుగుతోంది.

ఇటీవలనే "పెల్టర్డు ఎంప్లాయిమెంటు" అనే ఒక నూతన పథకాన్ని హాలెండులో ప్రారంభించటం జరిగింది. వికలాంగులయినప్పటికీ, పని చేయగలిగిన విశేషము ఆరోగ్యము వున్నవారికోసము యీపథకము నిర్దేశించబడింది. ఇంకాచెప్పాలంటే అక్కడ భారీ ఎత్తున అమలు జరిగే సాంఘిక కార్యక్రమాలలో ఇదీ ఒకటన్నమాట.

ఇప్పటివరకు దాదాపు రెండువందలకు పైగా హాలెండ్ సంస్థలు యీ వికలాంగులకు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నది. ఈ 200 సంస్థలలో సుమారు. 17 వేలమంది వుద్యోగాలను చేస్తున్నారు ఈ 17వేలమందికి వుద్యోగమే జీవనాధారము. రెక్కలాడితే గాని డొక్కలాడవు. అందువల్ల కొత్తగా కలిగిన అవకాశాన్ని వారు సద్వినియోగము చేసికోవటమే గాక, ఉద్యోగాలకు వీరెంతగానో వుపయోగపడుతున్నట్లు అందుకు సంబంధించిన అధికారులు చెపుతూ వున్నారు.

ఈ కృషి హాలెండుకు కొత్తదేమీ కాదు. 1950 నాటిమాట. అప్పటి సాంఘిక కార్యకలాపాల మంత్రి ఒకానొక సందర్భములో మాట్లాడుతూ, కేవలం ప్రమాదవశాత్తు, విధి చిన్న చూపుచూసినందున వికలాంగులయిన వీరికి వుద్యోగావకాశాలు కల్పించవలసిందని పురపాలక సంఘాలను అభ్యర్థించారు ఇలాంటివ్యక్తులు, ఉద్యోగాలు జీవనములేనికారణంగా నిస్పృహను పెంచుకొంటూ, ఏ అఘాయిత్యానికో పాల్పడవచ్చు. అలా జరగటానికి వీల్లేదు. అదే అభిప్రాయముతో వీరి కోసంగా ప్రత్యేక పథకాన్నొకదానిని పర్యవరచి, ఆ పథకముకింద ఉద్యోగావకాశాలు కల్పించబడటంజరుగుతున్నది.

శుభప్రదముగా ప్రారంభమయిన ఆ పథకం యీనాడు మూడుపూవులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్నది. ఆనాడు యీపథకం అతిచిన్న కార్యక్రమంగానే ఆరంభమయింది. అప్పటి నుంచే ఇందుకు సంబంధించిన అధికారులు పలువురు యీవిషయమై ఎంతో శ్రద్ధవహించారు. రాత్రింబవళ్లు సుదీర్ఘ ఆలోచనలు చేశారు. ఈ పథకానికి అవసరమైనమార్పు లను, కూర్పులనూ చేకూరుస్తూ దీనికొక చక్కని ఆకృతిని కల్పించి, బహుముఖముగా విస్తరించటము జరిగింది. తత్ఫలితంగా పలువురు వికలాంగులు యీనాడు స్వతంత్రంగా జీవిస్తూ హాయిగా కాలం గడుపుతున్నారు. అలా జరగని పక్షములో వీరంతా తమకుతామే గాక తమదేశానికి, తమ ప్రభుత్వానికి కూడా భారమయివుండేవారేమో!

ఇతరసంస్థలెన్నో యీ వికలాంగుల ఉద్యోగసౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అంతమాత్రాన ఇది కేవలం దానమూ ధర్మమూ కాజాలదు, మరెవరికోఇచ్చే ప్రతిఫలాన్ని వీరికే ఇస్తారన్నమాట. మిగతావారికి వర్తించే సెలవు సౌకర్యము, వైద్యసౌకర్యము మొదలైన ఏర్పాట్లు వీరికిక్కూడా వర్తిస్తాయి.

ప్రభుత్వంవారి ఆధ్వర్యాన కొంతకాలంపాటు, ఆర్థికసహాయమూ వున్నప్పటికీ, పురపాలక సంఘాలే యీ ఉద్యోగుల మంచీ చెడ్డలను చూస్తుంటాయి. మొదట్లో 80 పురపాలక సంఘాలు యీ పథకానికి చేయూత నిచ్చాయి. కాని యీనాడు 550పురపాలక సంఘాల ఆధ్వర్యాన వికలాంగుల ప్రగతికి కృషి జరుగుతోంది.

వికలాంగులకు మొదట్లో పార్కులలో పనిచేయటము, రోడ్లపనిచూడటము మొదలయినవి అప్పగించబడ్డాయి. కాని అనతికాలానికే ఇంకా సులభంగా వుండే సంస్థలలో, తేలికపని కూడా వీరు పొందగలిగారు. పెద్దపరిశ్రమలే యీ పథకానికి అంగీకారాన్ని తెలిపి, కాము కూడా వికలాంగుల ప్రగతికి చేయూతనివ్వటం ఆరంభించాయి. అన్నిరకాల వుద్యోగాలను వీరు యీనాడు చేయగలుగుతున్నారంటే కారణం అదే.

ఈఉద్యోగ సంస్థలు కూడా పట్టణానికి దూరంగా వుండవు. పనివారికి బాగా అందుబాటులో వుండేటుకయితేనేమి, వ్యాపార సౌలభ్యంకోసము అయితేనేమి, యీసంస్థలు పట్టణాల కూడలి ప్రాంతాల్లోనే వుంటాయి.

ఈసేవా సంస్థలలో తయారయే వస్తువుల ధరలు కూడా చవుకగానే ఉంటాయి ఇందువల్ల ఎక్కువగా అమ్ముడు పోవటమేగాక, పనివారికి కూడా ముందు ముందు ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశము ఏర్పడుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యాన పురపాలక సంఘాలకు ఆర్థిక సహాయం అందుతున్నా, యీ కారణంగా వస్తువుల ధరల నియామకం సందర్భములో ప్రభుత్వం ఎలాంటి నియమాలను, నిబంధనలను విధించే చొరవ తీసికోదు.

ఈసంస్థలు సేవా సంస్థలు అయినప్పటికీ వ్యాపారనియమాలను కూడా దృష్టిలో వుంచుకొనే నడుపుతుంటారు అంత మాత్రాన న్యాయ సూత్రాలు, కార్మిక సంక్షేమ నియమాలకు స్థానం వుండదనికాదు. అందువల్ల యిది సమగ్రమైన సేవాకేంద్రాలు. వీటిల్లో వచ్చే అధిక లాభాలను కార్మికుల సంక్షేమం కోసమే కేటాయిస్తారు. ఇతర సదుపాయాలను కార్మికులకు విరివిగా కలిగించటం జరుగుతోంది.

ప్రతి సేవాసంస్థ, తమ ఆర్థిక వివరాలను నివేదిక రూపంలో పొందుపరచి సాంఘికకార్యక్రమాల ప్రభుత్వ విభాగానికిపంపాలి. ఈపథకం మొత్తం మీద చక్కటి ఫలితాలను సాధిస్తున్నది.

ఉత్తర ఇంగ్లండులోని లీడ్స్ యూనివర్సిటీలో "రాస నృత్య" ప్రదర్శనదృశ్యం

మహాకవి మైథిలీశరణ్ గుప్త

సాధారణముగా భారతదేశంనుండి వచ్చే టప్పాను చూడముంటే నాకు చాలా సంతోషంగా వుంటుంది. కాని ఆ రోజున పాట్నా నుండి వచ్చిన "కిశోర్ భారతి" అనే పత్రికను చూడగానే నాలోని ఆనందమంతా అంతరించిపోయింది. దాని స్థానంలో విచారము నన్ను ముంచెత్తింది. ఆ పత్రిక ముఖపత్రంమీద, చుట్టూవల్లని అంచు కట్టబడిన, మహాకవి మైథిలీశరణ్ గుప్త ఛాయా చిత్రం కనబడింది. దానిక్రింద ఆ మహాకవి మరణించారని వ్రాయబడివుంది.

నేను భారతదేశంలో వుండగా శ్రీ గుప్తాను కలుసుకున్న సందర్భాలు నాకు జ్ఞాపకం వచ్చాయి.

ఆయనతో నాకు మొదట పరిచయము 1956లో కలిగింది. 'ఆజ్‌కల్' అనే పత్రిక సంపాదకులూ ప్రముఖ హిందీ రచయిత అయిన శ్రీ చంద్రగుప్త విద్యాలంకార్ గృహములో మేము కలుసుకున్నాము. ఆ సాయంకాలము తమ ఇంటికి రావలసినదిగా శ్రీ గుప్తా నన్ను ఆహ్వానించారు.

ఆ ఆహ్వానాన్ని అంగీకరించి నేను న్యూఢిల్లీలోని వారి గృహానికెళ్లాను. అది పార్లమెంటు సభ్యులు నివసించే ప్రాంతం. ప్రఖ్యాతకవి, ఉత్తమ పౌరుడు, స్వతంత్ర భారత రాజనీతిజ్ఞులు అయిన శ్రీ మైథిలీశరణ్ అది అనువయిన ప్రదేశం అనిపించింది. నిరాడంబరంగావున్న ఆ గృహమూ, గృహమేధి చూపిన ఆదరణ నన్ను ఆశ్చర్యచకితుణ్ని చేశాయి.

బరన్నికోవ్

మరపురాని సమావేశం

అక్కడ నాకు చాలా హాయిగా వుంది. మేము పడక కుర్చీల్లోకూర్చుని మాట్లాడుకుంటున్నాము. గుప్తా మొట్టమొదట కమ్‌శాప్రసాద్‌గురు హిందీ వ్యాకరణానికి నారస్యన్ అనువాదాన్ని గురించి అడిగారు. ఆ తరువాత మేము హిందీ కవిత్వాన్ని గురించి చర్చించడం ఆరంభించాము. శ్రీ గుప్తా రష్యన్ కవిత్వంపట్ల గొప్ప ఆసక్తిని వెల్లడించారు.

నా కోరికపై ఆయన తమ గేయాలను కొన్నిటిని చదివి వినిపించారు. ఈ లోపల వారి శ్రీమతి భోజనము సిద్ధంచేసి మమ్మల్ని పిలిచారు. భారతీయ సంప్రదాయంలో చాలా రుచికరమైన పదార్థాలను చేసిపెట్టారామె.

వారి ఇంటిలోగడపిన సమయాన్ని నేను ఎల్లప్పుడు జ్ఞాపకం వుంచుకుంటాను.

రెండు ప్రియమైన ఉత్తరాలు

మైథిలీశరణ్ గుప్తాను గురించి జ్ఞాపకంచేసేవి చాలా వున్నాయి. అందులో ఆయన తన స్వగ్రామమైన చిర్గామ్ నుంచి రాసిన రెండు కార్డులు పేర్కొనదగినవి. ఆయన ఎక్కువ రోజులు ఆ గ్రామంలోనే గడిపారు. మొదటి ఉత్తరంలో తాము త్వరలోనే ఢిల్లీకి వస్తామని ఆయన నాకు రాశారు.

రష్యన్ సారస్వతంపట్ల శ్రీగుప్తాకు ఎక్కువ ఆసక్తి వుండటంచేత నేను ఆయనకు హిందీలోకి అనువదింపబడిన రష్యన్‌కవుల గ్రంథాలను పంపాను. అవి మాస్కోలో ప్రచురింపబడ్డాయి. నాజాబు ఆ పుస్తకాల పార్సలుఅందిన తరువాత ఆయన నాకు రెండో ఉత్తరము రాశారు. ఆ ఉత్తరాన్ని ఇక్కడ ఉదహరిస్తాను.

"ప్రియమైన బరన్నికోవ్

మీరు వ్రాసిన జాబు, పంపిన పుస్తకాలు అందాయి. మీదేశానికి చెందిన ఇద్దరు గొప్ప రచయితల గ్రంథాలను మాజాతీయ భాషలోకి అనువదించి ప్రచురించిన ప్రతులను నాకు పంపినందుకు మీకు ఎంతో కృతజ్ఞుణ్ని.

మీరు క్షేమంగా వున్నారని తలుస్తాను. నేను ఢిల్లీకి వచ్చిన వెంటనే మిమ్ములను కలుసుకుంటాను.

భవదీయుడు

మైథిలీ శరణ్"

గుప్తా రచనలు

శ్రీ గుప్తా రచించిన గ్రంథాలలో కొన్ని నాకు జ్ఞాపకం వున్నాయి. అవి "జయద్రదవధ", "పంచవటి", "గురుకులం", "ద్వాపర", "సాకేత్", "యశోధర", "శ్రీ భారత్", "విష్ణుప్రియ", మొదలైనవి శ్రీ మైథిలీశరణ్ వ్రాసిన గ్రంథాలు 40 సంపుటాలుగా ప్రచురింపబడ్డాయి. అవికాక కొన్ని అనువాదాలుకూడావున్నాయి, భాషలోకి అనువదింపబడిన భారతీయ రచయితల గ్రంథాలు రెండు సంపుటాలు వాదగ్గర ఉన్నాయి. అందులో మొదటిది "భారతీయకవులగేయాలు" అది మాస్కోలో 1956 లో ప్రచురింపబడినది. ఆ సంపుటం శ్రీ మైథిలీ గుప్త రచనతోనే ప్రారంభమవుతుంది. వారి "భారత భారతి" మొదలయిన రచనలు అందులో చేర్చబడినాయి. రెండవ సంపుటము ఉజ్బెక్ రిపబ్లిక్ ముఖ్యపట్టణమయిన తాష్కెంట్‌లో ప్రచురింపబడింది. ఆ సంపుటం పేరు "భారతీయ కవులు". ఆ సంపుటము కూడా శ్రీ గుప్తా రచించిన 'ప్రవంద మంతా ఒకటే దేశం", "మనప్రపంచం అవిచ్ఛిన్నంగా ఉండుగాక" అనే వాటితోనే ప్రారంభమవుతుంది.

మైథిలీశరణ్ గుప్తా గేయాలతో బాగా పరిచయంఉన్న సోవియట్ పాఠకులకు భారత దేశం స్వాతంత్ర్యం పొందడానికి ఎంతో పూర్వమే ఆయన భారతీయులను స్వాతంత్ర్యం కోసము పోరాటం సాగించమని ఉద్బోధించారని తెలుసు. ఆయన తన గేయాలలో విదేశీ పరిపాలకులను తీవ్రంగా ఖండించారు. సూర్యుని గురించీ, చంద్రుని గురించీ, నీలాకాశాన్నిగురించీ, ప్రియమయిన భారత దేశాన్ని గురించీ, మానవుని గురించీ ఆయన గేయాలు వ్రాశారు. ఈ భూగోళం మీద మన్న ప్రజల దరి మధ్య స్నేహ సుహృద్భావాలు ఉండాలనీ, శాంతినెలకొల్పబడాలనీ ఆయన మనఃపూర్వకంగాకోరారు.

మైథిలీశరణ్ గుప్తాను గురించి అనేక పత్రికలు రాశాయి. ఆ సందర్భములో కొన్ని ముఖ్యమైన వాటి నిక్కడ ఉదహరిస్తాను "ఆజ్‌కల్" పత్రిక 1958 మే నెల సంచికలో "గుప్తా కావ్యధార" అనే శీర్షికతో శ్రీ గిరిజ్ భగవతీ చరణ్ వర్మ వ్రాసిన వ్యాసము, హిందీ సారస్వత చరిత్ర" అనే శీర్షికతో శ్రీ శివదాన్ సింగ్ చౌహాన్ వ్రాసిన గ్రంథము, ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆచార్యులైన శ్రీనాగేంద్ర సంపాదకత్వాన ఇటీవలే ప్రచురింపబడిన "భారతీయ సాహిత్యం" అనే గ్రంథము మొదలైనవి. ఈ చివరి రెండు గ్రంథాలూ రష్యన్ భాషలోకి అనువదింపబడ్డాయి కూడా. సోవియట్ దేశములో భారతీయ విద్యాధ్యయన వేత్తలైన ఎవ్‌గెని చెలిషేవ్, రిమ్మాబరన్నికోవా గారలు కూడా, మైథిలీశరణ్ గుప్తాను గురించిరాశారు శ్రీమతి రిమ్మాబరన్నికోవా, "గంగా నదిలో సూర్యుని ప్రతిబింబము" అనే పేరుతో రాసిన తమ గ్రంథములో, మైథిలీ శరణ్ గుప్తాను గురించిన ఒక అధ్యాయము ఉంది.

శ్రీ మైథిలీ శరణ్ గుప్తాను సంస్మరిస్తూ ఈ ఉత్తమ భారత పుత్రునిపై ఇంకా ఎక్కువ గ్రంథాలు రచింపబడతాయని ఆశిస్తున్నాను. ఎందుచేతనంటే గుప్తా రచించిన గేయాలూ, ఆయనకున్న మహోన్నత భావాలూ చిరస్మరణీయమైనవి, శాశ్వతమైనవి.

హాస్యచిత్రం:

గృహమేకాదా? స్వర్గసీమ

హలో సార్, ఎవరండి, రామ సుబ్బయ్యగారేనా? ఏంటండోయ్ అసలీమధ్య లొత్తిగా నల్లపూసై పోయారోయ్!? సాయంత్రము కోతి బజారులో కూడా కనపట్టం లేదేంటి చెప్మా!! అలాగా అత్తగారింటి కెళ్ళారా! అదృష్టవంతులు మరి. ఆఁ మరేంలేదు-అత్తగారంటే జ్ఞాపకం వచ్చింది. మొన్న మా బంధువులింటి కెళ్ళొస్తేంది. అన్నట్టు మీఆవిడ పుట్టింటి కెళ్ళిందేవిటి? అయ్యో రామా! అసలు మీకు చెప్పొచ్చి దేంటండి? ఆఁ! ఆఁ! తరువాతేం జరిగిందంటే-ఏం జరిగిందేవిటి? నామొహం! అసలు నాబోటి వాళ్ళతో ఇదేవండి గొడ! అసలు మా కనకరాజమ్మగార్ని పరిచయం చెయ్యాలిగా మరి మీకు వినండోహోయ్!

ఆమె భలే చిత్రమైన మనిషిలెండి! ఉండండి సార్! చిత్రమంటే. ఆమె చెత్తిన కొమ్ములూ, గుటా ఉంటయ్యేంటి? మీరు మరీను! ఎవరయినా ఇంట్లో వాళ్ళు మాట్లాడు కుంటుంటారా? అప్పుడేం చేస్తుందీ మధ్యలో వచ్చి-తనకు సంబంధం లేకపోయినా వరే కలగజేసుకొని, గల గలా మని, గాఁ! వాఁ! మని అరిచేస్తుంది సార్. పోనీ, ఆ గొంతయినా, వినసొంపుగా ఉంటుందా అంటే-అమ్మనాయనోయ్! రేకు డబ్బాలో రాళ్ళేసి గలగలా ఊపినట్లే! కంయ్! మంటూ! ఐనుళా, వేసుకుంటానూ- మళ్ళీ యెవరితో అనబోతఁడోయ్! ఆమె తనగొంతు లతామంగేష్కర్‌లా కోకిల కంఠం అనుకుంటుందో, ఏం ఖర్మో మరి! అయిందా, ఇక ఆమాట్లాడే దానికయి నా అర్థముంటుందా అంటే, అబ్బెబ్బే లేదండి! బాగుంటే, మనకీ బాధేలా ఎందుకూ మరి! ఆఁ! అన్నట్లు అంజాల్ వన్నమేనా! ఏదీ ఒక చిటికిట్టా వెయ్యండి! చాల్సాలు.. ఎవరన్నా ఏదన్నా విషయం మాట్లాడుతుంటారనుకోండి! అబ్బ పోండిసార్ అనుకోముంటుంటే! ఇక చూసుకోండి సార్! ఆ మనిషిని మాట్లాడనియ్యకుండా, వాడినోట్లోంచి యేమాటారానియ్యకుండా, తనుమాత్రం ఏదో ఒక మాట, గడగడా కూసి పారేస్తుంది. ఆ మాట్లాడేదాంట్లో అర్థముందా లేకపోయినా, మన కనకరాజమ్మగారికి మాత్రం, చీకూ - చింతా - ఉండకపోగా, చీమ కుట్టినంత నెప్పయినా.... ఉసుఁ! ఉండదు. ఇవాళ రైలు అందలేదంటామనుకోండి! వెంటనే భాతీ లేదా? అనేస్తుంది పుటుక్కున యిక అప్పుడు మనకోపెద్దసెప్పెన్నువ్వాలో యేడవాలో .... తెలియదు. లేకపోతే ఫలానా పోమయాజులుగారింటికి పేరంటానికి పోయివస్తున్నానమ్మా అంటే, ఏం పోమయాజులుగారి తల్లికి జ్వరమన్నుంగళవారం వోములుపట్టిస్తున్నారా? అంటుంది. కాబూ! ఇక ఆమెభావం మనకు బుర్ర పగలగొట్టుకు మలామ్ పట్టి వేసుకున్నా .... అర్థంకాదు. అందులో ఉంటేగదుటండి అర్థంకావటానికి అయ్యా! ఇట్లా, ఈ విధంగా - అర్థం, పర్థం లేకుండా అడిగి, ఇవతలివాళ్ళకు, మణంలో, పారిడన్ కావాలనిపించే, సామర్థ్యంఆమెగ్గాకపోతే, మరెవరికుంటందండి! అహా అసలు మనలో మాట .... ఏమంటారూ? ఈమెగారేం శేసిందనుకున్నారు! .... ఏం చెయ్యలేదండి! ఊరికనే అన్నా! ఈమెకీ వాళ్ళ టి పక్క పక్కేయరుగారి భార్య, కాళీకాంబగారికీ చర్చేత సాహసం. అసలువాళ్ళ స్నేహం ఒక చిన్న కాశీమజిలీకథలాంటిది. అట్లాని చెప్పుకుంటూర్లైంది!. పరే, దాన్నట్టా ఉంచండి .... ఒకరోజేమయిందిటా, కాళీకాంబగారుపాలు పోసే పనిమనిషిని, చెన్నపూస తెమ్మంటిటండి! మరి ఆదేంశేసిందనుకున్నారు. మూడు రోజుల్నుంచి దాచిదాచి ముతలో మురగబెట్టిన చెన్నపూస తెచ్చి, అహా హా! ఏం వాసనండమ్మగారూ! కమ్మటి వాసన! బంగారం అమ్మా! నోట్లో వేసుకుంటే, కరిగిపోతుంది అంటూ వాసన చూపించి తూచడము మొదలుపెట్టింది. అది చూస్తున్నంత సేపూ, అమ్మగారు బహు మంచిదిచల్లటితల్లి. అని బ్రహ్మరథం పట్టిందేమో, అసలే చెన్నపూస వాసనతో ముక్కుదూలం, తిమ్మిరెక్కిన, కాళీకాంబగారు, దాంతో పళ్ళతో కొరికినా తెలియనంత పరవశమై పోయ్యి, ఆ పాలడన్ని, ముద్దుగా ఈ ముండకాసా మంచిది. అదిట. ఇక దాంతో వాసామిరం గ! ఏం చెప్పమంటారు పాపర్! ఆ పాలముసల్లి కలహాలతిలవకారంతో, కాళీకాంబగారి మీదికి లంఘించి, ఆ చెన్నపూస చేత్తోనే బుగ్గందన్నోపూసి, వన్ను ముంజా అంటావా! నువ్వేముండవ! నీమొగుడు ముండా! మీ అత్తముడ్డ పర ముండ అటూ, కలబట్టానికి తయారయిందిట. ఇంతలో ఏమ్ జరిగిందీ! అదేనండి భగవంతుడి మాయ! అప్పుడే అత్తగారితో గదా యుద్ధము గరిటతో తెడి, చేసి, వీరావేశముతో తెమ్మటతుడుచుకుటూ, తిమటికి వచ్చిన, మనకనకరాజమ్మగారు, ఈపార్సంతా చూసిందిటండి! చూసి ఊరుకుండేదేవిటీ గబగబా కాళీకాంబగారికి మద్దతుపోయి. ఆపాలదాన్ని, కాస్తా బుగ్గలు కొరికి, ఓడించిపోరేసిందిట, ఇక ఆనాటి నుంచండి ఇద్దరికీ ప్రాణస్నేహితం. అయ్యా! ఇట్లుండగా నొక్కవాడు.. ఇంత స్నేహము కాస్తా .... ఉఫ్ న ఉల్లిపొట్టులా ఎగిరి పోయిందండి! ఆనాడు కనకరాజమ్మగారికీ కాళీకాంబగారికీ, చిన్న యుద్ధములా టివి జరిగింది. పరిమంది పోగయి ఇద్దర్నీ విడదీసేరికి తల ప్రాణముతోకొచ్చిందిట వాళ్ళకు. ఆరోజును చీ వాళ్ళిద్దరికీ మధ్యా వచ్చి గడ్డి పడేస్తే, పరిగడ్డిలా భగ్గుమండటము మొదలెట్టింది. అసలీ పానిపట్టు యుద్ధము యెందుకు వచ్చిందయ్యా. అని విచారిస్తునుగదా - పెద్ద విశేషమేమీలేదులేండి, ఒకరోజు కాళీకాంబగారి మొగుడు చింతకాయలు తెచ్చుకున్నాట్ట. ఉప్పుడ్డుకో తిందామని.ఆమె వాటిని కడిగి బుట్టలోవేసి పెట్టిందిటండి! అసలు శేషావతారం గారికి, అంటే ఆమె మొగుణ్ణండి. చింతకాయలంటే, ప్రాణం. పెళ్ళయిన కొత్తలో, అత్తగారితో మందు తింటున్నానూ-వచ్చుమండి, అనిచెప్పి. పాత చింతకాయ వచ్చాడి, నూరించుకొనేవాట్ట. ఆయనకు చింతకాయ రోజూ తిన్నా-మోజు తీరదు, ఒకరోజు చింతకాయ పప్పూ- తరువాత పచ్చడి-ఆమర్నాడు చింతకాయచారూ, ఇట్లా ఆయన ప్రతి రోజూ చింతకాయలో మునిగి తేలుతూంటారు. ఆయన చూస్తుండగా ఎవరయినా ఏమండీ, వెధవ చింతకాయ, అన్నారనుకోండి. ఇక వాళ్ళ దుంప తెంచాడన్నమాటే, మరి ఆయనకు చింతకాయంటే, అంత భయమూ-భక్తీను. అరోజే మన కనకరాజమ్మగారు స్నేహితురాల్ని చూసి పోదామని, పొద్దున్నే వచ్చిందిట వచ్చిందేం వచ్చా ఊరిక పోగూడదూ.. బుట్టలో చింతకాయ ఒకటి తిందిటండి! అక్కడే వచ్చిందసలు చిక్కు. ఆమె తిన్నదాకా ఊరుకొని, మన కాశీకాంబగారేమండీ.. మొన్న ఇన్ని అవాలు-ముష్టి అవాలు తెచ్చాంటే, ఇప్పుడు నాచింతకాయెట్టా ముట్టుకున్నావ్? బుద్ధిలేదూ, నాకాయనాకు కక్కవమ్మా!అందిట. దాంతో వాళ్ళిద్దరికీ మాటామాటా పెరిగి గాలివాన యిందటండి. అతరువాత మీకు తెలిసిన విషయమే గా.. అయ్యా! ఇదంతా ఒక వాటకం. ప్రపంచవండీమరి: మనము దీనికి ఆశ్చర్యపోతే ఎట్టామరి అన్నట్టు మర్చేపొయ్యామనుమా! ఇకమనకనకరాజమ్మగారూ- ఆమె అత్తగారూ-మాట్లాడే టప్పుడు చూడాలండీ గమ్మత్తు! అబ్బ అదిఒక రకట్టిన వాటక మేననుకోండి! అత్తగారు కొడుకుని ఏంరాయాయనా! అట్టావున్నావు? ఒంట్లో బాగోలేదా? అని అంటుందనుకోండి! ఆమె అట్లా అంటుండగానే, మన కనకరాజమ్మగారు, పెరుగన్నము తింటూ, మొగుడికంటే ముందే, ఎట్లా ఉండీ-బాగానేఉందిగా! అని దీర్ఘయిస్తుంది వంటింట్లోనించి. ఇకచూడండి సార్! ఆమెఆడగటం-ఈమె చెప్పటం, అంతేకాని, అసలువాడిని మాట్లాడనివ్వరు. ఇట్లా క్యూలో అనంతలా-గూడ్సుబండి పెట్టెల్లాగా- ఒకళ్ళ తరువాత ఒకళ్ళు ఫడామడా మాట్లాడి మధ్యవాడికి ఛాన్సులేకుండాచేసి పారేస్తారు. ఒక్కరోజు పండుగుడు ఉండయ్యాంటే కొడుకు బజారు కెళ్ళాడు అత్తాకోడళ్ళిద్దరూ తీరికగా, చావరుచుకూచుంటారు. ఆ అమ్మ అట్లా-ఈ అమ్మఇట్లా-పక్కింటి నీకారావమ్మ నీట్లుపోసుకుందేలే! అని లోకాభిరామాయణం మొదలవుతుంది. మాటల సందర్భంలో చిన్నగా బస్సుమీదికి దిగుతుంది సంభాషణ.ఇకదాంతో రేగుతుంది దుమారం, అత్త అయిదింటికి బస్సు ఉందంటే, కోడలు అయిదింటికెక్కుదిదీ! అయిదూ అయిదింటికి ఉంది.అంటుంది. ఆ అయిదు నిముషాల్లో ఏముంచుకుపోయిందనిచెప్పండి! ఇట్లావాళ్ళు ఎంతసేపు కొట్లాడుకున్నా కరుచుసున్నా-కరుకుబాల్సి వాతలు పెట్టుకున్నాసరే! ఎవరిమాటవాళ్ళదే, అమెఅయిదు.టే ఈమె వెటనేఅయిదెక్కుడ అయిదూ పదీ..అంటుంది. ఆమాటమీది నించి మట్టుకు ఎవరూ దిగిరారు. ఇద్దరూ కెక్కలు పడిపొయ్యేటట్టు ఎగిరెగిరి దుమ్మెత్తి పోసుకుటారు. చివరికి ఇద్దరికీ చాలొచ్చి, తలపట్టుకొని గోడ కానుకూచుంటారండీ, కాస్సేపు ఇంతలోనే, పుత్రరత్నముగారు సినిటిబస్సు శవహారం దిగినట్టు దిగి, ఊసురోమంటూ లోపలికేరతాడు. ఇక చూడండి వాయనా! ఇద్దరూ అమాంతం చెరోకెక్క పట్టుకొని వాడి దుంప తెంచిగంపకెత్తుతారు. పాపం అపరబ్రహ్మగారు స్పృహతప్పిపోయ్యేపరిస్థితిలో గంగగా వంటింట్లో కెక్కుతీది అమృతాంజనం డబ్బా తెచ్చుకుంటాడు. అయ్యా! ఇక ఆ సమయానికి, ఆ తుణానికి, నలుగురుళ్ళతోనూ, సాగదీసుళ్ళతోనూ, ముక్కుచీదుళ్ళతోనూ, మూతి విరుపులతోనూ కాస్త తగ్గుతుంది బాబూ! అతుపాను, కాని ఒక మాటఁడోయ్ మనం అంతటితో అయిపోయిందిలెమ్మని అనుకుంటానిశేంపిల్లేదు సుమండీ! వచ్చినవాడి మువాన కూడెయ్యటానికి మళ్ళీ మొదలు. రామ! రామ! నాకు కాళ్ళు పీక్కుపోతున్నాయి. అని అత్తగారు, హిళ్ళో నాకువళ్ళంతా ఒకచేతిమ్మర్లు. అమ్మా. ఊ! ఉఫ్! అంటుంది కోడలు కొంచెం పెద్దగా కంఠం సవరించి. ఇన్నేళ్లొచ్చాయ్ ఇంకా కొడుకులూ, కోడళ్ళూ-సుఖపెట్టేదెప్పుడు? నేను సుఖపడి చచ్చేదెప్పుడు? నా కర్మ అంతే అని ముక్కుచీదేస్తుంది అత్త. ఆ చేతినే మజ్జిగలో పెట్టి కలుపుతూ. ఈమె ఈమాట అనగానే ఇట్లో ఇతమందిఉన్నా మళ్ళీపన్లన్నీ నేనుచస్తేగాని తగలడవు. ఆయనేమో వేంచచ్చింది బతికింది పట్టుకుండా తిర్గుతున్నారు. అని కోడలు వారువాస్త్రప్రయోగం చేస్తుంది. ఇట్లా కాస్సేపు కళాకళి నృత్యం జరిగినాక ఆ మునలే ముక్కుతూనో-మూలుగుతూనో- లేచి ఆ కాస్తా పిండప్రదానం అయిందనిపిస్తుంది. మరిఅంత అన్యాయమంటండి నిశేపంలాంటి అన్నాన్ని పట్టుకుని పిండం అని పేరు పెడతారా అంటున్నారా? కాకపోతే మరేమిటండి, ఏంటిటుట? సరే దాంతో మనకెందుకులెండి! మన విషయంలోకొద్దాం. వాళ్ళ కొట్లాట ఎప్పుడయిపోతుందయ్యాంటే ఎవరు మటుకేం చెపుతారండీ వాళ్ళ మొహం! అది రోజల్లా రావణాసురుడి కాష్ఠం కాలినట్లు కాల్తుండాల్సిందే మరి. ఒకరోజేమయిం దనుకున్నారూ! అత్త బియ్యం చేసిందని తెలియక లేక తెలిసేనో కోడలు ఆ బియ్యాన్నే మళ్ళీ చేసి గుప్పెడురాళ్ళు తెప్పించిదిటండి! ఇకచూసుకో వాయనా! అత్తగారు కాస్తా అగ్గిరాముడయిపోయింది. ముసుగు కళ్ళతోడు మీదికి లాగుతూ "పరియ్యంలో రాళ్ళువొచ్చినయా" అని గర్జించిందండి బాబూ! ఇక మన కనకరాజమ్మగారేం శేసిందని అడగరేం? పైటతీసి పట్టుకొని విదిలిస్తూ హఁ!వచ్చినయ్! అని సింహనాదం చేసిందండి! ఇక అత్తగారేం చేస్తుందీ.... కోడలిమీది కోపం పట్టలేక, కోతిలా పాచివళ్లుపయట పెట్టి కిచకిచమని వెక్కిరిస్తుంది, మరికోడలుమాత్రం తక్కువ తిందిటండీ, ఊరుకోటానికి. ఆ మాత్రానికే కొంపమునిగినట్లు, పారవళ్ళతో అత్తను భయపెడుతుంది. అయ్యా! ఆదంత ప్రదర్శనాస్త్రప్రయోగంచూసి తీరాల్సిందేమరి. ఆశ్చర్యంగారం చూడలేక మనకు కళ్లు, మూసుకోకుండానే మూతలుపడతయి. ఈ రణగొణధ్వనుల కొంపకెవడయినా చుట్టము వస్తే ఇక చూడండి వాడిబాధ. వాళ్ళ పొట్లాట వింటున్నట్టు కనపడితే, కాస్తోదని మర్యాదలతగణానికి, నిద్దరోతున్నట్టు, కళ్లు మూసుకుపడుకుంటే వంటిట్లో అత్త కోడలిమీదకోపంతో కాలికొద్దీ పగల్దన్నిన బూర్లెమూకుడు రివుసచక్రాయధంలాగావచ్చి మంచం కిందపడితే, అదినెత్తినపడుంటే దొంగనిద్రా కాస్తా దీర్ఘనిద్రా అయ్యేదేగా భగవంతుడా! అనుకుంటూలేచి కూచోవాల్సివస్తుంది...

ఏమండోయ్! ఈ విషయాలన్నీ మీకు నేను చెప్పానని, ఎవరితోనన్నా అనేరుసుమా! కొంప మునుగుతుంది. మీరు అటువంటివారు కాదని నాకు తెలుసనుకోండి! అయినా ఏదో మనమంతా ఒకటి కనకచెప్పాను-ఏమనుకోకండి! జాగ్రత్తసుమా! మరినాకు కొంచెము పనుందండీ మళ్ళీ కనపడతారుగా వెళ్ళొస్తామరి. ఓ.కె.

మనిషిమాటలను అర్థం చేసుకునే యంత్రం

పంతో చిక్కులతో కూడిన సమస్యలను పరిష్కరించడంలోనూ, యితర భాషలను తర్జుమా చేయడంలోనూ, ఉత్పత్తిని కంట్రోలు చేయడంలోనూ, ఇంకా అనేక ఇతర విషయాలలోనూ ఎలెక్ట్రానిక్ కంప్యూటర్లు మానవుడికి సహాయం చేస్తున్నాయి. కానిఅతనికి ఆలోచనలో కూడా అవి తోడ్పడగలయా?

ఇలా అనడంలో నా ఉద్దేశం వైజ్ఞానిక కల్పనా సాహిత్యంలోలాగ మానవుని మనస్సును, ఉద్వేగాలను, అంతరంగిక జ్ఞానాన్ని కంట్రోలు చేసే యంత్రపుమనిషిని సృష్టించాలనికాదు. యంత్రం ఎప్పుడూ కూడ తన "యజమాని" అయిన మానవునికి "లోబడి" వుండేదేగాని వేరు కాదనే విషయము స్పష్టమే.

మానవుడు తన మానసిక సామర్థ్యాలను విస్తరింపజేసే సాధనముగా ఎలెక్ట్రానిక్ కంప్యూటరును ఉపయోగించడంలో దానికీ అతనికీ ఒక చిక్కులతో కూడిన బాంధవ్యం ఏర్పడుతోంది.

మానవుడు చేసే మానసిక కృషిలో యంత్రం నిజమైన భాగస్వామిగా వుండాలంటే. దానికి "మానవత్వం" రావాలని నేననుకుంటున్నాను. అంటే దానికి మానవునితో నిరంతరమైన, ప్రత్యక్షమైన సంబంధంవుండాలి. గణితశాస్త్ర సూత్రాలతోను, ఈ క్వేషన్‌లతోనూ కూడిన ప్రత్యేక యంత్ర సాధనాల ద్వారా కాకుండా సరాసరి మనిషి చెప్పేవాటిని అర్థంచేసుకోగలిగి వుండాలి.

ప్రస్తుతం యీ సమస్యను అనువాదక యంత్రాలనడే వాటితో పరిష్కరిస్తున్నారు. కంప్యూటరుతో "మాట్లాడేటప్పుడు" మానవుడు ఒక మధ్యంతర భాషను ఉపయోగిస్తున్నాడు. అనువాదం కావలసిన భాషాన్ని ప్రత్యేక యంత్రాల ద్వారా మన ఎలెక్ట్రానిక్ సహాయకునికి అర్థమయ్యేలాగ యంత్ర సంబంధమైన భాషలోకి అనువదిస్తున్నాడు.

ఈ పద్ధతినే అనుసరించడానికి అటంకమేమీలేదని అనిపిస్తుంది. కాని ఇక్కడవున్న సమస్య ఏమిటంటే ఎవరో కొద్దిమంది నిపుణులు మాత్రమేగాక ప్రతి మనిషి కూడ యంత్రంతో స్వేచ్ఛగా వ్యవహరించగలిగేలాగ వుండాలి. అంటే ఏ భాషలోనైనా సరే ఆ యంత్రం అర్థంచేసుకోగలిగివుండాలి మనం యంత్రానికి అందిచ్చే ఏ భాషనైనా సరే అది అవగాహన చేసుకుని అ ప్రకారం పనిచేయగలిగి వుండాలి. అలా మనం దానికి అందిచ్చే పాత్యభాగం స్పష్టంగా లేకపోతే, అందులో అర్థంకాని భాగాలను వేరుచేసి, దాన్ని గురించి కొన్ని ప్రశ్నలను అకంప్యూటరు యంత్రంవేయాలి. అప్పుడు మనం దానికి "మరో మాటల్లో" ఇచ్చే సమాధానాలను అది పద విభాగంచేసి అవగాహనచేసుకోవాలి. అప్పటికీ దానికి అర్థంకానిది ఇంకేమైనావుంటే, అది మనలను మరికొన్ని ప్రశ్నలను అడగాలి. ఆ విధంగా దానితో మాట్లాడే మనిషికీ, ఆ యంత్రానికీ సంభాషణలో ఆ వ్యక్తి తాను చెప్పదలచుకున్న దాన్ని ఇంకా స్పష్టీకరించి, అది ఆ యంత్రానికి పూర్తిగా అర్థమయ్యేలాగ చెబుతాడు. అలాంటి సంభాషణను, ఉపాధ్యాయునికీ, ఒక మొద్దు విద్యార్థికీ జరిగే సంభాషణతో పోల్చవచ్చు, కాని యంత్రంతో జరిగే సంభాషణ ఎక్కువ చిక్కులతో కూడినదై వుంటుంది. ఎలెక్ట్రానిక్ కంప్యూటరుతో మనిషి జరిపే సంభాషణ అతడా యంత్రపు సామర్థ్యానికి అలవాటు పడటమని చెప్పవచ్చు. అంటే ఆ యంత్రమూ, మనిషీ ఒకరికొకరు అలవాటుపడటం" అన్నమాట.

ఇక్కడ కొందరు ఒక అభ్యంతరం చెప్పవచ్చు. తనకు అప్పజెప్పిన పనిని, మనిషి అర్థంచేసుకునే దానికీ యంత్రం అర్థంచేసుకునేదానికీ తేడా వుంటుందని అంటారువారు. కాని, ప్రస్తుతం ఆ పని ఎలా జరుగుతుందో చూద్దాం. తను అనుకున్న కార్యక్రమంతో మనిషి మొదట యంత్రంవద్దకు వెళ్ళేటప్పుడు తన కార్యక్రమాన్ని ఆ యంత్రం పూర్తిగా నిరవేర్చగలుగుతుందని అతడు చెప్పలేడు. ఆ కార్యక్రమాన్ని సరవేర్చలేకపోతే యంత్రం పనిచేయకుండా ఆగిపోతుంది. అంటే ఆ పని ఏమిటో దానికి అర్థంకాలేదని గుర్తు. అప్పుడుయంత్రం దానిని అర్థంచేసుకునే విధంగా మనకార్యక్రమంలో మార్పులు చేయవలసిఉంటుంది. కార్యక్రమాన్ని పదవిభాగంచేసి చెప్పవలసి వుంటుంది. ఉపాధ్యాయుడు తాను చెప్పిన పాఠం విద్యార్థికి అర్థంకాకపోతే మార్చిమార్చి చెప్పినట్లే ఇక్కడ కూడా మనిషి యంత్రానికి విడమర్చి చెప్పాలన్నమాట.

కంప్యూటరు యంత్రంతో మానవునికుండే సంబంధంలో ఆ యంత్రం మరింత "తెలివితేటలు" గలదిగా ఉండటం ముఖ్యం. అది అడిగిన ప్రశ్నకే తిరిగి అడుగుతూ వుండకూడదు. మరోలా చెప్పాలంటె ఆ యంత్రానికి ఎలెక్ట్రానిక్ జ్ఞానకళ కిపుండాలి. అది మానవునితో జరిపే సంభాషణలో "ప్రతి చిన్న విషయాన్ని" గుర్తుంచుకోవాలి. కొత్తగా నేర్చుకున్న విజ్ఞానాన్నంతనీ తరువాత అడిగేపనిలో వినియోగించాలి.

ప్రాణంలేని యంత్రానికి మానవుని భాషను లోతు చదమనేది నిస్సందేహముగా అత్యంత క్లిష్టమైనపని. ఒక భాషను నేర్చుకుంటున్న విద్యార్థిలాగే ఆ యంత్రం కొన్ని సామాన్యసూత్రాలను అర్థంచేసుకుని తీరాలి. యంత్రానికీ మానవునికీ మధ్యవుండే సహకారం ఇరువురు పరస్పర తర్ఫీదు ఇచ్చుకునే క్రమ విధానం లాంటిది. విద్యార్థికి అర్థమయ్యేట్లుచేయడానికి ఉపాధ్యాయుడు మొట్టమొదట విద్యార్థి యొక్క స్థాయికిపోయి బోధించడం మొదలుపెడతాడు. అతనికి తెలిసిన మాటలతోనే చెప్పడం మొదలుపెడతాడు. విద్యార్థియొక్క భాషాజ్ఞానాన్ని పెంపొందింపజేసే క్రమంగా ఉన్నతస్థాయికి అతనిని తీసుకువస్తాడు. ఇక్కడ కూడా అంతే.

మానవుడికీ, అతనికీ తోడ్పడే ఎలెక్ట్రానిక్ యంత్రాలకుమధ్య 'మానవ' సంబంధాలు నెలకొల్పబడాలంటే ఆ యంత్రాల "భాషాజ్ఞానాన్ని" విస్తృతమొనర్చడమొక్కటే మార్గమని నాకు తోస్తుంది. మన మాటలను సూటిగా అర్థంచేసుకునే యంత్రాలు అవతరించే రోజు ఎంతోదూరంలో లేదు.

—ఆంధ్రదియోర్పోవ్

కథానిక:

పరిష్కారం

శ్రీ కె. ఎస్. కె. వెంకటేశ్వర్లు

వాయ వాయ నీవు చదువుకున్నవాడివి. సంస్కారవంతుడివి. మన సంస్కృతి సంప్రదాయం అన్నీ తెలుసుకున్న వాడివి. మరి తనివివాహంసంగతి శాస్త్రఆలోచించు. బాల్య వివాహ ఫలితమే అయి వా ఆమె వికతంతువు.." అన్నాడు తండ్రి పరంధామయ్య గారు.

"అంతా ఆలోచించాను నాన్నా! సరళ బుద్ధిమంతురాలు. వివేకవంతురాలు. కేవలం నేనామె శరీర సౌందర్యానికి ముగ్ధుడనై ఈ వివాహం తలపెట్టలేదు.ఆమెహృదయసౌందర్యాన్ని అరిపు చేసుకునే ఈ నిర్ణయానికి వచ్చాను" అన్నాడు మురళీధర్.

"అది సరే వాయవా! మరి జరిగిన ఆమె వివాహం సంగతి..?"

"అవును తెలిసీ తెలియని రోజుల్లో ఆమె మేనమామ కొడుకుతో వివాహమయింది. అది బొమ్మలపెళ్ళే అని చెప్పాలి. ఇద్దరూ పసివారే! వాళ్ళ తాతగారి అంతిమ ఘడియలలో ఆ దుర్వార్తాన్ని జీలపరచుకునేందుకు, తన కొడుకు, కొడుకునకు కూతురు, కూతురునిచ్చి వివాహం జరిపించారు అల్లరి చిల్లరగా తిరిగే ఆమె భావ వివాహమైన మరునాడే ఇంట్లోంచి పారిపోయాడు. తరువాత ఆ చూడీ తీయగా యుద్ధములో చేరాడని తెలిసింది. కొన్నాళ్ళతర్వాత యుద్ధంలోనే మరణించాడు. ఈ సంగతి తరువాత ప్రభుత్వంవారు యింటికి తెలియపరచారు. సరళకు అతని రూపురేఖలు విలాసాదులుగాని, స్పర్శగాని ఆమె స్మృతిపథంలో ఉండే తన అవకాశమేమీ లేదు. కేవలం జాతచేసిన ఆ చిన్నతప్పిదము వలన ముక్కుపచ్చలారని ఆ పిల్ల దాని జీవితము నాశనం కావలసి దేనా? భర్తగా అర్హతపొందినా వివాహమైన మర్నాడే అతను అదృశ్యుడైనాడు. ఆమెకు భర్తన్నా, పెళ్ళన్నా ఏమీటో తెలియని రోజులవి. పైగా అతడు మరణించాడు. ఈ పరిస్థితులలో ఆమె గతిఏమిటి? మనసంస్కృతి, సంప్రదాయము ఆమె భవిష్యత్తును నాశనము చేస్తాయా? చెప్పండి... సరళ యిప్పుడు యుక్తవయస్కురాలు. తన సంగతి పూర్తిగా తెలుసు. అరమరికలు లేకుండా అన్ని సంగతులూ నాతో చెప్పింది. ఆమెను వివాహము చేసుకోవటంలో ఏమీ అభ్యంతరము వుండదనే యీ ఆశీస్సుల కోసం అర్థిస్తున్నాను" ఎంతో వినయంగా తండ్రికి వికడీకరించాడు మురళీధర్.

"వాయనా నీ నిర్ణయాన్ని హర్షించేముందు మన నిత్యానంద స్వాములవారి అభిప్రాయంతీసుకోవాలి. ఆయన అంగీకరిస్తే నా కభ్యంతరము లేదు" అన్నారు పరంధామయ్య గారు.

నిత్యానందస్వామి అనుమతి లేనిదే పరంధామయ్యగారుఏపనీచేయరు.పరంధామయ్యగారికి నిత్యానందస్వామి హృషీకేశంలో కలిశారు మొదట్లో. స్వామీజీకి తెలుగు తెలియడం వలన, హృషీకేశ్‌లో పరంధామయ్య గారికి స్వాములవారితో సాన్నిహిత్యం కాగా పెరిగింది. పరంధామయ్యగారి కోరిక మీదనే స్వామీజీ, పరంధామయ్యగారి పూర్వాశ్రమం ఏర్పరచుకొని నివసిస్తున్నారు. స్వామీజీ వయస్సులోచిన్నవారే అయినా అసమాన్య ప్రతిభావంతులు అఘటనా ఘటనా సమర్థులు, వాక్సుద్ధిగల మహానుభావులని పరంధామయ్యగారి నమ్మకం. అందుకే కుమారుని,స్వామీజీ అనుజ్ఞ పొందుతున్నారు.

మురళీధర్, సరళ ఉస్మానియా విశ్వవిద్యాలయములో, యం.ఏ. క్లాస్ మీట్సు బి.ఏ. నుండి ఇద్దరూకలిసే చదువుకున్నారు. సరళకు ప్రస్తుతము బంధువు లెవ్వరూలేరు అందుకనే పెద్దలు సంపాదించిన ఆస్తితో హైదరాబాదు చేరి, స్వయముగా చదువుకుంటున్నది. ఇతరులపై ఆధారపడకుండా! ఆమె సౌందర్య రూపురేఖా విలాసాదులు, తెలివి తేటలు, ముఖర్జీకు ఆకర్షించాయి. వారి స్నేహము ప్రణయంగా మారి, పరిణయానికి తన కోరికను వెల్లడించాడు. ఆమె చిన్నతనములో జరిగిన తన గత చరిత్రను నిర్భయంగా చెప్పింది. తన బావ తాను చిన్నప్పుడు ఆడుకునేవారని, అటల సమయములో బావకు కోపము వచ్చి మోహముమీద కర్రతో కొట్టాడని, ఆ మచ్చే ఇది అని మోహంమీద ఉన్నమచ్చను చూపింది. ఈమచ్చ ఒక్కటేబావ తన జీవితంలో ఏర్పరచినది. తాను కూడా బావ భాతిపై గాయముచేసి మచ్చను ఏర్పరచానని, అది చిన్నతనము రోజులని, అాతకుతప్ప బావకు తనకు వేరే సంబంధము ఏర్పడలేదని చెప్పింది సరళ. మురళీధర్ అంతాఅర్థముచేసుకున్నాడు

"మీబావ నీ జీవితములో ఒకమచ్చ నేర్పరచాడు. ఆమచ్చపై నేను సంస్కారపు పూత పూసి, జాజివన రాణిగా నా ఇంటి దీపముగా నిన్ను తీసుకొని నీ జీవితములో క్రొత్త వెలుగు వెలిగిస్తాను" అన్నాడు. సరళ నవ్వుతూ అంది. "నేను మీ ఇంటి దీపం అయితే మరలా నా జీవితములో మీరు క్రొత్త వెలుగు వెలిగిస్తారా?"

"అంటే మనము ఒకరి కొకరము పరస్పరము మన జీవితాలలో క్రొత్త వెలుగులను నిరతిమ్ముకోవాలి" అన్నాడు మురళీధర్.

"ఒక్కమాట సరళా! నీజీవితంలో అప్పుడు మీ బావస్థానం ఏమిటి?" అన్నాడు.మళ్ళీఅన్నాడు "ఇలాఅడిగానని అనుకోకు, స్వామీజీ ఈ ప్రశ్ననే అడగవచ్చు. అదుకొరకు అడిగాను".

మురళియింట్లో అన్ని విషయాలకు స్వామీజీ అనుజ్ఞకావాలనికానిదివరకే విన్నది. అందుకే నవ్వుతూ చెప్పింది" ఏముంది, బావామరదళ్ళ బాంధవ్యమే జీవితం, ప్రేమ, పెళ్ళి వీటి అర్థాలు తెలియనిరోజులవి. కేవలం ఆపెళ్ళిఎలా జరిగిందో మీకిదివరకే చెప్పానుగదా!" అంది సరళ "మీబావ మరణించినపుడు నీలోని భావాలు తెలుపుతావా!" అన్నాడు. "ఒక ఆత్మబంధువు మరణించినపుడు కలిగే దుఃఖమే కలిగింది. అంతే? మాంగల్య ధారణవలన కలిగిన సంతోషమూ లేదు; మాంగల్య విసర్జనా కార్యక్రమంలో కలిగిన దుఃఖమూలేదు రెంటి విలువలూ తెలియనిరోజులలోనే జరిగాయి. బావనుభర్తగానేనెప్పుడూ భావించలేదు. బావకూ ఆవుద్దేశ్యము లేదనుకుంటాను. అయినా ఒకరి నొకరు అర్థం చేసుకునే అవకాశమేది.' ఆ 'పెళ్ళి' లాంటిది అయిన మరునాడే బావ అదృశ్యుడైనాడు." అందిసరళ.

"సరళా అన్నీ తెలుసుకున్నాను. నిన్ను వివాహం చేసుకోవాటానికి మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నదా?"

"ఆఁ...ఆమెనే అడగండి" అన్నాడు

"అడుగుతాను...యిప్పుడు కాదు సాయంత్రం. సరళతో సాయంత్రము విడిగా మాట్లాడి నా ఉద్దేశ్యం తెలుపుతాను. రేపు ఉదయము మీరిద్దరూ ఆశ్రమానికి రండి" అన్నారు.

"చిత్తం...,సాయంత్రం సరళ ఆశ్రమానికి వస్తుంది. అప్పుడు తమరు మాట్లాడవచ్చు. శెలవు..."అన్నాడు.

"మంచిది" అన్నారు నిత్యానంద స్వామి. ఇద్దరూనమస్కరించివెళ్ళారు. ఈ వివాహ సమస్యనెలా పరిష్కరించాలి? ఈ ఆలోచనలే స్వామీజీ మనోక్షేత్రంలో విలిన్నలోతాల స్వైరవిహారము చేశాయి. ఏదేమైనా సరళపై ఎన్నో ఆశలు పెంచుకొన్న మురళికి, ముఖర్జీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న సరళకు అశాభంగం కలుగచేయరాదు అనుకున్నారు స్వామీజీ.

3

సాయంత్రమైంది. సరళకట్టుచీరెతో చక్కగా ముస్తాబై తలనిండా మల్లెలు నింపుకొని ఆశ్రమానికి వచ్చింది. ఆమె హృదిలో మురళీధర్ పైగల భావాలన్నీ ఆమె తలలో అలంకరించుకున్న మల్లెపూలలో ప్రతిబింబ

సెంట్రల్ రైల్వేలో విద్యుత్ రైళ్ళ ప్రాధాన్యం

పరిచయం

విద్యుత్ రైళ్ళ సర్వీసు ప్రారంభించి పడుపుటచే అనేక సౌకర్యములుకలుగుచున్నందున అనతికాలంలో ప్రపంచమంతటా యీ రైళ్ళ ప్రవేశపెట్టుటకు త్వరితకృషి చేయుచున్నారు. సబర్బన్ రవాణాతి వేగవంతముగాను, లాభదాయకంగాను, పొగవల్లకలిగే బాధా నివారణకై విద్యుత్ రైళ్ల నిర్వహణ తప్పనిసరైనది.

40 సంవత్సరాల సర్వీసు

ఈ విద్యుత్ రైళ్లు 1925 ఫిబ్రవరి 3వ తేదీన అప్పటి, జి.ఐ.పి. రైల్వేలోని బొంబాయిలో ప్రథమంగా ప్రవేశపెట్టబడింది. తర్వాత వెంటనే 1928లో అప్పటి బొంబాయి, బరోడా మరియు సెంట్రల్ ఇండియా రైల్వేలో ప్రవేశపెట్టబడి ది. ఈ పద్ధతి 1500 వి.డి.సి. సెంట్రల్‌లో 681 మరియు వెస్ట్రన్ రైల్వేలలో 484 సబర్బన్ రైళ్ళ ద్వారా ప్రతిరోజు 17.5లక్షలసబర్బన్ ప్రయాణికుల తీసుకొని పోవుచున్నది. మహానగరమైన బొంబాయి జీవితంలో యీరైళ్ళ ప్రవేశపెట్టిన రహదులో ప్రజల ఇక్కట్లు వర్ణనాతీతముగా వుండెడివి. అత్యంత వేగముగా వెళ్ళే యీరైళ్ళ సర్వీసుల హెచ్చింపునకు అవకాశం గలదు.

శ్రీజె.డి.మల్‌హోత్రా
చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్
(కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే

ముఖ్యంగా రద్దీ సమయములలో సెంట్రల్ రైల్వేలో ప్రతి మూడు నిమిషాలకు ఒక రైలు వుండును ఈ సర్వీసును అతి చౌక రవాణా చేయుచు సబర్బన్ ప్రయాణికులకు అనేక సౌకర్యాల నిస్తున్నది. సబర్బన్ మార్గాలలో విద్యుదీకరణ జరిగినప్పటినుండి బొంబాయి నగరంలో జనాభా అభివృద్ధి చెందింది. బొంబాయి చుట్టూ ఉన్న పట్టణములు విద్యుత్ రైళ్ళ ప్రవేశపెట్టిన తర్వాతనే అత్యంత ప్రాధాన్యతకు వచ్చినవి.

1925-26లోవిద్యుత్‌రైళ్ళు మొదట ప్రారంభించ బడింది. సెంట్రల్ రయిల్వేలో సంవత్సరానికి 26 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణం చేయుచున్నారు. క్రమంగా 1939-64వరకు మమారు 296 మిలియన్ ప్రయాణికుల వరకు పెరిగింది.

ప్రారంభించిన తొద్ది సంవత్సరములలోనే సెంట్రల్ రైల్వే హార్బర్ బ్రాంచి మరియు బొంబాయినుండి కుర్లాకు మెయిన్ సబర్బన్ విద్యుత్ రైళ్ళు ప్రవేశపెట్టబడినవి. 1929లో కళ్యాణ్‌వరకు విస్తరించ బడింది. 1930లో కళ్యాణ్ నుండి పూనా మరియు ఇగత్‌పురికి విస్తరించ బడింది.

ఘాట్ సెక్షన్స్

కాయవ్యంలో ఇగత్‌పురి అగ్నేయంలో పూనావరకు మార్గములను మెయిన్ లైనుకు విడివిడిగా విద్యుత్ రైళ్ళు ఏర్పాటుచేసిన కారణములు తుల్, భోర్‌ఘాట్సు గనులవలు మార్గములు వేయుటకు వీలయిన విధానం, రైళ్ళు వేగంగా వెళ్లుటకు అపాయకరమైన బాటల్ నెక్స్ అనే రం ఘాట్ శాఖలలోవున్నవి. స్టీమ్‌చే పడ పుటకు కూడా అత్యధిక ఖర్చుగానే రూఢి అయినది. ప్యాసింజర్ రైళ్ళకు ప్రత్యేక ఘాట్ ఇంజన్‌లు గలవు. గుడ్స్ రైళ్ళను రవాణాకు పూర్వం రెండుభాగములుగా విభజించ బడుచున్నవి.

బొంబాయి, పూనా నగరముల మధ్య ప్రయాణికుల రద్దీ అనేకంగా ఉండును. సంవత్సరమంతా వినోదములు, ఆకర్షణీయ ఆరోగ్య కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నగరము లోభించుచుండును.

రవాణాసర్వీసుల పురోభివృద్ధివలనే శాఖ అభివృద్ధికి అర్జనామార్గంగా కూడా ప్రయాణికుల సర్వీసుద్వారా పొందవచ్చును. బొంబాయి, పూనా మధ్య విద్యుత్ రైళ్ళ ప్రవేశానికి ఇదిమరో విదర్శనము. రైల్వే ఉన్నత ఘాట్స్ పూర్తిచేయకపూర్వం బొంబాయి-పూనాల మధ్య లోగిలు, బస్సుద్వారా 24 గంటల ప్రయాణం చేయవలసివచ్చుచుండెడిది. 1868లో రివర్సింగ్ స్టేషన్‌తోసహా 26 కిలోమీటర్ల ఘాట్ సెక్షన్‌పై రైల్వే మార్గములు పూర్తిచేసిన తరువాత అట్టి ప్రయాణ సమయం మామూలు రైళ్ళకు 6 గంటలు, మెయిల్ రైళ్ళకు 8 3/4 గంటలు పట్టుచుండెను. పూర్తిగా విద్యుద్దీకరణచేసి, ఘాట్ రివర్సింగ్ స్టేషన్‌కు కొంతభాగం చేసిన తర్వాత ప్రయాణసమయం 3 గంటలకుతగ్గింది. ఈ సమయంలో "దక్కన్ క్వీన్" అనే నూతన రైలు 1930 జూన్ తేదీ నుండి ప్రవేశపెట్టబడింది.

అధునాతన అభివృద్ధి పనులు

రెండు దశాబ్దముల తర్వాత రెండవ ప్రపంచయుద్ధంవచ్చి అత్యవసర పరిస్థితులు కలిగినందున విద్యుత్ రైళ్ళ పురోభివృద్ధి త్వరితంగా జరిగినది. ఈ మధ్యకాలంలో 1958లో ఈ సబర్బన్ రైల్వేలో 3000 డి.సి. వోల్టు విద్యుదీకరణపని పూర్తి చేయనైనది. ఫ్రాన్స్‌లో ముఖ్యంగా గమనించ వలసిన కొన్ని ఇండియన్ రైల్వేలలో 50 సైకిల్స్ సింగల్ ఫేస్ ఎ.సి. 25. కిలోవాట్స్ప్రాంతము విద్యుద్దీకరణ ఏర్పాట్లు చేయబడినవి. ఇదేవద్ధతులలో ఈస్ట్రన్ సౌత్‌ఈస్ట్రన్ రైల్వేలలోని అనేక స్థలాలలో విద్యుత్ రైళ్ల ఏర్పాట్లు జరిగి మరియు నార్తరన్, సదరన్, సెంట్రల్ రైల్వేలో కూడా చేయుటకు అంగీకరించబడియున్నది. గత నలుబది సంవత్సరాలనుండి విద్యుత్ రైళ్ళ ప్రవేశపెట్టినప్పటి నుండి 888 రూట్ కి.మీ లేక 1225 ట్రాక్ కి.మీ.సి.లో 1500వోల్టులేకడి.సి.8000 వోల్టులో 407 ట్రాక్ కి.లో మీటర్ మరియు ఎ.సి.25 కి.లో వాల్టులో 3129 కి.లో మీటర్స్‌లేక 1848కి.లో మీ. రూట్‌లో కూడా ఏర్పరచ బడియున్నది.

సెంట్రల్ రైల్వే

ఇగట్‌పురి-భూసావల్ శాఖలో విద్యుదీకరణ పని, 308 కి.లోమీటర్ల మార్గంలో ఎ.సి. పద్ధతిన 25 కి.లోవాట్స్ పని తీసుకోబడింది. బొంబాయిలో హెడ్ క్వార్టర్స్‌లో చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)ఇంచార్జీలో ప్రత్యేక శాఖ ఏర్పాటైనది. కంట్రాక్టర్లచే ప్రత్యేకంపని పర్యవేక్షణ పనులు నిర్వహణకై ఇగత్‌పురి-భూసావల్ మధ్య వివిధస్టేషన్లలో ఫీల్డుఆఫీసులు ఏర్పాటైనవి.

1964 నవంబర్ మాసంలో కంట్రాక్టర్లు తమ స్వకీయం పని ప్రారంభించిరి. పూర్తి విద్యుదీకరణ పనికి అంచనా ఖరీదు 18కోట్లు పని 1966 మార్చికి ఒకటి,1966 డిశంబరు నాటికి రెండు ఆఫీసులపని పూర్తిచేయవలెను చతుర్థ ప్రణాళికా కాలంలో సెంట్రల్ రైల్వేలో ఇటార్సివరకు తదుపరివిద్యుదీకరణ పూర్తిచేయ వచ్చును.

లాభములు

ఇగట్‌పురి-భూసావల్ శాఖలో విద్యుదీకరణ పూర్తి అయిన తర్వాత ప్రస్తుతంవున్న 82 రైళ్ళనుండి 88 రైళ్ళవరకు అభివృద్ధి జరుగును.ఇగత్‌పురి నందగాం శాఖలో 84నుండి 42 వరకు నందగాం భూసావల్ స్టేషన్‌లో 7రైళ్లకు అభివృద్ధి జరుగును. ఇగట్‌పురి భూసావల్ మార్గములో గుడ్స్ ట్రయిన్ ట్రయిలింగ్‌లోడ్ 1478టన్నులనుండిఅభివృద్ధి నందుగాం నుండి పింపాల్గేడుకు 2022 టన్నుల అభివృద్ధి జరుగుతుంది. అదేవిధంగా భూసావల్ నుండి ఇగట్‌పురి వరకు, చాలిస్‌గాం మధ్య బ్యాంకింగ్‌తో ప్రస్తుతంవున్న 1757 టన్నులనుండి బ్యాంకింగ్‌కు పనికి అవసరం లేకుండా 2851 టన్నులనుండి అభివృద్ధి జరుగును భూసావల్-ఇగట్‌పురి మధ్య రైలుబట్టి ప్రయాణ సమయము నుండి 8గంటలు పంజాబు మెయిల్‌కు ప్రస్తుతము 46గం. 20నిమిషములను గం. 26 నిమిషములకు తగ్గించ బడును.

—

(8 వ పేజీ తరువాయి)

లతో నిర్మించబడినవి కావున ఈ క్రింది విధముగా క్రొత్త గర్డర్‌లు వేయబడినవి.

క్రొత్త గర్డరులు వేయు కార్యక్రమము కొనసాగుచున్న కాలములో రైళ్ళ రాకపోకలకయి కాత్కాలిక సర్వీసు స్పాను ఉపయోగించబడును. ప్రతిపాతస్పాను తీసివేయ బడునపుడు దానిస్థానే కొయ్య స్తంభాలపై ఆధారింపబడిన కాత్కాలిక సర్వీసు స్పాను ఉపయోగించ బడును. ప్రథమంలో నెలకొక్క క్రొత్త స్పానులో మాత్రమే గర్డరులు వేయబడుచుండెడివి. కాని ఇప్పుడు నెలకు రెండు స్పానులలో క్రొత్తగర్డరులు వేయబడుచున్నవి. ఇది ఇంతకు క్రితము సంపాదించిన అనుభవము వలనను, సిబ్బంది యొక్క కార్య నిపుణత, దీక్షవలనను సాధ్యమగుచున్నది. మొత్తం4558మంది పనివారిలో 147 మంది నైపుణ్యముగలవారు, 108 మంది కొద్ది నైపుణ్యముగలవారు, 2.6 మంది సాధారణ కార్మికులు కలరు. దీనిలో 60మంది కాంక్రీటు తయారు చేయు వారు. 35 మంది వంతెనను కావలా కాసేవారు. వీరికి ప్రతి దినము మొత్తము రూ. 1,800 వేతనాల రూపమున ఇవ్వబడుచున్నవి. 800 రూపాయల వస్తువులు ఇక్కడ వీరు స్వంత ఉపయోగాలకై వాడుచున్నారు. బేత్వా వంతెన పూర్తిగా పునర్నిర్మించ బడడానికి రూ. 51.10 లక్షలు ఖర్చవగలవు.

—(మా సినిమా ప్రతినిధి)—

చిత్రాలపరమార్థం: అబ్బాస్ దృక్పథం

చలన చిత్రరంగం పరిశ్రమ క్రిందికివస్తుందా, కళాశ్రమ క్రిందికి వస్తుందా లేదా కేవలం వ్యాపారంగానే భావించాల్సివస్తుందా అని గట్టిగా ఏదీ తేల్చుకోలేని మిశ్రమపరిశ్రమగా ఉంటున్న చలన చిత్రరంగం గురించి ప్రగతిశీల దర్శకనిర్మాత, రచయిత శ్రీ కె.ఏ. అబ్బాస్ తన దృక్పథాన్ని వివరిస్తూ "ఇది పరిశ్రమ కాదు" అన్నారు.

క్రిందటి వారంలో దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి రజతోత్సవాలు జరిగినప్పుడు చలన చిత్ర రంగాన్ని గురించి ఒక విద్వద్గోష్ఠి జరిగింది. ఈ గోష్ఠి 12 గంటలపాటు సాగింది. దీనికి శ్రీ అబ్బాస్ అధ్యక్షత వహించారు. "పరిశ్రమ ప్రజల్ని నవ్వించలేదు, ఏడిపించలేదు, భావోద్వేగాన్ని కల్పించలేదు. పరిశ్రమ కేవలం హృదయంతో సంబంధించని ఒక ఉత్పాదకవ్యవస్థ. కాని చలనచిత్రరంగం అలాంటిదికాదు ఇందులో జీవనోపాధికి సంబంధించిన అనేకవిభాగాలున్నప్పటికీ ఈరంగంలో ఉత్పత్తిఅయ్యే 'సామగ్రి'కి హృదయం ఉంటుంది. అందుకని దీన్ని కేవలము పరిశ్రమగా పరిగణించే వీలులేదు" అని ఆయన అన్నారు.

సినిమాలు ఈనాడు ఎక్కువగా "దుర్వినోదాన్ని" ఇస్తున్నాయని శ్రీ అబ్బాస్ అంగీకరించారు. సినిమా కూడా ఒక మత్తుపదార్థం వంటిదే. మంచిఫిలింలుకూగాని, చెడ్డఫిలింలుకూగాని ప్రజలు వ్యసనపరులవుతారు. ఇక సినిమాల్లో చూపించేది ఏది అసత్యం, ఎంతవరకు అసత్యం అని వాదోపవాదాలు కద్దు. సినిమాలకు ప్రజలపై గల అద్భుత ప్రభావం దృష్ట్యా సమాజశ్రేయస్సు పరిధుల్ని దాటిపోయి కనిపించే ప్రదృశ్యమైనా అసత్యమని పరిగణించుకోవచ్చు. చలనచిత్ర నిర్మాత లక్ష్యం ఒక్కటే-సత్యం, శివం, సుందరం అని శ్రీ అబ్బాస్ తన దృక్పథాన్ని వివరించారు.

ఈ గోష్ఠిలో శ్రీయుతులు సి. దాస్‌గుప్త, సతీశ్ బహదూర్, ఎం. పర్కార్, మృణాల్ సేన్, శాంతి ప్రసాద్ చౌదరి, కె. సుబ్రహ్మణ్యం, డి. జయశాంతన్, ఎం.వి.కృష్ణస్వామి, కె.కృష్ణస్వామి, టి.ఎన్.రామచంద్రన్, కవిశాస్త్రార్, రాజమ్మాళ్, అమ్ము స్వామినాథన్‌లు పాల్గొన్నారు.

రజతోత్సవాలకు అధ్యక్షత వహించిన మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్, ప్రారంభోత్సవం జరిపిన ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం సామాన్య ప్రజానీకం మేలుకోళ్లు మనస్సులో ఉంచుకొని ప్రయోజనాత్మక లక్ష్యాలతో కూడా చిత్రాలు తీయవలసిన అవసరాన్ని ఉద్బోధించారు. వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి స్వాగతోపన్యాసం ఇచ్చారు. దిలీప్‌కుమార్ సావనీర్ ఆవిష్కరించారు.

ఆగస్టునాటికి శ్రీసారథీస్టుడియోస్ విస్తరణ

హైదరాబాదు శ్రీసారథీస్టుడియోస్ విస్తరణ కార్యక్రమం వచ్చే నెలలో ప్రారంభమై ఆగస్టునాటికి పూర్తిఅవుతుందని తెలుస్తున్నది. ఇప్పుడు స్టుడియోస్‌లో మూడు ఫ్లోర్లు ఉన్నప్పటికి శబ్దగ్రహణ విభాగం, కెమెరా, లైట్లు మున్నగునవన్నీ ఒక సమయంలో ఒకే చిత్ర నిర్మాణానికి వీలుగాఉన్నాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చలనచిత్ర సహాయతా పథకంక్రింద స్టుడియోస్‌కు ఇస్తున్న 2 న్నర లక్షల రూపాయల ధనంతో విస్తరణ కార్యక్రమం తక్షణం చేపట్టబడుతుంది. మరో ఫ్లోరు నిర్మిస్తారు. మరో మువీకెమెరా, లైటింగ్ పరికరాలు, ఇంకొక శబ్దగ్రహణ విభాగం ఏర్పాటుచేస్తారు ప్రస్తుతం ఉన్న లేబరేటరీ కూడా విస్తరించబడుతుంది. ఈ రెండో యూనిట్ స్థిరపరిచి ఆగస్టు నాటికి సిద్ధంచేస్తారు. అప్పుడు శ్రీసారథీస్‌లో ఏకకాలంలో రెండుచిత్రాల నిర్మాణం జరిగే అవకాశాలేర్పడు తాయి.

సదరన్ మువీటోన్ ప్రగతి

హైదరాబాదులోని జహాన్నుమా ప్రాంతములో సదరన్ మువీటోన్ స్టుడియో నిర్మాణం కూడా వేగంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. నాలుగు ఫ్లోర్లు నిర్మించబడుతున్నాయి. ఫ్లోర్ల నిర్మాణం వచ్చే నెలలో పూర్తికావచ్చునని, చిత్ర నిర్మాణానికి అవసరమయ్యే ఎక్విప్‌మెంటు అంతా తరలించబడి ఫ్లోర్లు జూన్ లేదా జులైనాటికి ఉపయోగానికి సిద్ధంకావచ్చునని తెలుస్తున్నది కూడా. ఈ స్టుడియోస్‌కు విశాలమైన జహాన్నుమా భవనావరణలో పదాధికారి ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపనోత్సవం జరిపిఉన్నారు.

'థియేటర్ కార్పొరేషన్'

మనదేశంలో థియేటర్ల కొరతఉన్న విషయం పరిశ్రమలోని అందరికీ అనుభవైకవేద్యమే. పలానా చిత్రము ఎప్పుడు వస్తుంది, ఇంకా ఎందుకు విడుదల కాలేదు అనుకొనే ప్రేక్షకులకు అనేక చిత్రాల విడుదలకు థియేటర్లు ఖాళీ లేకపోవడం కూడా ఒక సమస్య అని తెలియకపోవచ్చు. ఈ థియేటర్ల కొరత తీర్చడానికి ఉద్దేశిస్తూ ఫిలింఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యాన మరో "థియేటర్ కార్పొరేషన్" ఏర్పాటు కాను న్నట్లు తెలుస్తున్నది. ఈ కార్పొరేషన్ థియేటర్లు నిర్మించడానికి, సంపాదించడానికి తోడ్పడుతుంది. ఈ కార్పొరేషన్ 55 పేర్లు కానుంచుకొని 45 పేర్లు పరిశీలకు కేటాయించి థియేటర్ల అభివృద్ధికి తోడ్పడాలని ఉద్దేశించ బడుతున్నట్లు తెలియవస్తున్నది.

కూచిపూడి కళాక్షేత్రం

నగరంలో నృత్య శిక్షణ సంస్థ "కూచిపూడి కళాక్షేత్రాన్ని" నాట్యాచార్య శ్రీ వేదాంతం జగన్నాథశర్మ ఉగాదినాటి ఉదయం. వేదోక్త విధిని పూజాదికాలు నిర్వహించి ప్రారంభించారు. బర్కత్‌పురాలో ఈకళాక్షేత్రం ఏర్పాటైంది. నాడు కుమారి అళలేశ్వరి, కుమారి శాంతి వేదాంతము పూజలు జరిపారు. అనంతరము శ్రీ శర్మ తమ విద్యార్థినులచేత నృత్యములు చేయించినారు. కూచిపూడి కళాక్షేత్ర కార్యదర్శి శ్రీ వి. వి. వి. ఆర్.ప్రసాద్ అతిథులను ఆహ్వానించారు.

కురుక్షేత్ర చిత్రీకరణ

విజయ - వాహిని స్టుడియోస్‌లోని కలర్ ఫ్లోర్ అశాతమధ్య రాజ్యలక్ష్మీవారి 'వీరాభిమన్యు' చిత్రనిర్మాణానికిఅక్రమించుకోఉండింది.ఈఫ్లోర్‌లో ఒక ఉద్యానవనం సెట్టు, యుద్ధరంగం సెట్టు వేశారు. ఉద్యానవనంలో ఉత్తరను తొలిసారిగా అభిమన్యుడు కలిసినప్పుడు ఒకపాటను పాంచన, శోభన్ బాబులతో (రచన ఆరుద్ర) చిత్రీకరించారు. యుద్ధరంగం సెట్ మీద అర్జునునికి శ్రీకృష్ణుడు గీతోపదేశంచేసేదృశ్యము, రథాలు గుర్రాలు ఏనుగులు యుద్ధరంగంలో విహరించేదృశ్యాలు తీశారు. ఈ దృశ్యాల చిత్రీకరణకై కెమెరాలను ఒక చారుమీద స్థిరపరిచి ఎత్తుగాఉంచి షాట్లుతీశారు. ఈదృశ్యాల చిత్రీకరణకు దర్శకుడు శ్రీ మధుసూదనరావు అన్నీ అధునాతనవిధానాలనూవినియోగిస్తున్నారు. శ్రీకృష్ణుని విశ్వస్వరూపప్రదర్శనమాత్రంరంగుల్లో తీస్తారు. రచన సమకూరాలి. నిర్మాతలు సుందర్లాల్ నహాతా, డోండీ, నటీనటవర్గం: ఎన్.టి. రామారావు, శోభన్ బాబు, శాంతారావు, రాజనాల, ధూళిపాళ, నెల్లూరు కాంతారావు, దండమూడి రాజగోపాలరావు, కె.వి. ఎస్. శర్మ, రాణి కొండలరావు, పద్మనాభం, వేమూరిరామయ్య, వి. నాగరాజరావు, సుజాత, మాలతి గీతాంజలి, ఎస్. వరలక్ష్మి. టి. వరలక్ష్మి రచన సంగీతం మహాదేవన్.

హరిశ్చంద్ర

విజయవారి పెస్టేజ్ చిత్రం 'హరిశ్చంద్ర' రికార్డింగ్ పూర్తిఅవుతున్నది ఇందులో పెండ్యాల కాణీలు ప్రత్యేకాకర్షణ అంటున్నారు. దర్శకుడు శ్రీ కె.వి. రెడ్డి. ఎన్.టి. రామారావు, ఎస్. వరలక్ష్మి, ముక్కామల, రమణారెడ్డి, రాజనాల, మున్నగు వారు నటించిన ఈచిత్రం ఈ నెలలోనే విడుదల కాబోతున్నది.

తమిళంలో 'యాదే'

అజంతా నిర్మాత సునీల్ దత్, నర్గీస్ కథతో తన దర్శకత్వాన శ్రీ పాతగాని పాటలుగాని నృత్యాలు గాని లేకుండా ఒకే పురుషపాత్రతో నిర్మించిన ప్రయోగాత్మక చిత్రము "యాదేన్" ఇప్పుడు తమిళములో నిర్మాణం కాబోతున్నది. ఏ. భీంసింగ్ దీన్ని తమిళంలో తీస్తారు. ఆయనే దర్శకత్వం వహిస్తారు. పేపర్ వర్క్స్ ప్రారంభమైంది. సునీల్ దత్ నిర్వహించిన పాత్రను తమిళంలో శివాజీ గణేశన్ పోషిస్తారట.

స్నిప్పెట్లు....

శ్రీమతి సులోచనారాణి కథఆధారముగా ప్రసాద్ ఆర్టు ప్రొడక్షన్స్ వారు తయారుచేస్తున్న జాజాచిత్రం ఏప్రిల్ నెలాఖరు వారములోఉన్న షెడ్యూలులో పూర్తికావచ్చునని తెలుస్తున్నది. ఈ షెడ్యూలు శ్రీ పారథీస్ లో ఏప్రిల్ 25 నుండి నెలాఖరు వరకూ ఉంటుంది.

× × +

జగపతివారి "అంతస్తులు"కు సుదీర్ఘమైన షెడ్యూలు నిన్నటినుండి ప్రారంభమైంది. ఈ షెడ్యూలు ఏప్రిలు 28 వరకూ సాగుతుంది. దీని తో చిత్రం దాదాపు పూర్తిఅవుతుంది.

× × ×

శ్రీ ఎల్. వి. ప్రసాద్ నిర్మిస్తున్న నూతన తెలుగు చిత్రములో పరిచయము చేయబడుతున్న కొత్త నాయకపాత్రధారి శ్రీ కె. వాగేశ్వరరావుతెరపేరును 'రవిచందర్' అని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

× × +

మునపటి నెప్యూన్ స్టూడియోను సత్యాస్టుడియోస్‌గామార్చి నిర్వహిస్తున్న తమిళనాడు శ్రీ ఎం.జి. రామచంద్రన్ కన్నడచిత్రంకు ప్రోత్సాహం కల్పించేనిమిత్తం తన స్టుడియోలోతీసే కన్నడచిత్రాలకుగాను ప్రతిశాల్ షీటుకు ఛార్జీలో 50 శాతం రియాయతీ ఇవ్వనిర్ణయించారు.

× × +

చెకోస్లోవాకియాలోని గొట్వాల్డ్ వ్‌లో అంతర్జాతీయ బాలల యువజన చలనచిత్రోత్సవం ఈనెలలో జరుగనున్నది. ఈ ఉత్సవం రెండుభాగాలుగా విభజించబడింది. ఒకటి ఫీచర్ చిత్రాలు, రెండవది కార్టూన్‌లు. ఉత్సవంలోని బహుమతిన్లేఖ్యసంఘములో విదేశీ ప్రతినిధులు అధికసంఖ్యాకులుగా వుంటారు. ఈ ఉత్సవంలో భాగంగా, "చలనచిత్రాలు, యువజనులు" అనే విషయమై ఒక అంతర్జాతీయ గోష్ఠి కూడా జరుగుతుంది. 20 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న చెకోస్లోవాక్ సినిమా పరిశ్రమ 1945 ఆగస్టు 11 న జాతీయం చేయబడింది.

+ × ×

శాస్త్రీయ ఫొటోగ్రఫీ, సినిమటోగ్రఫీలను ఇతోధికంగా ఉపయోగించుకునే పద్ధతులను పరిశోధించేందుకు ఇంగ్లండులో ఒక కేంద్రాన్ని నెలకొల్పే మూతనాలు జరుగుతున్నవి. ఈ కేంద్రం సైన్సులో ఫిలిమ్ ఉపయోగాలను గురించి పరిశోధనలు చేస్తుంది నిధ్యాబోధనలో ఫిలిం ప్రయోజనాలను గురించి లండన్‌లోని నేషనల్ విజుయల్ ఎయిడ్స్ సెంటర్‌లో ఇప్పటికే పరిశోధనలు జరుగుతున్నవి.

రైనా దురాక్రమణను, భారతీయ సైనికుల వీరోచిత ప్రతిఘటనను చిత్రించే దేశభక్తి ప్రబోధాత్మకమైన హిందీచిత్రం 'పాకేజ్'కు రాజస్థాన్ పంజాబ్ ప్రభుత్వాలవలె వినోదంపన్నును మినహాయించవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఫిలింఫైనాన్స్ అసోసియేషన్ వారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తిచేశారు.

× + ×

బొంబాయి నిటిజన్ ఫిలిమ్స్‌సంస్థ వారిచే నిర్మింపబడిన 'గంగా-జమున' చిత్రం డబ్బింగు ప్రతులు, ఫిబ్రవరి 22 వ తేదీనుంచి రెండుభాగాలుగా సోవియట్ యూనియన్ అంతటా ప్రదర్శింపబడుతున్నాయి. ఒక్క మాస్కో నగరంలోనే 29 సినిమా హాలులలో ఒకేసారి ఆచిత్రం విడుదల చేయబడింది.

+ × ×

మద్రాసు నగరంలో తొలిగా "డ్రయివిన్ థియేటర్లు" ఏర్పాటు కాలోతున్నట్లుతెలుస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో అలవాటులోఉన్న ఈ డ్రయివిన్ థియేటర్లు మన దేశంలో ఇదే ప్రథమం కావచ్చు. మద్రాస్ మౌంటు రోడ్డు ప్రాంతంలో ఈ డ్రయివిన్ థియేటర్లు ఏర్పాటు కాయట. ఇప్పటికే మద్రాసు నగరములో సినిమా థియేటర్ల సంఖ్య 51.

వార ఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

11-4-1965 ఆదివారము నుంచి 7-4-1965 శనివారంవరకు

గ్రహగతి: వృషభములో గురు, రాహువులు- సింహములో శుక్రుడు- వృశ్చికములో కేతువు- కుంభములో శని-మీనంలో బుధుడు 18వరకు రవి. శుక్రులు-మేషములో 18 నుంచి రవి శుక్రులు కర్కట, సింహ, కన్యా, తులలలో చంద్రుడునుసంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1పాదము.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభములో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అనారోగ్యము, వైకల్యము, కలహము, హాని సంప్రాప్తమవుతవి. 13 వరకు వ్యయము, ఐశ్వర్యము 18 నుంచి స్థానచలనము ఆరోగ్యము. 14, 15, 16, 17-తేదీలు చివి.అశ్విని-క్రయవిక్రయ మూలక ధనలాభము. 12 బంధు దర్శనము, పుణ్యకర్మాచరణ. 13 ఇష్టమిత్రగోష్ఠి శుభదాయైన వస్త్రధారణ. 17 బంధు దర్శనము ధనలాభము, ఇష్ట మిత్రగోష్ఠి, వినోద క్రీడాసక్తి. భరణి మిత్రజన వశ కార్యాను కూల్యము. 18 బంధుదర్శనము అధిక వ్యయము, ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము, 17 బంధుదర్శనము ధనలాభము. కృత్తిక- ఆకస్మిక రాజ సన్మానము, 18 బంధుదర్శనము వ్యర్థముగా తిరుటుట. 14 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్య ప్రీతి.

వృషభం:

కృత్తిక 2,3,4, పాదములు,
రోహిణి,మృగశిర 1.2 పాదములు,

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కాని వైరము, త్రిప్పుట, ముప్పిరిగొన్నభీతి సంప్రాప్తమవుతవి. 18 వరకు ఇనుమడించిన సంతోషము, ఆరోగ్యము, 13 నుంచి ఐశ్వర్యము, వ్యయము, 11. 16,17 తేదీలు మంచివి. రోహిణీ-యత్నీకృతకార్యసాధనము. 14 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినవని చెడుట. మృగశిర-సంగీత సాహిత్య పరస సల్లాపములయందు ఆసక్తి. 14 బంధు దర్శనము పుణ్యకథాశ్రవణము, 15 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ.

మిధునం:

మృగశిర 3,4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు. 1,2,3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు వశించిపోతారు. కాని హాని, దుఃఖము కుటుంబ అరిష్టము సంప్రాప్తమవుతవి. 18 వరకు జయము, అవమానము 13 నుంచి ఇనుమడించినసంతోషము, ఆరోగ్యము, 12, 13 తేదీలు మంచివి. ఆర్ద్ర-ప్రయత్నముతో కార్యసాధనము 11 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. 15 బంధుదర్శనము నీటికిసంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ. పునర్వసు-ఆకస్మికధనవ్యయము. 11 బంధుదర్శనము ధననిష్కర్షచ్చి. ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 16 బంధుదర్శనము దేవతాభక్తి 16 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

కర్కటకం:

పునర్వసు 4 వ పాదము
పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని క్లేశము, దుఃఖము, కార్యవిఘ్నములు, విడువనివ్యయము సంప్రాప్తమవుతవి. 18 వరకు స్త్రీ లాభము, దరిద్రదశ 13 నుంచి జయము, అవమానము. 14, 15 తేదీలు మంచివి. పుష్యమి-కించిద్ధన లాభము. 11 బంధుదర్శనము కాలాతిక్రమణభోజనము 12 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 16 బంధుదర్శనము జ్యోతిషవిద్యాప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. ఆశ్లేష-యత్నీకృత కార్యాలస్యము. 12 బంధుదర్శనము రాజజననల్లాపము. ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 16 బంధుదర్శనము నాట్యదర్శనము. 17 ఇష్టమిత్రగోష్ఠి కేళివిలాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కానిహాని, ధననష్టము, విరోదము, దండుగలు, ఖేదము సంప్రాప్తమవుతవి. 18 వరకు అనారోగ్యము. భీతి 13 నుంచి స్త్రీ లాభము, దరిద్రదశ. 16, 17 తేదీలు మంచివి. మఘ - రాజకీయ వ్యవహారాటంకము. 12 బంధు దర్శనము సుఖభోజనము 13 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 17 బంధు దర్శనము ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము. పుబ్బ - రాజకీయవ్యవహారజయము. 13 బంధు దర్శనము అతిథిసత్కారభక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యాత్మకూల్యము. 17 బంధు దర్శనము ధనలాభము. ఉత్తర- రాజకీయ వ్యవహార జయము. 13 బంధు దర్శనము అన్యకులజులతో పరిచయము, 14 ఇష్టమిత్రగోష్ఠి వృథాశ్రమ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త

శ్రీ శాస్త్రితో శ్రీ కృష్ణ మీనన్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రిని కలిశారు.

శ్రీ మీనన్ నిన్ననే లెయిరోనుండి వచ్చారు. ఆయన అక్కడ జరిగిన పాలస్తీనా గోష్ఠిలో పాల్గొన్న విషయం పాఠకులు తెలిసినదే.

యు. పి ఆర్. అధ్యక్షుడు నాసర్‌తోను, ఇతర అధికారులతోను తాను జరిపిన చర్చల వివరాలను శ్రీ మీనన్ ప్రధాని శాస్త్రికి తెలియజెప్పారు.

ఒంగోలులో పొగాకు కార్మికుల సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 8

గుంటూరు జిల్లా ఒంగోలులో గత పదహారురోజులనుండి నేషనల్ టొబాకో కంపెనీ కార్మికులు 10 వేల మంది సమ్మెచేస్తున్నారు.

వివిధ రకములలో ఆహ్లాదకరమైన ఐస్‌క్రీమ్

మా ప్రత్యేకత

శావయ్

రెస్టారెంట్ & బార్

(ఏర్ కండిషన్డు)

కోల్డు డ్రింక్స్ దొరుకును.

గన్‌ఫౌండ్రి, ఫోన్: 85628. హైదరాబాద్.

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనికి 28-4-1965 శుక్రవారం మధ్యాహ్నం 18-00 గం. వరకు వర్సంటేజ్ పద్ధతులపైన నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

	అంచనా ఖరీదు రు.	సెక్యూరిటీ డిపాజిట్ రు.	ధరావతు పైకం డిపాజిట్ రు.	మొత్తం డిపాజిట్ రు.
కోర్నకల్ స్టాఫ్ క్వార్టర్స్‌తో న్యూ హెల్తు యూనిట్ గేడ్ I బిల్డింగ్ ఏర్పాటు.	1,08,000/-	540/-	2,160/-	2,700/-

అగ్రిమెంట్ వాని యిచ్చిన తేదీనుండి 6 మాసములలోపు పనిపూర్తి చేయవలెను. ఇతర వివరములు, టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ మూవరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే నికింద్రాబాద్‌నుండి పొందవచ్చును.

అజీర్ణం, ఆకలి లేకపోవడం మున్నగునవి

పిల్లలలో, అందులోనూ ప్రత్యేకించి ఏడాది మంచి, మూడేళ్లలోపు ఏళ్లలో, ఈ రోగాలు కనిపిస్తే అశ్రద్ధ చేయవద్దు. తల్లిపాలు మార్చి, మరొకటి ప్రారంభించడం, శీఘ్రగా అరగని పదార్థాలు తినిపించడంవల్ల పిల్లవాళ్ళే ముందు కూడా లివర్‌చెడి, వ్యాధికి దారి తీయవచ్చును.

జమ్మిదాతి లివర్ జ్యూస్ మన్నుందు లివర్ వ్యాధులు రాకుండా కూడా నిరోధించే దానికి గా పనిచేస్తుంది. లివర్ మామూలుగా పని చేయడానికి ఉపకరిస్తుంది.

మీ పిల్లి లివర్ పరీక్ష చేయించండి. జమ్మిదారి జ్యూస్ స్త్రీ సమీపంలోగల నష్టజాతిక్షీణతనెలా వస్తుంది. అయిన వద్ద ఉచిత కార్యక్రమంలోనం ప్రాయండి.

జమ్మివారి

లివర్‌కూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శీఘ్రవంతముగా పనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ లేక లోషను

RINGOZONE

KING VIORM OINTMENT

జోన్ కెమికల్ కంపెనీ బొంబాయి-13

ఆర్మూర్ పంచాయత్ సమితిలో ఉత్తమ గ్రామము ఎన్నికైన సందర్భమున మా శుభాకాంక్షలు

పోలీసు మల్లయ్య రాజేశ్వర్ & కంపెనీ

ముక్పాల్ తాలూకా ఆర్మూర్, జిల్లా నిజామాబాద్

మా కంపెనీచే తయారు చేయబడిన పోలీసు మల్లయ్య రాజేశ్వర్, ఫోటుచాప్ బీడిలు మేలైన తంబాఖుచే తయారైనవి.

ఎల్లప్పుడు వాడండి: నకలీ బ్రాండ్ మార్కులు గలవు జాగ్రత్త.

(6వ పేజీ తరువాయి)

సంపత్కరమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించినహానిని, విడువని వ్యయము, భీతి సంప్రాప్తమవుతవి. 18 వరకు ఇనుమడించిన సంపద, ఇనుమడించిన సుఖము 18నుంచి శుభం, లాభము. 11,16,17 తేదీలు మంచివి. శ్రవణం-వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము. 14 బంధుదర్శనము చంచల మనస్సు. ఇష్టమిత్రగోష్ఠి తొందర మాటలు-ధనిష్ఠ-నూతన కార్యనిర్మాణము. 14 బంధుదర్శనము కఠినసంభాషణ 15 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని అపద, విడువని వ్యయము, ఇనుమడించిన కలహము సంప్రాప్తమవుతవి. 18 వరకు అదృష్టము, భీతి 18 నుంచి సంపద, సౌఖ్యము. 11,12,18 తేదీలు మంచివి శతభిషం-మిత్రజన పల్లాపము. 11 ఇష్టమిత్రగోష్ఠి కార్యము. 15 బంధుదర్శనము దూరవార్తా శ్రవణం. ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు. పూర్వాభాద్ర-మచకులయిన మిత్రుల వల్ల మోసము. 11 బంధుదర్శనము ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి 15 బంధుదర్శనము శుభవార్తా ప్రసంగ ... 16 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము నష్టములో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, అపద, శోకము, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 18 వరకు ఆరోగ్యము, స్థానచలనము 18 నుంచి అదృష్టము, భీతి. 12, 13, 14, 15 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-విచిత్ర వస్తులాభము. 11 బంధుదర్శనము ధనలబ్ధి. 12 ఇష్టమిత్రగోష్ఠి కామచింత. 16 బంధుదర్శనము శుభ వార్తలను విడుట ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాధనము. రేవతి-రాజకీయ వ్యవహారభీతి. 12 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేక జ్వరంపీడ 16 బంధుదర్శనము క్రయవిక్రయవైపుణ్యము. 17 ఇష్టమిత్రగోష్ఠి శోభిలోలత్వము.

'నారద సంసారం' నాటకంలో నారదుడుగా కురిచేటి నాగేశ్వరరావు. కృష్ణుడుగా స్వామినాయుడు, వసంతకుడుగా మిశ్రా.

"నారద సంసారం" నాటకం

తనకు భిన్నమైన వ్యక్తిత్వాన్ని లేదా పాత్రను సహజంగా పోషించడం తప్పనటన అన్నా అభినయనమన్నా మరేమిటి? కాబట్టి నాటకరంగస్థలం మీద-ఒక విధంగా చూస్తే- స్త్రీ పాత్రల్ని స్త్రీలే ధరించడంకన్న స్త్రీపాత్రల్ని కూడా పురుషులు ఒప్పించడమే నిజమైన నటన, అభినయనకతప్పదు. అప్పుడే పాత్రపోషణకు, పాత్రౌచిత్యానికి పరిక్రమ జరుగుతుంది. తెలుగునాటక రంగము పురుషులు స్త్రీపాత్రల్ని ఒప్పించడమే ప్రధానంగా పరిపుష్టమైంది. సంజీవ రావు, స్థానం నరసింహారావులు తమ స్త్రీపాత్రలతో ప్రేక్షకుల్ని వెర్రెత్తించిన రోజులు ఇప్పుడు కథలుగా చెప్పుకోవలసివస్తున్నది. వింధ్యరాణిలో తోటరామకేశ్వర్లు కూడా స్త్రీపాత్రి ధరించి ఒకవిద్యుల్లతలాగా కొన్నాళ్లు వెలిగి టపాలనిపించారు. తర్వాత ఈ సంప్రదాయం వెనుకబడిపోయి విస్మృతిపాలైంది. మళ్ళీ ఈ నాడు రంగస్థలమెక్కి పురుషులయినప్పటికీ స్త్రీలకన్న మిన్నగా అభినయించగల వారిరువురు కనిపిస్తున్నారు-నృత్య నాటకాల కోవలో శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, నాటకాల కోవలో శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి.

శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి "మాయ" అనే లోయసుందరిగా నటించిన "నారదసంసారం" నాటకము (రచన శ్రీ ముచికంటి శేషకేశ్వరరావు) ఆదివారమునాడు గుంటూరు ఎడ్యుకేషన్ క్లబ్ భవన సహాయార్థము రవీంద్రభారతిలో ప్రదర్శించబడింది. నాటకం మొత్తం మీద హైలైట్ శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి స్త్రీపాత్రి నిర్వహణం, ఆయన స్వయముగా భరతనాట్యంనేర్చినాయన కావడము వల్ల "మాయ" పాత్రను చక్కగా పోషించారు. స్త్రీతత్వపు లజ్జలు ప్రదర్శించడములో నాట్యవిద్య ఆయనకెంతో ఉపయుక్తమైంది. ఆకర్షణ కోసము సినిమా తరహా విడువులు ఒడవులు ప్రదర్శించడము కూడా ఆయన అలవాటు చేసుకున్నారు. బహుకాలము తర్వాత చక్కని స్త్రీపాత్ర పోషణను చూడగలిగామన్న సంతృప్తి కలిగింది. నారదుడుగా శ్రీ కురిచేటి నాగేశ్వరరావు ""నాటకఫక్కీలో" నటించారు. ఇద్దరుగా నటించిన శ్రీ ఆచంట వెంకటరత్నం హుందాగా నటించి చక్కనిగాత్రంతో అలరించగలిగారు. బోయరాజుగా శ్రీ తీగెల శేషారావు కూడా ఆకర్షకంగా నటించారు, శ్రీకృష్ణుడుగా శ్రీ పి.వి. స్వామి నాయుడు, బృహస్పతిగా శ్రీ రాయప్రోలు సూర్యనారాయణశాస్త్రి వసంతకుడుగా శ్రీ ఎన్.ఎన్. మిశ్రా, సత్యభామగా శ్రీమతి బాలసరస్వతి పాల్గొన్నారు.

సెట్టింగులు ఏమాత్రం లేకపోవడం ఈ నాటకం జనరంజకత్వానికి లోపముగానే తయారయింది.

ఈ ప్రదర్శనానికి న్యాయశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు హాజరయినారు.

ఈనెల 19న లండన్ నుండి రాష్ట్రపతి ఆగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

లండన్‌లో ఇటీవల కంటి ఆపరేషన్ జరిగిన తర్వాత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ బాగా ఆరోగ్యాన్ని పొందారు. వీరు ఈనెల 19వ తేదీన ఢిల్లీకి తిరిగి వస్తున్నటుల ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి వ్రాసిన లేఖలో తెలిపారు.

బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి ఆర్థర్ బాటంలే నిన్న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణను కలిసి వరామర్శించాడు.

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్.

ఫోన్. నెం. 42262

9-4-1965

	రు.	న.	రు.	న.
తెల్లజొన్నలు	68	00	72	00
చట్టి జొన్నలు	62	00	64	00
పచ్చజొన్నలు			58	00
పసుపు	100	00	115	00
కందులు పెద్దవి	82	50	87	50
" యెర్రవి	70	00	72	00
పెసలు	80	00	84	00
మినుములు	60	00	68	50
శనగలు			114	50
ఉలవలు			52	00
తెల్లము	55	00	58	00
మిర్చి	150	00	190	00
ఆముదాలు	72	00	78	00
చింతపండు	180	00	170	00
ఉల్లిగడ్డ	8	00	12	00
బన్సీగోధుమలు	125	00	138	00
ఎర్రగోధుమలు	88	00	89	00
మక్కగోధుమలు	88	00	94	00
నువ్వులు	140	00	180	00
కుసుమలు	62	00	64	50
ఆవాలుదొడ్డువి			132	
పత్తి గింజలు	46	00	48	00
ఇలాతిపల్లు పెద్ద	180	0	188	00
పెద్దకందిపప్పు			115	00
చిన్న కందిపప్పు	100	00	102	00
మినుపపప్పు	85	00	88	00
పెసరపప్పు			116	00
సెనగపప్పు			140	00
నిరిసెనగపప్పు			98	00
ధనియాలు	150	00	165	00
మెంతులు			66	00
ఎల్లిగడ్డ	50	00	89	000
పల్లినూనె			22	75
నువ్వులనూనె	165	00		
చట్టి జొన్నలు	57	00	59	00
ఎర్ర జొన్నలు			89	00
మక్కజొన్నలు			45	50
లాతిపల్లు చి.	70	00	100	00
తవుడు	24	75		
నోము	70	00	80	00
ఉలవలు	49	00	50	00
తైదలు			56	00
పెద్ద కందులు	77	00	80	00
చిన్న కందులు	68	00	72	00
పల్లికాయలు			90	00
అనుములు	68	00		
కల్నిపిలు తెల్లవి	26	00	68	00
ఆముదాలు			74	50
వేరుశనగపిండి			85	50
యెరండి పిండి			20	25
మెంతులు			68	70

ఆర్మూరు సమితిలో ఉత్తమ గ్రామ పంచాయతీ ముక్పాల్

(గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, ఏప్రిల్ 9

ఆర్మూరు సమితిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఉన్న ముక్పాల్ పంచాయతీలో ప్రతి నెలకొక సాధారణ సమావేళము జరుపబడినది. అవసరమైనప్పుడు అత్యవసర సమావేళములు జరుపబడెను. 1963-64 లో 16 సమావేళములు; 1964-65లో యిప్పటివరకు 11 మొత్తము 27 సమావేళములు జరిగినవి. ఇవికాక వివిధ విషయములపై ప్రత్యేక శిక్షణ పర్యవేక్షణలకై ఉపసంఘములు ఏర్పరచబడెను. వాని సమావేళములు తరుచుజరిపి కార్యాలయములు సమీక్షింపబడెను.

గ్రామసభ 1963-64 లో 5 సార్లు ప్రస్తుత సంవత్సరములో 3 మొత్తము 8 మార్లు గ్రామసభ జరుపబడెను. మంచినీటి సరఫరా ఏర్పాటు; మరుగు దొడ్ల నిర్మాణము మురుగు కాల్వల నిర్మాణము విస్తృతపరచుటకై తగినంత ఆదాయము చేకూర్చుటకు ఇటి పన్ను రేటు పెంచుటకు నిశ్చయించబడెను గ్రామ పంచాయతీచే చేపట్టబడిన కార్యక్రమములు వివరించబడెను. పంచాయతీయొక్క ఆదాయ వ్యయములు వివరములు సభకు సమర్పించబడెను.

వ్యవసాయ అధికోత్పత్తి: గ్రామ పంచాయతీ తరపున 8 ప్రజలతరపున 68 మొత్తము 66 కంపోస్టు గుంటలు త్రవ్వి ఎరువు తయారు చేయు ఏర్పాట్లు చేయబడెను.



పచ్చి ఎరువును తయారుచేసికొనుటకై పెద్ద జనుము గింజలు సరఫరా చేయబడెను. మేలురకములు విత్తనములు పంచబడినాయి. ఈ గ్రామంలో 80% జపాను పద్ధతిలో వరి నాట బడెను దీనికి కావలసిన కాళ్లు కొని యిచ్చుటేకాక, పంచాయతీ ఉద్యోగులందరూ సాయపడునట్లు చేయబడెను. స్పేయర్లు, డస్టర్లు; పీడర్లు రైతుల ఉపయోగమునకై యివ్వబడెను. అధికముగా పీడర్లు కొనబడెను. విత్తనములలో కలుపుటకై అగసాన్ గంధకము, సప్లయి చేయబడెను. వరినారు కాపాడుటకై 'ఎల్డిన్' 'లెసాడిన్' పనుపుకై 'బూకావర్'; మిరప టమాటా మొక్కలకై 'గమేగ్రిన్' పంచాయతీనుండి సప్లయిచేయబడెను. 14 వేల రూ. ల విలువగల రసాయనిక ఎరువులు తకావీపై రైతులకు సరఫరా చేయుటయేకాక 8 వేల రూ. విలువగల ఈ యెరువులు నగదుపై ఇవ్వబడెను. సాంద్ర వ్యవసాయ (ప్యాకేజి) పథకము క్రింద ఈ గ్రామము ఉత్తమముగా నిర్ణయించబడి రూ. 120/- ప్రథమ బహుమతిగా మోర్తాడు బ్లాక్‌ను డి పొందెను.

గ్రామ పంచాయతీ ఆదాయము: గ్రామ పంచాయతీచే ఆధునిక పద్ధతిలో తయారు చేయించబడిన కంపోస్టు ఎరువును రైతులకు హక్కుగా చేయబడెను. పశువుల పేడ కూడ హక్కుగా చేయబడెను.

కొబ్బరిచెట్లు-80 నిమ్మచెట్లు-25 జామచెట్లు-85 మామిడిచెట్లు 50 ఫలవృక్షములు రైతులకు సప్లయి చేయబడెను. రోడ్ల కిరువైపుల నీడనిచ్చు చెట్లు నాటించబడెను

మంచిరకం కోడిగుడ్లు సప్లయి చేయబడెను. 5 జతల పెద్దరకము జాతి కోళ్ళు సప్లయి చేయబడెను. గ్రామములోని కోళ్ళన్నింటికి టీకాలువేయించబడెను.

మంచి విత్తనమునకై ఒక గొర్రె పొట్టేలు, మరియు ఒక దున్నపోతు కొనిపించబడెను. కూరగాయ తోటల పెంపకము ప్రోత్సాహించబడెను. వీని రక్షణకై 'గమేగ్రిన్'-8బస్తాలు సప్లయి చేయబడెను.

సంక్షేమ కార్యక్రమములు: అంబర్ చర్కా శిక్షణ కేంద్రము ఏర్పాటుచేసి 80 మంది స్త్రీలకు అంబర్ చర్కాపై దారము తీయుటయందు శిక్షణ ఇప్పించబడెను. సూయింగ్ సెంటర్ ఏర్పాటుకై (ఒక గృహము) వసతి కల్పించబడెను. 4 మిషనులు సప్లయి చేయబడెను.

25 మంది సభ్యులుగల మహిళా మండలి తరుచు సమావేళములు జరిపి స్త్రీల అభివృద్ధి కార్యక్రమములగూర్చి చర్చలు జరుపబడెను.

సర్ పంచ్ శ్రీ జి. నర్సయ్య

విద్యారంగం: పాఠశాల భవన నిర్మాణమునకు నూతన తరగతులు ప్రారంభించుట, అధ్యాపకుల పనికూర్పుటకు మొత్తము 22 వేల రూ. లు

నాలుగో ప్రణాళికకు విదేశీ మారక ద్రవ్యం

ఉన్నతస్థాయి సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలములో అవసరమయ్యే విదేశీ మారకద్రవ్యం గురించి నేడు ఉన్నతస్థాయిన చర్చలు జరిగాయి. ఈ సమావేళానికి ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, విదేశాంగ మంత్రి స్వర్ణ సింగ్, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ అశోకమెహతా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ యల్.కె. ఝా, మాస్కోలోను, వాషింగ్టన్‌లోను భారత రాయబారులుగా ఉన్న శ్రీ టి.యన్. కౌల్, శ్రీ బి.కె. నెహ్రూలు కూడా హాజరయ్యారు.

ఈ సమావేశం 90 నిమిషాలపాటు జరిగింది.

తాటికొండలో వడగండ్లవాన

10 వేలరూపాయల పంట నష్టం

తాటికొండ, ఏప్రిల్ 9

వరంగల్ తాలూకా తాటికొండ గ్రామంలో మార్చి 31న ఏప్రిల్ 1న తేదీన రెండుదినాలు రెండు గంటల పాటు వడగండ్ల వర్షం కురిసి సరిపంటకు చాదాపు పదివేల రూపాయల నష్టం సంభవించినది. ఈ విషయము జిల్లాకలెక్టరు తహశీల్దారులకు తెలువగా వారలు గ్రామమునకు వచ్చి నష్టపడిన వరిపైరులను గమనించి తగు సహాయము చేయగలమని వాగ్దానంచేశారు

బ్లాక్ మార్కెట్ ధరకుఅమ్మిన వర్తకుని అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 9

పురానాపుల్ వద్ద జైరామ్‌దాస్ అనునతను దొడ్డుబియ్యాన్ని బ్లాక్ మార్కెట్ ధరకు అమ్మినందుకు ప్రత్యేక పోలీసిబృంది అరెస్టుచేశారు.

ఆంధ్ర విశ్వసాహితీ కథానికల పోటీ

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఆంధ్రవిశ్వసాహితీ కథానికలపోటీకి కథలు పంపవలసిన గడువు మే 31 వరకూ పొడిగించబడింది బహుమతులు రు. 116, రు. 75, రు. 50.

గ్రామ ప్రజలచే వెచ్చించబడెను. భవన విస్తరణకై ఈ సంవత్సరము 5 వేల రు. లు చందాగా జిల్లా పరిషత్తు సీటు దాఖలు చేయబడెను. మధ్యాహ్న భోజన కార్యక్రమము మూడు సంవత్సరములనుండి విజయవంతముగా నిర్వహించబడుచున్నది. పథోజన రాత్రి పాఠశాల నిర్వహించబడుచున్నది.

సుమారు రు. 5,700 అడుగుల పొడవుగల రోడ్డు మరమ్మతు చేయబడెను. సుమారు 8 00 అడుగుల పొడవుగల నూతన రోడ్డు నిర్మించబడెను. కల్వర్టులు నిర్మించబడెను.

మంచినీటి బావులు: గ్రామంలో మంచినీటి బావులు త్రవ్వించబడెను. వీటి మరమ్మతులు చేయించబడెను. మురుగు కాలువలు పంచాయతీచేతను ప్రజలచేతను నిర్మించబడెను.

1 సంచార ప్రకృతి చికిత్సాలయ కేంద్రము నిర్వహించి, 10 రోజులు రోగులకు ఉచితముగా చికిత్స జరిపించబడెను

కుటీర పరిశ్రమలు: చర్మపు పని వారికి, వడ్ల వారికి, మంగలి వారికి ప్రభుత్వమునుండి గ్రాంటులు ఇప్పించబడెను.

సాంఘిక సేవాదళము: 84 మంది సభ్యులతోకూడిన జట్టుకలదు. సాంస్కృతిక కార్యక్రమములను కూడ ప్రదర్శిస్తూ ఇస్తుంటారు.

లేబర్ బ్యాంక్ కూడా యేర్పరచబడెను.

పొదుపు ఉద్యమము క్రింద 2200 రూపాయలవిలువగల పైగా బాండ్లు, రూ. 700 ల విద్యుచ్ఛక్తి బోర్డురుణము 15 పి.టి.డి. అకౌంట్లు కలవు.

హరిజనుల గృహ నిర్మాణమునకు పంచాయతీనుండి వీలయినన్ని వసతులు కల్పించుటయే కాక ప్రభుత్వము నుండి గ్రాంట్లు యిప్పించబడెను.

గ్రామంలో యువజన సంఘము: 64 మంది సభ్యులతో నిర్వహించబడుచున్నది. గ్రంథాలయము, పత్రిక మంచి రములు కలవు. రూ. 600 లు విలువ చేయు పుస్తకములు సమితి ద్వారా కొనబడెను.

పారిశుద్ధ్యముపై పంచాయతీ చాల శ్రద్ధ వహించుచున్నది.

బాలల ఆటస్థలము గూడ ఏర్పాటు చేయబడినది.

కుటుంబనియంత్రణయొక్క ప్రాముఖ్యత ప్రచారము చేయించబడెను. కొంతమంది ఆపరేషన్ పొందిరి. ఈ గ్రామపంచాయతీ అభివృద్ధిపట్ల సర్ పంచ్ శ్రీ జి. నర్సయ్య కృషిప్రశంసనీయము.

కండ్లా స్వేచ్ఛావాణిజ్య మండలం

విజయవంతం కాగలదని శ్రీ మనూభాయిషా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కండ్లాలో ఏర్పాటు చేయబడిన స్వేచ్ఛా వాణిజ్య మండలం కనుక విజయవంతమైతే ఇటువంటి స్వేచ్ఛా వాణిజ్యమండలాలనే దేశంలో అక్కడ అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేయగలదని నేడు లోకసభలో వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా తెలిపారు.

స్వేచ్ఛా వాణిజ్య మండలాల్ని హల్దియా, కొచ్చిన్, గోవా, విశాఖపట్నం రేవులవద్ద ఏర్పాటుచేయవచ్చునని కూడా ఆయన తమ జవాబులో సూచించారు.

కండ్లా స్వేచ్ఛా వాణిజ్య మండలం ద్వారా మూడుసంవత్సరాల్లో 5 కోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యం లభించినట్లాయన చెప్పారు.

ఈ స్వేచ్ఛా వాణిజ్య మండలంలో కర్మాగారాల ఏర్పాటుకు 74 దరఖాస్తులు వచ్చాయి. 87 పరిశ్రమల వారు భూమిఅద్దె చెల్లించి ప్లాట్లు స్వాధీనము చేసుకున్నారు. పనిచేస్తే జనవరి నాటికి చాదాపు 20 ఫ్యాక్టరీలు స్థాపించబడవచ్చునని శ్రీ మనూభాయిషా పేర్కొన్నారు.

1966నాటికి 100 కర్మాగారాలు అక్కడ ఏర్పాటుకావచ్చునని భావించబడుతున్నది.

16 వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: అగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

విజయలక్ష్మి- అమీర్‌పేట్

ఆటలు: 8-00, 6-15, 9-80

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

10వ సంయుక్త వారం

మహత్తర వినోదాన్నిచ్చే చిత్రం.

జోహార్ ఫిల్మ్స్ వారి:

గోవా

తా: మహమూద్, ఐ.యస్. జోహార్, సిమి, పోనియా సహని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్-హైదరాబాద్

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-80

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

27 వ సంయుక్త వారం

విజయ పిక్చర్స్ వారి

రామదాసు

అమర్ టాకీస్

చిక్కడపల్లి

ఆటలు: 1-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్:

చిత్రలేఖ

(ఈస్ట్‌మన్ కలర్)

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మిశ్రోమోతీలాల్, మహమూద్, నూతన తార

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

నౌరంగ్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

12వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాబు, రాజశ్రీ.

బసంత్ హైదరాబాద్ సెలెక్టు లోలారం

ఆటలు: 2-30, 6-00, 9-30

కమల్ రాజేశ్వర్

ఆటలు: 2-00, 5-45, 9-30

చందమామవారి

దొరికితే దొంగలు

నిర్మాత-దర్శకత్వం: వి. సుబ్రహ్మణ్యం సంగీతం: రాజేశ్వరరావు

నవయుగ...

తన్నమనకలకాలం.

తీరనిమనసులు

ప్రదర్శనం 3 ఆటలు
2-30, 6-00,
9-30.

శృంగార భావనకు, కర్తవ్యపాలనకు మధ్య మనసికి సంఘర్షణను ప్రబోధాత్మకంగా చిత్రించి భారత నారీత్వాన్ని ఉగ్గడించిన ఉత్తమ చిత్రంగా ప్రశంసిస్తున్నారు.

రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి:

చదువుకున్న భార్య

దర్శకత్వం: కె. బి. నాగభూషణం సంగీతం: అత్రేయ

తా: కాంతారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, వాసంతి, నాగయ్య
సూర్యకాంతం, రమణారెడ్డి, చలం, శారద, పేకేటిశివరాం.

ప్రభాత్ హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: మ॥ 12-00, 3-00, 6-15, 9-30

మరియు రాజరాజేశ్వరి వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ రోజ్ టాకీస్ కరీంనగర్

నేడే చూడండి!

మాధవీ పిక్చర్సు

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్-హైద్రాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు:
—వాణి రిలీజ్.

"విజ్జి"

ఉగాది పండగ వచ్చిపోయి ఇంకా నెలరోజులయినాకాలేదు. "మా విజ్జికి ఎనిమిదేండ్లు నిండాయి ఈ ఉగాదికి" అంటూ ఉంది విజ్జిఅమ్మ. విజ్జికి నెలల పేర్లు అన్నివచ్చు. ఋతువుల పేర్లుకూడ వచ్చాయి, కానీ సంవత్సరాల పేర్లు మాత్రం యింకా, కొన్ని నోరు తిరగటమే లేదు; ఎప్పటికి వస్తాయో!

ఇతవరకూ విజ్జి ఏ ఋతువులో ఏకాలం ఎలా ఉంటుందో సరిగా గుర్తుపెట్టుకోలేదు. యెండా కాలములో ఎండలూ, వానాకాలంలో వానలూ, చలికాలంలో చలీ ఎక్కువగా ఉంటాయి- అంతవరకే గుర్తు.

"చైత్రి, వైశాఖ మాసాలు వసంత ఋతువు" అని జ్ఞాపకం చేసుకున్నాడు విజ్జి.

ఆమధ్య ఆకులన్నీరాలిపోయి దిగాలుగా కనబడిన చెట్లన్నీ, యెప్పుడు చిగుళ్ళు తొడిగాయో అనిపించింది ఒక్కసారిగా. చెట్లనిండా పూలే! చలికర్రిమంగా మాయమై ఎక్కడికి పోయినదో! ఎండలు కూడా ఏమంత ఎక్కువగా లేవు, సమంగానే ఉన్నాయి. చెట్లు చిగుళ్లూ, పూవులూ, పిందెలతో ఎంతఅందంగా ఉన్నాయో! అందుకే ప్రతిసాయంత్రం యెటో అటు తిరిగి రావటం మొదలుపెట్టాడు విజ్జి.

విజ్జివాళ్లకు ఒక తోట ఉంది. అది ఊరిచివరఉంది. దారి తెలుసు విజ్జికి తరుచు వాళ్ళ తాతా-నాన్నా వెళ్ళుతుంటారు. ఎప్పుడయినా విజ్జినికూడా తీసుకపోయేవాళ్ళు.

తోటలోంచి పూలు రోజూ వస్తూ ఉంటాయి ఇంటికి. అప్పుడప్పుడు జామపండ్లు, సపోటాలు, కొబ్బరి కాయలూ తెస్తూ ఉంటారు.

ఆరోజు తిరగటానికి అలావెళ్ళిన విజ్జి తోటకు వెళ్ళాడు. అంతా తిరిగి చూశాడు. చెట్లన్నీ రకరకాల పూలు పూసి ఉన్నాయి. ఎర్ర, పచ్చ, తెల్ల; మల్లీ వాటిలోలేత, ముదురు, తేడాలరంగులు! రకరకాల సువాసనలపూలు. వాసనలేని పూలు, అన్నీ అందంగానే కనిపించాయి. పొద్దున్నేవిచ్చినపూలు సాయంత్రం విచ్చుతూన్న పూలు! రేపూ, ఎల్లుండీ, పువులెల్లుడీ విచ్చే మొగ్గలు! రెక్కపూలూ, ముద్దపూలూ పూలగుత్తులూ! తీరు తీరు లేత చిగుళ్లు మెరుస్తున్న మొక్కలు, పాకుతూన్న తీగెలూ. గుబురుగాఉన్న పొదలూ, చెట్లూ, అక్కడక్కడా మ్రానులూ! అంతటా నీడా, వెలుతురూ, చల్లగా, హాయీ, రంగులూనూ! ఎన్నిపూలతో వాసనచూశాడు. ఎన్నో చెట్లనీడల్లోనో కూచున్నాడు. తడిపాదుల్లోంచి కూడ సువాసన వస్తోంది. ఆకులూ, పూలూ ఇచ్చే సువాసనతో గాలి హాయిగా వీస్తోంది. కలువ మొక్కలు కూడా ఏపుగా చూడముచ్చటగా పూసిఉన్నవి కొబ్బరి చెట్లనిండా గెలలు. సపోటా చెట్లనిండా సపోటాలే. తోటలో ఒక మూలనుంచి 'కుహూ, కుహూ' అని కూత వినిపించింది. మళ్ళీ మళ్ళీ కూత వినిపించింది. మరో ఎవరతోటలోంచో దానికి బదులుకూత 'కుహూ కుహూ' అనిపించింది. అలా కూసేవే కోకిలలు అని జ్ఞాపకం వచ్చింది విజ్జికి. అవును వసంత ఋతువు కదా అనుకున్నాడు. ఈకాలం ఇంత బాగుంటుంది కనుకనే అందరికీ ఎంతోఇష్టం, కనుకనే మాష్టరు గారి అమ్మాయి పేరు 'వసంత', పెద్ద అన్నయ్య కూతురి పేరు వసంత.

క్రమంగా ఎండతగ్గిపోతూ, నీడలూ చల్లగా ఎక్కువయ్యాయి. ఆకాశములో మబ్బులు కనిపించసాగాయి. సూర్యుడు దిగిపోతున్నాడు. అంతా బంగారుమయం! మబ్బులు ఆకాశమంతా విహరించటానికి వస్తున్నాయా అనిపించింది. చూస్తుండగానే మబ్బులు నల్లగా అయిపోయాయి. ఉండి ఉండి ఉరుములుఉరమసాగాయి. సింహగర్జనలాంటి ఉరుములు! ఫెళఫెళలు! కళ్ళు కనపడకుండా అయింది. అయితే మధ్యమధ్య మెరుపులు మెరవటమువల్ల ఫరవాలేకుండా పోయింది. తళతళా మెరిసిన మెరుపులో ఆకాశం, భూమీ మూలమూలలూ ఒక్కసారి మెరిసిపోవటం బలేబాగుంది! ఇంతలో చినుకులు-పెద్దపెద్ద చినుకులు పడసాగాయి. పరుగెత్తుకుంటూ వెళ్ళి ఒక పెద్దమర్రిచెట్టుకింద మానుకానుకొని, కొమ్మకుకిందుగా నిల్చున్నాడు, తడవకుండా గబగబా వర్షం ఒకపావుగంట కుండపోతగా కురిసింది! కిందపడ్డవర్షం అంతా కాలవలుగా పారసాగాయి. విజ్జి నిల్చున్నచోట, మర్రిచెట్టు కింద మాత్రం వానపడలేదు! ఆ మర్రిచెట్టు మొదలు ఎంతలావు. కొమ్మలు ఎంత పెద్దవిగా ఉన్నాయ్! ఆకులు ఎంత దట్టంగా పెద్దవిగా ఉన్నాయి. ఊడలు ఎతకిందికి, ఉయ్యాల ఊగటానికి వీలుగా ఉన్నాయి, మర్రికాయలు గుత్తులు ఎంత అందంగా ఉన్నాయి- అన్నీ వానకు తడిగినట్లు శుభ్రముగా అయి మెరవటం మొదలుపెట్టాయి- తణములో వానఆగింది. పడ్డవాన కాలవలుగా పారుతున్నది. ఆకాశములో మబ్బులు విచ్చిపోయాయి. అక్కడక్కడా నక్షత్రాలు మెరుస్తున్నాయి. చీకటిపడి ఎంతసేపయి దో! ఒక చిన్నమబ్బుమాత్రమే ఉన్న నీలాకాశంలో నక్షత్రాలు మెరుస్తూ ఉన్నాయ్. ఇంటికి బయలుదేరాడు విజ్జి. చీకట్లో కొంతదూరం వెళ్ళేసరికి ఆకాశంలో చందుర్డు కనిపించాడు. వెన్నెలలోయిల్లుచేరుకున్నాడువిజ్జి.

—"అన్నయ్య"

—....

శ్రీ పి. వి. జి. రాజు

హైద్రాబాద్, ఏప్రిల్ 9

రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నాల్గు నెలల విశ్రాంతికై త్వరలో స్విట్జర్లాండ్ వెళ్తారు. ఆయన నిన్ననే విశాఖపట్నంనుండి హైద్రాబాదు వచ్చారు.

శ్రీ పి. వి. జి. రాజు సతీమణి డా॥ మాధురీ రాజుతోసహా నిన్న సాయంత్రం బీర్యన్‌లోని బాలసేవికా శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ, శిక్షణ పొందుతున్నవారితో కొద్ది నిమిషాలు ఇష్టాగోష్ఠిగా ముచ్చటించారు. విమ్మట రాష్ట్ర కౌన్సిల్ కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు నివేదిక సమర్పించారు. తరువాత శ్రీ పి. వి. జి. తేనీటి విందులో పాల్గొన్నారు.

....—

అఖిలభారత 11 వ చేనేత సప్తాహం

హైద్రాబాదు, ఏప్రిల్ 9

అఖిలభారత 11వ చేనేత సప్తాహం 11 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నారాయణగూడాలోని హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం ఆవరణలో ప్రారంభమౌతుంది. శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు, రాష్ట్రార్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రారంభోపన్యాసమిస్తారు. సంఘాధ్యక్షులు శ్రీ పంతం పాపయ్య సాగతోపన్యాసం కావిస్తారు కార్యదర్శి శ్రీ బి. వెంకటనరసయ్య సందేశాలు చదువుతారు. ఉపాధ్యక్షులు శ్రీ పండిత శివలింగు ఎంపోరియంను సందర్శింపజేస్తారు. శ్రీ శాయిని శ్రీశైలం ధన్యవాదాలర్పిస్తారు.

—

రాష్ట్రఉపాధ్యాయ సంఘం నగరశాఖ ఎన్నికలు

హైద్రాబాదు, ఏప్రిల్ 9

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నగరశాఖ ఎన్నికలు 8 ఏప్రిల్ న నాంపల్లి ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో జరిగాయి. 1965సంవత్సరానికి ఈక్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షులు శ్రీ జి. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ మహ్మద్ వజీద్ అలీ శ్రీ వి సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి శ్రీ నారాయణరావు దేశపాండే సహాయ కార్యదర్శులు శ్రీ వి. జి. శెట్టారి, శ్రీ యమ్. నర్సింహారెడ్డి, కోశాధిపతి శ్రీ కె. వి. యోగేంద్ర.

.....

నగరంలో నేడు

సైన్స్ చరిత్రల తెలుగు, ఉర్దూ అకాడమీవారు ప్రచురించిన ఐదు తెలుగు గ్రంథాలు, రెండు ఉర్దూ గ్రంథాల్ని సాయింత్రం 5 గంటలకు గాంధీభవన్ ప్రకాశంహాలులో కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. ఎం. హజ్నవీస్ ఆవిష్కరిస్తారు, రాష్ట్రార్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

దేవస్థానాల నిధులు సహకార బ్యాంకులకు మార్పు

ఖమ్మంలో మంత్రి శ్రీ అలపాటి ప్రకటన

ఖమ్మం, ఏప్రిల్ 9

రాష్ట్రంలోని దేవస్థానాల డిపాజిట్లు, నిధులు సహకార బ్యాంకులకు బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ సహకార బ్యాంకుల స్తోమతును పెంచడానికే ఈ నిర్ణయం గైకొనబడిందనీ రాష్ట్ర దేవదాయ మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య ప్రకటించారు

తగినంత ఆర్థిక స్తోమత లేనందునే సహకార బ్యాంకులు. సహకార సంఘాలు ప్రజలకు అవసరతోడ్పాటును అందజేయలేక పోతున్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీ వెంకట్రామయ్య ఖమ్మంలో సహకార కేంద్ర బ్యాంకుకు ప్రారంభోత్సవం జరిపారు.

కేంద్ర సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.



హైద్రాబాద్-ఎ

ఆదివారం ఏప్రిల్ 11

405.4 మీ ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము, 7-30 అమరవాణి, 7-45 బాలకిషన్ రావు తుల్సీ: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 ఆకాశవాణి గాయనీ గాయక బృందం 8-30 మరాటీ కోశ్రీతలకు. 9-00 బచ్చోంకేలియే, 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 సర్గం హిందీలో కదంబ కార్యక్రమము.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగం సంగీత్: 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం పొట్టిశావ ఔషధ గుణదీపిక హాస్య రూపకము 3-00 నాటిక.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైద్రాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాదు బివలె, 7-30 నగరవాణి నగర శ్రోతలకుమనోరంజని-హుస్సేన్ సాగర్‌లో మీరు రూపకంరచన: వి. సహజానందర్ "యెన్నెలంతా కాగేసియేరు నెమరేసింది" స్కెచ్ రచన: ఎస్. హెచ్. సీతారామశర్మ, 8-00 ఆంగ్ల ప్రసంగము, 8-10 విరామ సంగీతము, 8-15 చిత్రసీమ, 8-45 ఒరిస్సా రాష్ట్రంలో దర్శనీయస్థలాలు ప్రసంగం, కె. సి. పాత్రో, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హాస్యప్రసంగం (ఉర్దూ), 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 నాటిక (హిందీ), 10-15 బాలకిషన్ రావు తుల్సీ: ఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైద్రాబాద్-బి

49.02 మీ ఉ॥ 8-30 వి. అంకయ్య, 42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతం: 2-20 హైదరాబాద్ ఎ వలె,

60.12 (మీ 4991 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: 8-00 హైదరాబాద్- ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 సంగీతామృతం, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైద్రాబాదు-సి

(245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ ఉ॥ 6-30 శుభోదయం 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి ధర్మోపదేశకథిరకథ: ప్రసంగం ఎ. సోమేశ్వరశర్మ 7-45 సుబద్ధసంగీత్ 8-00 ఆం-వా, 8-15 ప్రాంజలి, 8-30 పాలవెల్లి ఆకాశము నుండి వాన రూపకం,

మ॥ 12-30 ముప్పవరపు పద్మావతి, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా: 1-50 తె-వా,

సవరణ

9-4-65 నాటి గోలకొండ పత్రికలో ప్రచురింపబడిన అబ్దుల్ హమీద్ గారి నోటీసులో పేర్కొనబడిన ప్లాటు నెంబర్లు 94 మరియు 95 అనియు వాని ఒక్కొక్కదాని వైశాల్యము 189 చదరపు గజములని గమనింపవలెను.

విజయవాడలో నేటినుండి డేవిస్‌కప్ పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 9

వియత్నాం, ఇండియా టెన్నిస్ ఆటగాళ్ళకు మధ్య డేవిస్‌కప్ పోటీలు ఇక్కడ ఏప్రిల్ 10 వ తేదీ నుంచి మూడురోజులపాటు జరుగుతాయి, వియత్నాం ఆటగాళ్ళు, వో వన్ టె, వో వన్ ధన్హ, లూహోంగ్‌డక్ మైథన్హక్సవన్ (వాన్ ప్లేయింగ్ కెప్టెన్), భారతీయ ఆటగాళ్ళు ప్రేమ్‌జిత్‌లాల్, జైప్ ముఖర్జీ హౌరా- మద్రాస్ మెయిల్‌లో మొన్న ఇక్కడికి చేరుకున్నారు. అంతర్జాతీయమే భారత జట్టులోని మరో ఆటగాడు. రాబీ వెంకటేశన్ పట్టణానికి వచ్చాడు. తరువాత ఎస్, పి. మిశ్రా చేరుకున్నాడు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రము డేవిస్‌కప్‌పోటీల ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆట మూడు రోజులూసాయంత్రము 3 గంటలనుంచి 5.45 గంటల వరకు ప్రసారం చేస్తుంది. వ్యాఖ్యాతలు:- డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. నారాయణస్వామి, ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకుడు శ్రీ ఏ. ప్రసన్నకుమార్.

—....

లాహోర్ టెస్టు "డ్రా"

లాహోర్, ఏప్రిల్ 9

పాకిస్తాన్, న్యూజీలాండ్ క్రికెట్ జట్లకు మధ్య ఇక్కడ జరిగిన రెండవ టెస్టు మ్యాచ్ నిన్న "డ్రా" తో ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ ఏడు వికెట్ల నష్టానికి 885 పరుగులు చేసి 'డిక్లేర్' చేయగా న్యూజీలాండ్ ఆరు వికెట్ల నష్టానికి 482 పరుగులు చేసి "డిక్లేర్" చేసింది. మ్యాచ్ ఆఖరు రోజున ఆట నిలుపు చేసే సమయానికి పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. కాగా జయాపజయాలు తేలకుండానే మ్యాచ్ సమాప్తమైంది. మొదటి టెస్టులో పాకిస్తాన్ గెలుపొందింది.

—

ద్రాక్షపండ్ల నిల్వకు శీతల కేంద్రం ఏర్పాటు

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, ఏప్రిల్ 9

హైద్రాబాదు నగరం పరిసర ప్రాంతాలలో ద్రాక్షతోటలు పెంచుతున్నవారి సౌకర్యార్థం 7 టన్నుల పండ్లను నిలువచేయగలిగిన ఆధార శీతల యంత్రాన్ని ప్రభుత్వ మత్స్యశాఖవారు వారి కార్యాలయంలో యేర్పాటు చేశారు.

హాంగరినుంచి తెప్పించిన ఈ రిఫ్రిజిరేటర్ కొంతకాలముగా రాజమండ్రిలోవుంటూ వచ్చింది.

ఇది కాకుండా నాలుగు టన్నుల శీతలయంత్రం ఒకటి ఇదివరకే ఇక్కడ నెలకొల్పబడివుంది. దీని లో ద్రాక్ష పెంపకందారులు తమ ఉత్పత్తిని నిల్వ చేసుకొంటున్నారు.

8-00 మహావీర చరిత్ర భవభూతి నాటకమువకు రేడియో అనుసరణ నుల్లాది సూర్యనారాయణ శాస్త్రి సమర్పణ: బందాకనకలింగేశ్వరరావు,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, సీతారామ కల్యాణము హరికథ చిట్యాల ఆంజనేయ భాగవతర్, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 రైల్వేసప్తాహం ప్రసంగం, 7-55 టి. ఆర్. గంగాధరం, బృందం: నాదస్వరం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 ఆం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం 9-30 రాగరసం: అపూర్వ రాగములు, 9-45 లలిత సంగీతం, ఎన్. సి. హెచ్. వి. రంగనాథ్ 10-00 ముప్పవరపు పద్మావతి, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

సెంట్రల్ రైల్వే నోటీసు

1-4-1965 నుండి అమలులోకి వచ్చిన సెంట్రల్ రైల్వే టైంటేబుల్స్ లోని కరెక్షన్లు ఈ దిగువ నుదహరించబడినవి. ప్రజలు ఈ కరెక్షనులను గమనించవలెనని కోరుచున్నాము. అచ్చు తప్పులకు విచారించుచున్నాము.

పేజీ నం.	టేబిల్ నం.	ట్రయిన్ నం.	స్టేషన్	చదవండి	బదులుగా
				గం॥ ని॥	గం॥ ని॥
57	1	851	ఖడవలి	బ. 1- 7	0-7
60	1	849	సవడా	బ. 0- 7	23- 7
		27	ఇటార్సీ	చే. 20-27	సంఖ్య చదువకూడదు
68	1	19	ఓకహాలా హాల్ట్	బ. 5-31	5-36
			నిజాముద్దీన్	బ. 5-50	5-55
74	2	58	దేవలాలి	బ. 2-37	0-37
		80	తానా	బ. 7- 6	....
			కుర్లా	బ. —	7- 6
75	2	854	అంబిదలి	బ. 18- 3	....
77	3	887	దివోరి	బ. 5-25	5- 5
78	4	42	నాయినిజెయన్.	బ. 6-27	
			శంకర్ గ్రహ	బ. 7-05	....
88	8	324	బొంబాయి వి. టి.	చే. 4-24	4-05
90	9	9	పూనా కనెక్షన్ శాలంలో	బ.	9 డౌన్ కనెక్టు చేయుటకు గాను బెంగుళూరునుండి 1-15 గం॥ లకు రైలు చేరును.
91	9	329	వాడి కనెక్షన్ శాలములో	చే. 2-25	కాజీపేట నుండి రైలు 0-40 లకు చేరును.
92	10	330	యరమరాస్	బ. 10-58	11-58
97	12	488	హైద్రాబాద్ జెయన్	చే. 13-45	13-04
		32	శాండూరు	బ. 23-36	22-36
98	13	2	యన్. ఎ. తీగాన్	బ. 14-07	14- 0
101	14	47	విజయవాడ	బ. 8-00	8-10
105	18	522	మాణిక్‌పూర్	బ. 19-40	19నిముషములు సంఖ్యలు చదవగూడదు.
107	20	322	వంబోరి	బ.	17-42
			వలడ్	బ.	17-55
			అలోల్ నేర్	బ. 17-42	....
			నరోలా	బ. 17-55	....
107	20	404	నిప్పాణి-వేదగాన్	బ. 22-20	22-35
109	26	426	బలంబ్ జెయన్	చే. 8-49	9-49
116	35	561	I & III కు బదులుగా I II, III గా చదువవలెను.		
117	35	562	I & III కు బదులుగా I, II, III గా చదువవలెను.		
		586	మిర్‌ఖేల్	బ. 13-45	13-15
128	52		ట్రయిన్ నంబర్ "698 డి. యు. పి" కి బదులుగా "608 డి. యు. పి." అని చదువుకొనవలెను.		
			KMS కు బదులుగా 26 KMS అని చదువుకొనవలెను.		

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

టెండరు నోటీసు

1965-66 సంవత్సరానికై ఎం. సి. హెచ్. శకటములకై స్పేర్‌పార్టుల సరఫరాకు సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

కాపీ ఒక్కంటికి రూపాయి చెల్లించి ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా మున్సిపల్ ట్రెజరీనుండి కావలసిన విడిభాగాల లిస్టు టెండరు పత్రులను పొందవచ్చును. ఏ పరిస్థితులలోగూడా టెండరుకై చెల్లించిన డబ్బు వాపసు ఇవ్వబడదు.

రేట్లు అన్ని పన్నులను కలుపుకొని మాపాలి టెండరుదార్లు తమ టెండర్ల వెంట అదాయం పన్ను అమ్మకం పన్ను క్లియరెన్స్ సర్టిఫికెట్లు జతపరచాలి.

ఈ దిగువ వారికి టెండర్లు సీలుచేయబడిన కవర్లలో 26-4-1965 మధ్యాహ్నం ఒంటి గంటలోగా అందాలి అదేరోజు పగలు రెండు గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రైల్వేసేఫ్ డివిజన్ చే ఆయా టెండరుదార్లు లేక వారి ఏజెంట్ల సమక్షంలో టెండర్లు విప్పబడుతవి.

దారుషఫాలోని హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) కార్యాలయంనుండి మరేమైనా వివరములు కావలసిన కార్యాలయము పనిచేయు రోజులందు పొందవచ్చును. ఎట్టి కారణములు చూపకనే ఏదైనాగాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించే హక్కును కమిషనర్ కల్గి ఉన్నారు.

బి. వెంకటరత్నం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
రైల్వేసేఫ్ డివిజన్ ఎం. సి. హెచ్.

విశ్వశాంతి పిక్చర్స్:

మారని మనసులు

(తెలుగు)

తారలు: కళ్యాణ్‌కుమార్, దేవిక, నంబియార్.

నిర్మాత: విశ్వేశ్వరరావు దర్శకుడు: శ్రీధర్

తదుపరి మార్పు

రాహత్ ముషీరాబాద్, హైద్రాబాద్ రీగల్ ఖైరతాబాద్, హైద్రాబాద్

—వాణి రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad(A.)